చివరిసారి జూలై 1, 2021 నాడు అప్‌డేట్ చేయబడినది

క్రెడిట్ కార్డ్ సదుపాయాలను అజమాయిషీ చేసే నియమ నిబంధనలు

ఈ నియమ నిబంధనలు ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా క్రెడిట్ కార్డ్ నిబధనలను వర్తింపజేయడానికి మరియు క్రమబద్ధీకరించడానికి ఉపయోగించబడతాయి.

I. నిర్వచనాలు మరియు వ్యాఖ్యానం అఫ్లియేట్ అంచే అర్థం మరియు దీనిలో కూడి ఉండేవి

- ఐసిఐసిఐ బ్యాంకును హోల్డింగ్ చేసే కంపెనీ ఏదైనా లేదా సబ్సిటరీ కంపెనీ లేదా ఐసిఐసిఐ బ్యాంక్ నియంత్రణలో ఉన్న లేదా సాధారణ నియంత్రణలోఉన్న ఒక వ్యక్తి లేదా
- ఎవరైనా వ్యక్తి, లేదా అంతకంటే ఎక్కువ వోటింగ్ సెక్యూరిటీలు, వీటిలో ఐసిఐసిఐ బ్యాంక్ నేరుగా లేదా ప్రయోజనకారి ఆసక్తి లేదా నియంత్రణ కలిగి ఉన్న వారు

అఫ్లియేట్ నిర్వచన ఉద్దేశ్యం కొరకు, ఎవరైనా వ్యక్తికి సంబంధించి ఉపయోగించినప్పుడు "కంట్రోల్" , అంటే అర్థం, నేరుగా లేదా పరోక్షంగా, యాజమాన్యం మరియు అలాంటి వ్యక్తి పాలసీలను నిర్దేశించగల శక్తి , వోట్ కలిగి ఉన్న సెక్యూరిటీల స్వామిత్వం (ఓనర్‌షిప్) ద్వారా కాని, ఒప్పందం ద్వారా లేదా ఎలాగైనా మరో విధంగా మరియు "వ్యక్తి" అంటే అర్థం ఎవరైనా వ్యక్తి, కంపెని, సంస్థ, కార్పొరేషన్ , ఒక భాగస్వామ్యం, ట్రస్ట్ లేదా మరే ఇతర అస్థిత్వం లేదా సంస్థ లేదా ఇతర సహజమైన లేదా చట్టపరమైన వ్యక్తి.

"దరఖాస్తు దారుడు" (అప్లికెంట్) అంటే అర్థం, కార్డ్ కొరకు ఐసిఐసిఐ బ్యాంక్‌కు దరఖాస్తు చేసిన వ్యక్తి (లు) "ఆథరైజ్డ్ డీలర్ " అంటే అర్థం సమయసమయానికి సవరించినట్లుగా ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ మేనేజ్‌మెంట్ చట్టం, 1999లో నిర్వచించినట్లుగా ఒక ఆథరైజ్డ్ డీలర్

"బిజినెస్ డే" అంటే అర్థం, దరఖాస్తు పత్రంలో నిర్దిష్టంగా తెలుపబడిన సంబంధిత ఐసిఐసిఐ బ్యాంక్ ఆఫీసు లేదా కార్డు అందజేయబడిన లేదా కార్డ్ మెంబరుకు ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా తెలియపరచబడిన ఇతర ఆఫీసు , సాధారణ వ్యాపార లావాదేవీలకు తెరచి ఉంచబడే రోజు

"కార్డ్" లేదా " క్రెడిట్ కార్డ్" లేదా "ఇఎమ్ఐ కార్డ్" లేదా "ఆన్‌లైన్ క్రెడిట్ కార్డ్" లేదా "బిజినెస్ కార్డ్" లేదా "వీసా ఎమ్‌చెక్ క్రెడిట్ కార్డ్" అంటే అర్థం, దరఖాస్తుదారుని అభ్యర్థనపై ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా జారీ చేయబడిన ఐసిఐసిఐ బ్యాంక్ వీసా/ అమెక్స్/ మాస్టర్‌కార్డ్ క్రెడిట్ కార్డ్ లేదా మరే ఇతర క్రెడిట్ కార్డ్

"ఎపిన్" అంటే అర్థం, కార్డుకు సంబంధించి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా కార్డ్ మెంబరుకు కేటాయించబడిన పర్సనల్ ఐడెంటిఫికేషన్ నంబరు లేదా సమయసమయానికి కార్డు మెంబరు ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా

ఎంచుకోబడినది. (వీసా ఎమ్‌చెక్ కార్డుపైన వర్తించదు)

"కార్డ్ అకౌంట్" అంటే అర్థం, క్రెడిట్ కార్డ్ ఉపయోగించే ఉద్దేశ్యం కొరకు, అందులో సూచించబడిన నియమనిబంధనల ప్రకారం కార్డ్ మెంబరు యొక్క పేరులో తెరవబడిన అకౌంట్ మరియు ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా నిర్వహించబడుతున్నది.

"క్యాష్‌లిమిట్ అంటే అర్థం, తన కార్డ్ అకౌంట్‌పైన కార్డ్ మెంబరు ఉపయోగించగల ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా నిర్వచించబడిన లేదా ప్రిస్క్రైబ్ చేయబడిన నగదు గరిష్ఠ మొత్తం లేదా సమానమైన నగదు . క్యాష్ లిమిట్ కార్డ్ మెంబరు యొక్క క్రెడిట్ లిమిట్ / పర్చేజ్ లిమిట్ యొక్క సబ్‌సేట్‌ను క్యాష్ లిమిట్ ఏర్పరుస్తుంది (వీసా ఎమ్‌చెక్ కార్డుపైన వర్తించదు).

"ఛార్జెస్" లేదా "ఛార్జెస్" అంటే అర్థం, ఇందులో క్లాజ్ VI లో ఏర్పరచబడినవి లేదా ఈ నియమనిబంధనలలో ఎక్కడైనా తెలియపరచిన అలాంటి ఛార్జీలు. ఇక్కడ తెలియపరచబడిన ఛార్జీల వివరాలు అన్నీ టారిఫ్ అనుబంధంలో పొందుపరచబడినవి, సమయసమయానికి కార్డ్ మెంబరుకు నిర్దిష్టంగా వర్తమానం పంపబడపోతే తప్ప.

"కంపెనీ" అంటే అర్థం, కంపెనీల చట్టం, 1956లో నిర్వచించబడిన ఒక కంపెని, సమయసమయానికి సవరించినట్లుగా

" క్రెడిట్ లిమిట్/ పర్చేజ్ లిమిట్" అంటే ర్థం, తన క్రెడిట్ కార్డుపైన కార్డ్ మెంబరు కొంత మొత్తం వరకూ ఖర్చు పెట్టడానికి అధీకృతం చేయబడ్డ పరిమితి

"ఐసిఐసిఐ లిమిటెడ్" అంటే అర్థం ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, క్రెడిట్ కార్డ్ ప్రొప్రైటర్లు, వారి సక్సెసర్లు మరియు అనుమతించబడిన అసైన్స్

"ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటర్" కార్డ్ మెంబర్లకు ఐసిఐసిఐ బ్యాంక్ అందజేయబడే ఐసిఐసిఐ బ్యాంక్ –ఫోన్ బ్యాంకింగ్ సర్వీసుకు రిఫర్ చేయబడుతుంది.

ఇన్‌ఫినిటి, ఐసిఐసిఐ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ సర్వీస్ మరియు URL www.icicibank.com. వద్ద ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా సొంతంగా ఉన్న , స్థాపించబడిన మరియు నిర్వహించబడుతున్న వెబ్‌సైట్‌కు రిఫర్ చేస్తుంది (వీసా ఎమ్‌చెక్ కార్డుపైన వర్తించదు).

"ఇన్స్యూరెన్స్ కంపెని" అంటే అర్థం, ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెని లిమిటెడ్ లేదా సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా నిర్ణయించబడిన మరే ఇతర ఇన్స్యూరెన్స్ కంపెనీ

"మెంబర్" లేదా "కార్డ్‌హోల్డర్" లేదా "కార్డ్ మెంబర్" అంటే అర్థం, అతని పేరు కలిగి ఉన్న మరియు అలాంటి కార్డును కలిగి ఉన్న ఒక కార్డు జారీచేయబడిన దరఖాస్తుదారుడు

"మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్" అంటే అర్థం, ఎక్కడ ఉన్నా సరే, కార్డును గౌరవించే ఎస్టాబ్లిష్‌మెంట్, మరియు ఇందులో మిగతావారితో పాటుగా, స్టోరులు, షాపులు, రెస్టారెంటులు, హోటళ్ళు, ఎయిర్‌లైన్స్, ఎటిఎమ్‌లతో సహా క్యాష్ అడ్వాన్స్ పాయింట్లు మరియు మెయిల్ ఆర్డర్ అడ్వర్‌టైజర్స్ (వారు రిటెయిలర్లు, డిస్ట్రిబ్యూటర్లు లేదా మేనుఫాక్యకరర్లు అయినా)

"మర్చెంట్" అంటే అర్థం, మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌ను సొంతంగా కలిగి ఉన్న లేదా యాజమాన్యం చేస్తున్న లేదా ఆపరేట్ చేస్తున్న వ్యక్తి ఎవరైనా , వారి సక్సెసర్లు మరియు అనుమతించబడిన అసైన్స్

"మినిమమ్ అమౌంట్ డ్యూ" లేదా "ఎమ్ఎడి" అంటే అర్థం, స్టేట్‌మెంట్‌లో అలా తెలుపబడిన డబ్బు మొత్తం. "టో టల్ అమౌంట్ డ్యూ" లేదా "టిఎడి" అంటే అర్థం, స్టేట్‌మెంట్‌లో అలా తెలుపబడిన డబ్బు మొత్తం

"పేమెంట్ డ్యూ డేట్" అంటే అర్థం, కార్డు మెంబరు ద్వారా కార్డును ఉపయోగించి భరించిన ఛార్జీలకు సంబంధించి చెల్లింపు చేయవలసిన, స్టేట్‌మెంట్ ద్వారా వర్తమానం పంపబడిన, ప్రతి నెల గడువు తేది.

" ప్రైమరి కార్డ్ మెంబర్" అంటే కార్డ్ అకౌంట్ ఎవరి పేరులో తెరవబడిందో మరియు కార్డు ఎవరికి జారీ చేయబడినదో ఆ వ్యక్తి

"ఆర్‌బిఐ" అంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

"స్టేట్‌మెంట్" అంటే అర్థం, కార్డ్ మెంబరుకు ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా కార్డ్ అకౌంట్‌కు సంబంధించి ఐసిఐసిఐ బ్యాంక్‌కు ప్రైమరి కార్డ్ మెంబరు మరియు సప్లిమెంటరి కార్డ్ మెంబర్ యొక్క ఆర్థిక పరమైన లయబిలిటీలను నిర్ధారిస్తూ జారీచేయబడిన నెలవారీ స్టేట్‌మెంట్/లు,

"సప్లిమెంటరి కార్డ్ మెంబర్" అంటే అర్థం, ప్రైమరి కారు మెంబరు యొక్క కుటుంబ సభ్యుడు అవడం వల్ల ప్రైమరీ కార్డు మెంబరుతో అతని సంబంధం కారణంగా, కార్డ్ మెంబర్ అయిన వ్యక్తి

"ట్యారిఫ్ అనెక్సర్" అంటే అర్థం, కార్డుపైన అందజూపబడే సేవలకు వర్తించే ఛార్జీలను వివరించే అనుబంధం. ఐసిఐసిఐ బ్యాంక్ వారి ఏకైక విచక్షణను బట్టి ఈ ఛార్జీలు మారవచ్చును. అయితే, ఛార్జీల లోని అలాంటి మార్పులు కార్డు మెంబరుకు 30 రోజుల ముందస్తు నోటీసు ఇచ్చి మాత్రమే తదుపరి సమయానికి ప్రభావం చూపేలా చేయవచ్చును.

"ట్రాన్సాక్షన్ ఇన్‌స్ట్రక్షన్" అంటే అర్థం, లావాదేవీని వ్యవవహరించడానికి ఐసిఐసిఐ బ్యాంక్ మరియు /లేదా ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటర్ మరియు/ లేదా ఇన్ఫినిటీ ద్వారా నేరుగా లేదా పరోక్షంగా కార్డ్ మెంబర్ ద్వారా ఇవ్వబడే నిర్దేశం. ట్రాన్సాక్షన్ ఇన్‌స్ట్రక్షన్ లో కూడి ఉంటాయి, కాని ఛార్జి స్లిప్‌కు పరిమితం కానటువంటి, క్యాష్ అడ్వాన్స్ స్లిప్ లేదా మెయిల్ ఆర్డర్ కూపన్.

ఈ "టర్మ్స్ అండ్ కండిషన్స్" అంటే అర్థం, ఇందులో ఏర్పరచబడిన నియమనిబంధనలు మరియు లేదా సమసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా నిర్ధారించబడగల, సవరించబడినట్లుగా ఉండేవి. ఈ నియమనిబంధనలలో వ్యతిరేక ఉద్దేశ్యం కనపడితే తప్ప –

(ఎ) "అమెండ్‌మెంట్" లో చేసిన రిఫరెన్సులో కూడి ఉండేవి – ఒక అనుబంధం, పరివర్తన, నూతన ఒడంబడిక, రీప్లేస్‌మెంట్ లేదా రీఅనాక్ట్‌మెంట్ మరియు "అమెండేడ్" అనే దానికి దానికి అనుగుణంగా అనువర్తించుకోవాలి; ఒక "ఆథరైజేషన్" లేదా "అప్రూవల్"లో కూడి ఉండేవి – అధీకృతం చేయడం, సమ్మతి, క్లియరెన్స్, ఆమోదం, అనుమతి, తీర్మానం, లైసెన్స్, మినహాయింపు, ఫైలింగ్ మరియు రిజిస్ట్రేషన్;

"లా" లో కూడి ఉండేవి – రాజ్యాంగం, శాసనం, చట్టం, నియమం, నిబంధన, ఆర్డినెన్స్, న్యాయనిర్ణయం, ఆదేశం, డిక్రీ, అధీకృతం చేయడం, లేదా ఏదైనా ప్రచురించబడిన, నిర్దేశనం, మార్గదర్శక సూత్రం, అవసరం లేదా చట్ట శక్తి కలిగి ఉన్న ప్రభుత్వ ఆంక్షలు లేదా ఏదైనా న్యాయ అధికారవర్గం ద్వారా ముందు వాటి ఏదైనా వ్యాఖ్యానం లేదా ఏదైనా నిర్ణయం, దరఖాస్తు పత్రం సంతకం చేసిన/ సమర్పించిన తేదీనాడు ప్రభావవంతం అయినా లేదా తరువాత అయినా మరియు ప్రతిదీ సమయసమయానికి సవరించినట్లుగా

(బి) ఏకవచనంగా ఉన్నది బహువచనమైనదానిని కూడి ఉంటుంది (మరలా అటు నుండి ఇటు)

(సి) ఈ నియమనిబంధనలలో ఉన్న శీర్షికలు ( హెడింగులు) రిఫరెన్స్ సదుపాయం కొరకు మాత్రమే చేర్చబడ్డాయి మరియు నియమనిబంధనలు అనువర్తన చేయడంలో మరియు వ్యాఖ్యానం చేయడంలో వదిలివేయాలి

(డి) "ఇన్‌క్లూడ్" లేదా "ఇన్క్యూడింగ్" అనే పదాలకు రిఫరెన్స్ పరిమితి లేకుండా అన్వయించుకోవాలి (డి) (ఇ) ఒక లింగానికి చేసిన రిఫరెన్స్‌లలో మహిళలకు చేసిన రిఫరెన్సులు కూడి ఉంటాయి

(ఎఫ్) ఏదైనా విషయానికి ఐసిఐసిఐ బ్యాంక్ నుండి అవసరమయిన ఆమోదాలు, అనుమతులు, సమ్మతులు లేదా అంగీకారాలు అన్నటికీ, ఐసిఐసిఐ బ్యాంక్ నుండి ముందస్తు, లిఖితపూర్వకమైన అమోదం, అనుమతి, సమ్మతి లేదా అంగీకారం అవసరమవుతుంది.

(జి) వీసా/ మాస్టర్‌కార్డ్ నిబంధనలకు రిఫరెన్సులు వాటి నెట్‌వర్క్ యొక్క బ్యాంక్ సభ్యులు అందరికీ వీసా/ మాస్టర్‌కార్డ్ ద్వారా జారీచేయబడిన మార్గదర్శకాలు వర్తిస్తాయి

(హెచ్) ఏదైనా సంఘటన, జరగిన విషయం, సందర్భం, మార్పు, వాస్తవం, సమాచారం, డాక్యుమెంట్, అధీకృతం, వ్యవహారము, చర్య, వదిలివేయబడ్డది, క్లెయిములు, ఉల్లంఘన, ఉపేక్ష (డీఫాల్ట్) లేదా

మరో విధంగా ఉన్న వాటితో సహా ఏదైనా విషయపు సాకారవస్తుత్వము(మెటీరియాలిటి) గురించి ఐసిఐసిఐ బ్యాంర్ మరియు కార్డ్ మెబరు మధ్య ఏదైనా అనంగీకారం లేదా వివాదం తలెత్తినట్లయితే, పైన చెప్పబడిన వాటివి దేనికైనా సాకారవస్తుత్వము కు ఐసిఐసిఐ బ్యాంక్ అహాౢాయమం చిట్టచివరిది మరియు కార్డ్ మెంబరు దానికి కట్టుబడి ఉండాలి.

(ఐ ) కార్డు పైన లేదా వేరే చోట "ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ అగ్రిమెంట్" అనే పదాలు వాడితే దాని అర్థం, ఈ నియమనిబంధనలు అని

II. కార్డ్ సేవలు

కార్డు బ్యాంక్ యొక్క సంపత్తి. ఈ తరువాతి వాటికి ఐసిఐసిఐ బ్యాంక్ హక్కులను అరక్షణ చేసుకున్నది (1) దరఖాస్తు దారుని క్రెడిట్ అర్హతను క్రెడిట్ బ్యూరో రిపోర్ట్ మరియు బ్యాంకు అవసరమయినట్లుగా బావింటిన అలాంటి ఇతర రిపోర్టులను లభ్యం చేసుకోవడం ద్వారా మరియు (2) దరకాస్తు దారుడు ఎవరికైనా కార్డును జారీ చేయడాన్ని వారి ఏకైక విచక్షణ ప్రకారం నిరాకరించవచ్చును. కార్డును బదిలీ చేయడానికి వీలులేదు మరియు దాని వాడుక ఇందులోతెలియపరచబడిన నియమాలకు మరియు సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ధారించిన అదనపు షరతులు వేటికైనా లోబడి

కార్డ్ మెంబరు దానిని అందుకోగానే వెనువెంటనే దాని వెనకాల సంతకం చేయాలి. ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటర్ మరియు/ లేదా ఇన్ఫినిటి కార్డ్ మెంబర్లు అందరికీ అందుబాటులో ఉంటుంది. ఏదైనా సేవలను సౌకర్యాలను, ఈ తరువాటితో సహా, కాని వాటికే పరిమితం కాకుండా, అందుకుంటున్న కార్డ్ మెంబర్లు, క్రెడిట్ కార్డ్ లిమిట్ పెంపుదల, లావాదేవీల గురించి విచారణ, గడువు ఉన్న డబ్బు మొత్తం, స్టేట్‌మెంట్ వివరాలు , పేమెంట్ గడువు తేది మొదలయిన వాటిని ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటర్ మరియు/ లేదా ఇన్ఫినిటి ద్వారా అందుకుంటున్న కార్డ్ మెంబర్లు , ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా నిర్ధారించబడిన సేవలు/ సౌకర్యాలకు సంబంధించిన నియమనిబంధనలను , సమయసమయానికి సవరించబడిన అలాంటి సౌకర్యాలను/ సేవలను లభ్యం చేసుకునే విధానానికి ఎల్లవేళలా కట్టుబడి ఉండాలి.

కార్డును ఉపయోగించడం

(ఎ) అంతర్జాతీయంగా చెల్లే కార్డు విషయంలో, క్రింద క్లాజ్ (హెచ్)లో పొందుపరచినట్లుగా తప్ప ప్రపంచ వ్యాప్తంగా కార్డు చెల్లుతుంది. ఇతర కార్డుల విషయంలో, వీసా / వీసా ఎలక్ట్రాన్ క్రెడిట్ కార్డ్స్ మాస్టర్ కార్డ్ అమెక్స్ కార్డులను ఇండియాలో అంగీకరిస్తున్న మర్చెంట్ ఎస్టాబ్లిషెమెంట్ల వద్దనే వాడుక పరిమితం చేయబడినది. అయితే, ఐసిఐసిఐ బ్యాంక్ మకియు వర్తించే మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్, ఏ సమయంలోనానా క్రెడిట్ కార్డును ఆ మర్చెంట్ స్టాబ్లిష్‌మెంట్ వద్ద కారణం ఏదైనా సరే నిరాకరించే హక్కును అరక్షణ చేసుకున్నారు.

సదుద్దేశం కల వ్యక్తిగత లేదా అధికారిక ఉదేశ్యాలకు మాత్రమే క్రెడిట్ కార్డును ఉపయోగించాలి మరియు కార్డ్ సభ్యుడు ద్వారా దీని వాడుక దోపిడి చేయడానికి అనుమతించబడదు. మర్చెంట్ ఎస్టాబ్లిష్మెంట్ ద్వారా కొనుగోలు లేదా ఇతర సదుపాయాని కొరకు లభ్యంచేసుకున్నందుకు ఛార్జి ఏదైనా విధించబడితే, కార్డు మెంబరు ద్వారా భరించబడ్డ ఛార్జీలు విధించబడితే, మర్చంట్ ఎస్టాబ్లిష్మెంట్‌తో పరిష్కరించుకోవాలి మరియు ఐసిఐసిఐ బ్యాంకు దానికి ఏమాత్రం ఉత్తరదాయిత్వం వహించదు. మర్చెంట్ ఎస్టాబ్లిష్మెంట్ వద్ద కార్డును ఉపయోగించడంపై, ఛార్జ్-స్లిప్‌ను సంతకం చేసున్నప్పుడే ఛార్జ్ స్లిప్పుల కాపీని కార్డు మెంబరు తప్పక సేకరించాలి.

కార్డ్ సభ్యుడు ఛార్జ్-స్లిప్ పైన సంతకం చేయకపోతే, ఛార్జి స్లిప్పును సంతకం చేయడానికి కార్డు సభ్యుడు బాధ్యవహించాలి; లావాదేవీ/లు మరియ దానికి సంబంధించి అన్ని ఛార్జీలకు కార్డ్ సభ్యుడు ఉత్తరదాయిత్వాన్ని కలిగి ఉండడాన్ని కొనసాగుతారు.

ఛార్జి స్లిప్పుల కాపీలను కార్డ్ సభ్యునికి ఐసిఐసిఐ బ్యాంక్ అందజేయదు ; అయితే కార్డ్ సభ్యుడు వర్తించే లావాదేవీ చేసిన నలభై ఐదు రోజుల లోపల అలా అభ్యర్థిస్తే, ఐసిఐసిఐ బ్యాంక్ తన ఏకైక విచక్షణ ప్రకారం, టారిఫ్ అనుబంధంలో తెలియపరచిన ఛార్జీతో ఛార్జిస్లిప్పుల కాపీలను అందజేస్తుంది. ఐసిఐసిఐ బ్యాంక్ తన ఏకైక విచక్షణ ప్రకారం కార్డ్ సభ్యునికి మెయిల్ ఆర్డర్ లేదా టెలిఫోన్ ఆర్డర్ కొనుగోళ్ళను చేసే సౌకర్యాన్ని కార్డ్ సభ్యునికి అందజేయడానికి అంగీకరించవచ్చును.

ఆన్‌లైన్ క్రెడిట్ కార్డ్ వాడుకను ఆన్‌లైన్‌లావాదేవీలకు/ మెయిల్ ఆర్డర్లకు మాత్రమే పరిమితం చేయబడుతుంది. ఒక ఆన్‌లైన్ క్రెడిట్ కార్డ్ సప్లిమెంటరీ కార్డ్ /యాడ్-ఆన్ కార్డ్ గానే జారీచేయబడుతుంది, అంతేకాని ప్రైమరి కార్డ్ లాగా కాదు లేదా సమయసమయానికి దాని ఏకైక విచక్షణ ప్రకారం ఐసిఐసిఐ బ్యాంక్ తెలియపరచినట్లుగా. వీసా ఎమ్‌చెక్ కార్డ్ వాడుక మొబైల్ ద్వారా చెల్లింపులు మరియు/ లేదా కొనుగోళ్ళకు మాత్రమే పరిమితం చేయబడుతుంది. వీసాఎమ్‌చెక్ క్రెడిట్ కార్డ్ సప్లిమెంటరీ కార్డు లాగా జారీచేయబడుతుంది అంతేకాని ప్రైమరి కార్డు లాగా కాదు లేదా సమయసమయానికి దాని ఏకైక విచక్షణ ప్రకారం ఐసిఐసిఐ బ్యాంక్ తెలియపరచినట్లుగా.

మెయిల్ ఆర్డర్ లేదా టెలిఫోన్ ఆర్డర్ లేదా మొబైల్ కొనుగోళ్ళ విషయంలో కొనుగోలు చేసేటప్పుడు కార్డ్ సభ్యుని ద్వారా ఛార్జి స్లిప్పులు సంతకం చేయబడవని కార్డ్ సభ్యునికి తెలుసు. దానికి అనుగుణంగా, ఏ కారణం చేతనైనా అలాంటి కొనుగోలు యొక్క వాస్తవికత లేదా చెల్లుబాటు గురించి ఏదైనా వివాదం తలెత్తితే, గడువు ఉన్న బాకీ డబ్బులు అన్నీ కార్డ్ సభ్యుడు చెల్లించడానికి కార్డ్ సభ్యుడు అంగీకరిస్తున్నారు.

(బి) వివాదాలన్నీ కార్డ్ సభ్యుడు సంబంధిత మర్చెంట్ ఎస్టాబ్లిష్మెంట్ మధ్య ఉండే విషయం మరియు

వీటిని కార్డ్ సభ్యుడు వారితోనే పరిష్కరించుకోవాలి. దాని విషయంలో ఏ విధంగానూ ఐసిఐసిఐ బ్యాంకు దానికి ఏమాత్రం ఉత్తరదాయిత్వం వహించదు.

(సి) కార్డును ఈ తరువాతి విధంగా ఉపయోగించవచ్చును (i) కార్డ్ సభ్యునికి ఐసిఐసిఐ బ్యాంకు తెలియపరచిన క్రెడిట్–పరిమితి లోపల మరియు (ii) దాని పైన ముద్రించబడిన (ఎంబాస్డ్) నెల చివరి తేదీ తరువాత కాదు

(డి) కార్డును కార్డ్ సభ్యుడు ఉపయోగించే హక్కు ఈ తరువాతి వాటిని వెనువెంటనే నిర్ణయిస్తుంది : (i) క్రింది క్లాజ్ V అనుసరించి రద్దు చేయబడితే ; లేదా (ii) కార్డును పోగొట్టుకుంటే / దురుపయోగం చేస్తే లేదా దొంగిలించబడితే

(ఇ) కార్డును వాడడం ద్వారా, కార్డు వ్యవధిని రెన్యూవల్ చేయడం మరియు /లేదా కార్డులను రీప్లేస్ చేయడం ప్రతి కార్డ్ సభ్యునికి ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటర్/ ఇన్ఫినిటికి కార్డ్ సభ్యుడు మరో విధంగా తెలియపరచకపోతే తప్ప జారీచేయవచ్చని, కార్డ్ సభ్యుడు కొనసాగే అభ్యర్ధన చేసినట్లుగా భావించడం జరుగుతుంది మరియు అలాంటి రెన్యూవల్ మరియు/ లేదా రీప్లేస్‌మెంట్ ఐసిఐసిఐ బ్యాంక్ ఏకైక విచక్షణకు లోబడి ఉంటుంది.

(ఎఫ్) క్రెడిట్ కార్డ్ ప్రోగ్రాము ముగింపు సందర్భంలో లేదా క్రెడిట్ కార్డ్ రెన్యూవల్ సమయంలో, కార్డ్ సభ్యుడు ప్రస్తుతం కలిగి ఉన్న కార్డ్ రకం నుండి విభిన్నంగా ఉన్న కార్డ్ రకాన్ని అందజేసే హక్కును తమ ఏకైక విచక్షణ ప్రకారం ఐసిఐసిఐ బ్యాంక్ కలిగి ఉన్నది. క్రెడిట్ కార్డ్ దేనిపైన అయినా ఏ సమయంలోనైనా క్రెడిట్ లిమిట్స్ మరియు క్యాష్ లిమిట్స్ ఐసిఐసిఐ బ్యాంక్ ఏకైక విచక్షణ ప్రకారం ఉంటాయి.

(జి) కార్డ్ మరియు ఐసిఐసిఐ బ్యాంక్‌తో వ్యవహారాలన్నిటికి సంబధించి ఎల్లవేళలా కార్ట్ సభ్యుడు చక్కచి నమ్మకంతో చర్యను తీసుకోవాలి

(హెచ్) కార్డ్ సభ్యునికి జారీచేయబడిన అంతర్జాతీయంగా చెల్లే కార్డ్ , నేపాల్ మరియు భూటాన్‌లలో మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ల వద్ద విదేశీ మారకం లో చెల్లింపులు చేయడానికి తప్ప, ప్రపంచ వ్యాప్తంగా చెల్లుతుంది. అలాంటి కార్డుల విషయంలో, కేవలం ఇండియా / నేపాల్/ భూటాన్‌లో మాత్రమే వాడుక పరిమితం చేయబడింది, ఇండియా / నేపాల్/ భూటాన్ బయట ప్రదేశాలలో వాడుక ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) లేదా మరే ఇతర సంబంధిత చట్టం యొక్క ఉల్లంఘన అవుతుంది. ఈ షరతులకు వ్యతిరేకంగా తప్పుగా వాడడానికి పూర్తి బాధ్యతను కార్డ్ సభ్యుడు అంగీకరిస్తున్నారు మరియు ఐసిఐసిఐ బ్యాంకు బహుశ భరించే ఏదైనా నష్టం, హాని, ఆసక్తి, పరివర్తన , మరే ఇతర ఆర్థిక పరమైన ఛార్జి విషయంలో భరించే మరియు/ లేదా బాధపడే వాటికి,

దానిలో ఉన్న నిబంధలను కార్డు సభ్యుడు ఉల్లంఘించిన ఫలితంగా కలిగినవాటికి, ఐసిఐసిఐ బ్యాంకును ఇండెమ్నిపై చేయడానికి కార్డ్ సభ్యుడు ఒప్పుకుంటున్నారు మరియు అంగీకరిస్తున్నారు.

అంతర్జాతీయంగా చెల్లే కార్డ్ ను ఏదైనా ఉద్దేశ్యానికై ఇంటర్నెట్‌పైన ఉపయోగించవచ్చును, దీనికి ఎక్స్ఛేంజ్‌ని ఇండియాలోని అధీకృత డీలరు వద్ద నుండి కొనుగోలుచేయవచ్చును.

(జె) నిషేధింపబడిన లేదా చెలామణి కాకుండా నిలివేయబడ్డ పత్రికలు, స్వీప్‌స్టేక్స్‌లో పాల్గొనడం, కాల్‌బ్యాక్ సర్వీసులకు చెల్లింపు, విదేశీ ఫారెక్స్ వ్యాపారంకు ఏ రూపంలోనైనా డబ్బులు పంపడం, విదేశా ఎక్స్ఛేంజీలు / విదేశీ కౌంటర్‌పార్టీలకు మార్జిన్ కాల్స్ , దేశీయ / విదేశాయ మార్కెట్లలో విదేశీ మారకంలో వాణిజ్యం మొదలయినవి లాంటి నిషేధింపబడిన వాటికి ఇంటర్నెట్ లేదా మరోవిధంగా కొనుగోలు కొరకు అంతర్జాతీయంగా చెల్లే కార్డ్ మరియు అన్ని ఇతర కార్డులను ఉపయోగించకూడదు.

(కె) ఇండియా నుండి చేసిన ఎగుమతుల కొరకు క్రెడిట్ కార్డ్‌కు డెబిట్ చేసి చెల్లింపులను అధీకృత డీలర్లు అంగీకరించవచ్చును , దిగుమతి చేసుకునే క్లైంట్ ఇంటియాకు సందర్శనంపై వచ్చినా లేదా అనే దానితో సంబంధం లేకండా చేయవచ్చును. అందువల్ల అధీకృత డీలర్లు ఒక దిగుమతి దారుని క్రెడిట్ కార్డుకు డెబిట్ చేసి ఇండియాకు నుండి పంపే ఎగుమతులకు చెల్లింపును అందుకోవచ్చును, ఇక్కడ కార్డును జారీ చేసిన బ్యాంకు / సంస్థ తిరిగి చెల్లించిన డబ్బు విదేశీ మారకం ద్వారా అందుకోబడుతుంది.

(i) ఎలాంటి కారణం ఆపాదించకుండానే కార్డుపైన అధీకృతం గురించిన అభ్యర్థనలను నిరాకరించే లేదా గౌరవించే సంపూర్ణమైన విచక్షణ మరియు స్వతంత్రాన్ని ఐసిఐఇఐ బ్యాంకు అరక్షణ చేసుకున్నది. కొన్ని నిశ్చితమైన కేసులలో, ఏకైక విచక్షణకు లోబడి, లావాదేవీని ఆమోదించే ముందు మరియు కార్డు ఖాతాకు ఛార్జిచేసే ముందుగా, నిజమని నిరూపించడానికి ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటరును సంప్రదించమని కార్డు మెంబరుకు ఐసిఐసిఐ బ్యాంక్ చెప్పవచ్చున

(ii) చట్టవిరుద్ధమైన/ చట్టానికి వ్యతిరేకమైన/ కొనుగోళ్ళు ఉద్దేశ్యాలు వేటికైనా కొరకు చెల్లింపు చేయడానికి కార్డును ఉపయోగించనని కార్డ్ సభ్యుడు అంగీకరిస్తున్నారు.

(ii) వ్యక్తిగత ఖర్చులు మరియు ఉద్దేశ్యాలకు మాత్రమే క్రెడిట్ కార్డ్ జారీచేయబడినది. తిరిగి అమ్మకానికి, వాణిజ్య లేదా వ్యాపార ఉద్దేశ్యాలు దేనికొరకు కొనుగోలు చేయడానికి క్రెడిట్ కార్డును, కార్డు దారుడు తప్పకుండా ఉపయోగించకూడదు. కేవలం చట్టబద్ధమైన, వాస్తవిక వ్యక్తిగత ఉద్దేశ్యాల కొరకు మాత్రమే క్రెడిట్ కార్డును ఉపయోగించాల్సి ఉంటుంది మరియు మనీ లాండరింగ్, సాంఘిక విరోధ లేదా ఊహాజనిత చర్యలకు వేటికి తప్పకుండా ఉపయోగించకూడదు

లేదా వ్యాపారంలో వాణిజ్యపరంగా తప్పకుండా దోచుకోకూడదు (ఉదా.మూలధన ఉద్దేశ్యాలకు).

(ఎమ్) నిషేధింపబడిన, ఆంక్షలుపెట్టబడిన, వాణిజ్య ఉద్దేశ్యాల కొరకు లేదా పైన పేర్కొనబడిన మరే ఇతర ఉద్దేశ్యానికి క్రెడిట్ కార్డును ఉపయోగించినట్లు కనుగొనబడితే, ఐసిఐసిఐ బ్యాంక్ తన ఏకైక విచక్షణ ప్రకారం , సంబంధిత క్రెడిట్ కార్డ్ మరియు అదనపు /ఏడ్ ఆన్ కార్డులను , కార్డుదారునికి ఎలాంటి నోటీసు లేకుండా నిలిపివేయడానికి తమ హక్కును వినియోగించుకుంటుంది. క్రెడిట్ కార్డ్ లావాదేవీలు, ఉపయోగిస్తున్న తరహా మొదలయిన వాటి గురించి ఫోను పైన లేదా సాధారణ వర్తమాన ఇతర రూపంలో ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా విచారించే మరియు వివరాలు, సమాచారం, రుజువులు మొదలయిన వాటిని కోరే హక్కును కలిగి ఉన్నది. కార్డుదారుడు సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ కోరిన సమాచారాన్ని అందజేయడానికి ఒప్పందం ప్రకారం కట్టుబడి ఉన్నారు.

కార్డుదారుడు నుండి సంతృప్తిగా లేని లేదా అసలు ప్రతిస్పందననే లేకపోతే అది ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా క్రెడిట్ కార్డును బ్లాక్ చేయడం/ నిలిపివేడానికి దారితీయవచ్చును. (i) క్రెడిట్ కార్డుతో ఇంతకు మునుపు కొనుగోలుచేసిన వస్తువులు లేదా సేవలకు వేటికొరకైనా రిఫండ్‌గా కాకుండా మరే ఇతర కారణానికి కార్డ్ ఖాతాకు క్రెడిట్‌ను పొందకూడదు లేదా క్రెడిట్‌ను మొదలుపెట్టకూడదు. కార్డ్ ఖాతాపైన మొత్తం క్రెడిట్ పరిమితి యొక్క వాడని డబ్బు వరకూ మాత్రమే క్రెడిట్ కార్డుపైన లావాదేవీలు అనుమతించబడతాయి.

**IV. ప్రస్తుతం ఉన్న , ఏదైనా ఉంటే, సేవింగ్స్ ఖాతాతో కార్డును లింక్ చేయడం**

దరఖాస్తుదారుడు అతని / ఆమె కార్డు అతని/ ఆమె ప్రస్తుతం ఉన్న ఐసిఐసిఐ బ్యాంక్ సేవింగ్స్ ఖాతాకు, ఏదైనా ఉన్నట్లయితే, లింకుచేయడానికి అంగీకరిస్తున్నారు మరియు సమ్మతిస్తున్నారు. ఐసిఐసిఐ బ్యాంక్ సేవింగ్స్ ఖాతా, ఏదైనా ఉన్నట్లయితే, క్రింద అతనికి / ఆమెకు అందజేయబడిన ప్రస్తుత యూజర్ ఐడి ఉపయోగించి ఇంటర్నెట్ బ్యాంకింగ్ మరియు ఐమొబైల్ సౌకర్యం ద్వారా, తన క్రెడిట్ కార్డుకు ప్రవేశ సౌలభ్యం పొందడానికి అతనికి / ఆమెకు వీలుకలిగిస్తుందని దరఖాస్తుదారుడు తదుపరి ఒప్పుకుంటున్నారు మరియు అర్థం చేసుకున్నారు. పైన పేర్కొనబడిన ఉద్దేశ్యానికై దరఖాస్తుదారుడు పొందుపరచిన కెవైసి వివరాలను ఉపయోగించడానికి ఐసిఐసిఐ బ్యాంకుకు సమ్మతిని అందజేస్తున్నారు మరియు వారిని అధీకృతం చేస్తున్నారు. ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటరును సంప్రదించి అతని / ఆమె కార్డును అతని / ఆమె ఐసిఐసిఐ బ్యాంకు సేవింగ్స్ ఖాతానుండి అతని / ఆమె లింకును తీసివేయవచ్చని దరఖాస్తుదారుడు అర్థం చేసుకున్నారు.

**V వ్యక్తిగత గుర్తింపు నంబరు**

కార్డును కార్డ్ సభ్యుడు ఉపయోగించడానికి వీలుకలిగించేందుకు, ఒక పర్సనల్ ఐడెంటిఫికేషన్ నంబరు (ఎపిన్) అతనికి జారీచేయబడుతుంది. ఎపిన్ నంబరు అతనికి తపాలా ద్వారా పంపబడుతుంది మరియు సీలు చేయబడిన కవరులో దానిని అందుకోకపోయిన సందర్భంలో, కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంకు బ్రాంచిని లేదా ఐసిఐసిఐ బ్యాంకు కస్టమర్ కేర్ సెంటరును సంప్రదించాల్సి ఉంటుంది. ఈ ఎపిన్‌ను తదుపరి, కార్డ్ సభ్యుడు అతని సొంత అపాయంతో, ఒక ఎటిఎమ్ లేదా ఐసిఐసిఐ బ్యాంకు బ్రాంచి వద్ద లేదా ఐసిఐసిఐ బ్యాంకు కస్టమర్ కేర్ సెంటరు వద్ద మార్చుకోవచ్చును.

కార్డ్ ఖాతాకు ప్రవేశ సౌలభ్యాన్ని ఎపిన్ పొందుపరుస్తుంది మరియు ఎపిన్‌ను ఉపయోగించడానికి, గోప్యతకు మరియు భద్రత కొరకు ఏకైక బాధ్యతను అలాగే అలాంటి ఎపిన్‌ను ఉపయోగించి కార్డ్ ఖాతా లోనికి చేర్చిన అన్ని ఆర్డర్లు మరియు సమాచార మార్పులు కు కూడా బాధ్యతను అంగీకరిస్తున్నారు. ఎపిన్ గురించి మూడవ పక్షానికి ఎరుకకు వచ్చే విధంగా ఎపిన్‌ను కార్డు సభ్యుడు దానిని రికార్డు చేయరు. ఎపిన్ ద్వారా ధృవపరచిన లావాదేవీలు మరియు సూచనలను చేబట్టడానికి కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్‌ను అధీకృతం చేస్తున్నారు మరియు వాటిని రద్దు చేయరు.

కార్డ్ సభ్యుడు పంపిన లేదా పంపినట్లు భావించబడిన లావాదేవీల నిర్దేశాల వాస్తవికతను తనిఖీ చేయవలసిన ఉత్తరదాయిత్వం ఐసిఐసిఐ బ్యాంక్‌కు ఏది లేదు, కార్డ్ సభ్యుని ఎపిన్‌ను తనిఖీ చేయడం తప్ప. ఎపిన్ భద్రతను కొనసాగించడానికి ఇక్కడ పేర్కొనబడిన వాటితో సహా అన్ని వేళలా కార్డ్ సభ్యుడు ముందు జాగ్రత్తలు అన్నిటినీ తీసుకోవాలి. భద్రతా అవసరాలను కొనసాగించడంలో కార్డ్ సభ్యుడు విఫలమయితే, అతను ఐసిఐసిఐ బ్యాంక్‌కు లయబిలిటీని భరించవలసి రావచ్చును.

ఐసిఐసిఐ బ్యాంక్, తన సంపూర్ణ విచక్షణ ప్రకారం, ప్రస్తుతం ఉన్న కార్డు పైన కొత్త ఎపిన్‌ను జారీచేయవచ్చును. ఇక్కడ పేర్కొనబడిన నిబంధనలకు లోబడి, మరియు సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా నిర్దిష్టంగా తెలియపరచబడినట్లుగా, కార్డును మరియు/ లేదా ఏపిన్‌ను సక్రమంగా లేని/ మోసపూరితంగా/ అనధీకృతంగా/ నకిలీగా/ తప్పుగా వాడడం జరిగితే, కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్ పై ఉత్తరదాయిత్వాన్ని మోపరు. కార్డు కనుక మూడవ ఎక్షం చేతులో పడితే లేదా ఏదైనా మూడవ పక్షానికి వారి ఎరుకకు ఎపిన్ వచ్చిన కారణంగా ఎవరైనా మూడవ పక్షం ద్వారా కార్డు ఉపయోగం / దురపయోగం చేయబడిన పర్యవసానంగా కలిగిన వేటికి ఐసిఐసిఐ బ్యాంక్ ఉత్తరదాయిత్వం వహించదు.

కార్డ్ ఖాతాతో సహా సేవలకు ప్రవేశ సౌలభ్యాన్ని ఏదైనా మూడవ పక్షం పొందగలిగితే, కార్డ్ సభ్యుడు బాధ్యత వహించాలి మరియు ఏదైనా ఉత్తరదాయిత్వం, ఖర్చులు లేదా నష్టాలు మూడవ పక్షం చేత అలాంటి దురుపయోగం/ ఉపయోగించడం పై ఆధారపడి లేదా అలాంటి ప్రవేశ సౌలభ్యానికి మరియు వాడుకకు లేదా మరోవిధంగా ఉన్న వాటికి సంబంధించి ఐసిఐసిఐ బ్యాంక్‌కు విరుద్ధంగా ఇండెమ్నిఫై చేయాలి. వీసా

ఎమ్‌చెక్ క్రెడిట్ కార్డుదారులకు పిన్ జారీచేయబడదు.

క్రెడిట్ కార్డ్ సభ్యులకు ఎపిన్ రిజిష్టరు చేయబడిన మొబైల్ నంబరుపై ఎస్‌ఎమ్‌ఎస్ ద్వారా పంపబడుతుంది. ఒకవేళ మొబైల్ నంబరు రిజిష్టరు చేయబడకపోతే, తపాలా చిరునామాకు ఎపిన్ విడిగా పంపబడుతుంది. ఎపిన్‌ను అందుకోకపోతే, కార్డ్ సభ్యుడు దానిని ఇంటర్‌యాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐవిఆర్) ద్వారా ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటరుకు కాల్ చేసి లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్/ ఐమొబైల్ ద్వాఆ పిన్ నంబరును కార్డ్ సభ్యుడు ఉత్పాదితం చేసుకోవచ్చును. కార్డ్ సభ్యుడు కనుక సరైనది కాని రిజిష్టరు చేయబడిన మొబైల్ నంబరును పొందుపరిస్తే ఐసిఐసిఐ బ్యాంక్ దానికి బాధ్యతవహించదు.

VI. ఉల్లంఘన & రద్దుచేయడం/ విరమించుకోవడం

(ఎ) ఉల్లంఘన – కార్డ్ సభ్యుడు ఎవరైనా ఈ నియమనిబంధనలను ఉల్లంఘించిన సందర్భంలో, (i) నియమనిబంధనలలోని మరే ఇతర నిబంధనతో సంబంధం లేకుండా, అలాంటి ఉల్లంఘన ఫలితంగా నేరుగా లేదా పరోక్షంగా కలిగిన నష్టం దేనికైనా ఉత్తరదాయిత్వం వహించాలి మరియు (ii) డిమేండు చేసిన మీదట కార్డ్ సభ్యుడు, ఐసిఐసిఐ బ్యాంక్‌కు, కార్డ్ సభ్యుడు నుండి ఐసిఐసిఐ బ్యాంక్‌కు ఉన్న బకాయీ ఉన్న డబ్బులు మొత్తాన్ని, అలా డిమేండు చేసిన తేదీన గడువు ఉన్నా మరియు చెలిలంచవలసిన ఉన్నా లేదా లేకపోయినా చెల్లించవలసి ఉంటుంది (బి) ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ఐసిఐసిఐ ఫోన్ బ్యాంకింగ్ సంటర్, ఐసిఐసిఐ బ్యాంక్ సెంటర్, 7వ ంతస్తు, సర్వే నం. 115 / 27, ప్లాట్ నం.12, నానక్‌రామ్‌గూడ, సేరింలింగంపల్లి, హైదరాబాద్–500032, ఇండియాకు లిఖితపూర్వకంగా నోటీసు ఇచ్చి కార్డ్ సభ్యుడు ఏ సమయంలోనైనా కార్డ్ ఖాతాను రద్దు చేయడానికి అభ్యర్థించవచ్చును.

(i) కార్డు కుడి వైపు పైన మూలలో కత్తిరించి హోలోగ్రామ్ మరియు మేగ్నెటిక్ స్ట్రిప్ రెండూ కత్తిరించబడ్డాయని నిర్ధారించుకుని కార్డును పనికిరాకుండా చేసేంతవరకూ(ఆన్‌లైన్ క్రెడిట్ కార్డ్ మరియు వీసాఎం చెక్ క్రెడిట్ కార్డ్ విషయంలో తప్ప) మరియు ఐసిఐసిఐ బ్యాంక్ అందుకునేంత వరకూ, పైన పేర్కొనబడిన నోటీసు అమలు చేయబడదు. పైన పేర్కొనబడినది చేసేంత వరకూ కార్డ్ ఖాతా లేదా కార్డ్ ఏదైనా కూడా రద్దు చేయబడదు. (ii) కార్డును ధ్వంసం చేసానని కార్డ్ సభ్యుడు క్లెయిము చేసిన తరువాత కార్డ్ పైన భరించిన ఛార్జీల విషయంలో, కార్డ్ పైన భరించిన ఛార్జీలకు కార్డ్ సభ్యుడు పూర్తిగా బాధ్యతవహించాలి, ఇవి దురపయోగం ఫలితంగా కలిగినవయినా లేదా లేకపోయినా , లేదా కార్డ్‌ను ధ్వం చేసినట్లుగా ఐసిఐసిఐ బ్యాంక్‌కు తెలియజేసినా కూడా.

(iii) ఐసిఐసిఐ బ్యాంక్ ఏ సమయంలోనైనా, నోటీసుతో లేదా నోటీసు లేకుండా, ఐసిఐసిఐ బ్యాంక్ పూర్తి విచక్షణ అవసరమయిన సందర్భాలలో, కార్డ్ ఖాతాను మరియు కార్డును రద్దుచేస్తుంది. కార్డ్ సభ్యుడు

కనుక రెండు లేదా ఎక్కువ కార్డ్ ఖాతాలను ఐసిఐసిఐ బ్యాంక్ తో కలిగి ఉన్నట్లయితే, ఈ నియమనిబంధనల అజమాయిషీలో ఉన్నట్లయితే, మరియు ఒక కార్డ్ ఖాతా క్రింది గడువుకు వచ్చిన చెల్లింపులను చేయడంలో డీఫాల్ట్ చేస్తే, అన్ని ఇతర ఐసిఐసిఐ బ్యాంక్ కార్డ్ ఖాతా/క్రింద కార్డ్ సభ్యునికి అందుబాటులో ఉన్న క్రెడిట్ లిమిట్లన్నీ అలాగే అలాంటి అన్ని క్రెడిట్ ఖాతా / లు క్రింద అందుబాటులే ఉండే అలాంటి సౌకర్యాలు/ ప్రయోజనాలు విరమింపజేయడానికి, కార్డ్ సభ్యుని ద్వారా డీఫాల్ట్ చేయబడిన కార్డ్ ఖాతా క్రమబద్ధీకరించేంత వరకూ ఐసిఐసిఐ బ్యాంక్ చేయవచ్చని, కార్డ్ సభ్యుడు స్పష్టంగా ఒప్పుకుంటున్నారు మరియు అంగీకరిస్తున్నారు. పై దాని కొరకు ఎలాంటి అదనపు నోటీసును ఐసిఐసిఐ బ్యాంక్ అందజేయవలసిన అవసరం లేదని కార్డ్ సభ్యుడు ఒప్పుకుంటున్నారు మరియు అంగీకరిస్తున్నారు.

(iv) కార్డ్ ఖాతా రద్దు చేయబడిన తరువాత మరియు ఐసిఐసిఐ బ్యాంక్ మరియు కార్డ్ సభ్యుని మధ్య దీనికి విరుద్ధంగా ఏదైనా ముందస్తు ఒప్పందంతో సంబంధం లేకుండా (ఎ) అప్పుడు బకాయి ఉన్న మొత్తం ఛార్జీలు అన్నీ, స్టేట్‌మెంట్‌లో చూపబడినా లేదా లేకపోయినా మరియు (బి) రద్దు చేయబడిన తరువాత భరించిన వాలంటరీ ఛార్జీలు ఏవైనా, (వర్తించే లావాదేవి నిర్దేశపు తేదీ నుండి ) వెంటనే గడువుకు వస్తాయి మరియు, అవి అలా చూపబడ్డాయని భావించాలి మరియు అలాంటి ఛార్జీలను భరించిన తేదీ నుండి వడ్డీ కూడుతుంది, సమయసమయానికి వర్తించే లాగా, వాటిని కార్డ్ సభ్యుడు చెల్లించవలసి ఉంటుంది

(v) ఐసిఐసిఐ బ్యాంక్ , తన ఏకైక విచక్షణ ప్రకారం, కార్డ్ పైన ఉన్న సదుపాయాలను తాత్కాలికంగా లేదా శాశ్వతంగా విరమింపజేసేందుకు మరియు / లేదా ఎలాంటి నోటీసు ఇవ్వకుండా లేదా ఎలాంటి కారణాన్ని ఆపాదించ కుండా ఏ సమయంలోనైనా కార్డును రద్దుచేసే హక్కును అరక్షణ చేసుకుంది. తాత్కాలికంగా విరమింపజేస్తే, ఐసిఐసిఐ బ్యాంక్ , తన ఏకైక విచక్షణ ప్రకారం, సదుపాయాలను పునరుద్ధరించవచ్చును. శాశ్వతంగా విరమింపజేస్తే, కార్డ్ సభ్యునికి శాశ్వతంగా సభ్యత్వాన్ని నిరాకరించే హక్కు ఐసిఐసిఐ బ్యాంక్ కలిగి ఉంటుంది.

అయితే, విరమింపజేస్తే (తాత్కాలికంగా లేదా శాశ్వతంగా) కార్డుకు జతచేయబడిన అన్ని కలిగే ప్రయోజనాలు, సదుపాయాలు మరియు సేవలు ఆటోమేటిక్‌గా విరమింపజేయడం జరుగుతుంది అని స్పష్టంగా తెలియజేయబడుతున్నది. అలాగా తాత్కాలికంగా లేదా శాశ్వతంగా విరమింపజేస్తే, అలా విరమించుకునే ముందు కార్డుపైన ముందు భరించిన ఛార్జీలన్నిటికీ, దానిపై వర్తించే ఛార్జీలన్నిటితో కలిపి కార్డ్ సభ్యుడు బాధ్యతవహించడం కొనసాగుతుంది, ఐసిఐసిఐ బ్యాంక్ మరోవిధంగా నిర్దిష్టంగా తెలిజేస్తే తప్ప. కార్డుపైన ముద్రించబడిన వర్తించే వ్యవధిని పరిగణలోనికి తీసుకోకుండా ఏ సమయంలోనైనా కార్డు విరమింపజేయబడవచ్చును మరియు కార్డ్ ఖాతా ముగింపజేయవచ్చును. ఐసిఐసిఐ బ్యాంక్‌కు లేదా

ప్రతినిధికి  కార్డును సమర్పించడానికి తా అభ్యర్ధించిన మీదట కార్డ్ సభ్యుడు అంగీకరించాలి. కార్డు సదుపాయాలను విరమింపజేస్తుంటూ నోటీసు ఇచ్చిన  తరువాత కార్డును ఉపయోగించడం మోసపూరితం మరియు కార్డ్ సభ్యుని చట్ట పరమైన కార్యకలాపాలకు గురి అయ్యేలా చేస్తుంది.

VII. ఛార్జీలు మరియు చెల్లింపులు

ఛార్జీలు ఈ క్రింది వాటిలో ప్రతిదానిని  కలిగి ఉంటుంది

(ఎ) వాలంటరీ ఛార్జీలలో కూడి ఉండేవి – ఒక లావాదేవి నిర్దేశం ద్వారా చేయబడిన  వస్తువులు మరియు / లేదా సేవ వేటినైనా కొనుగోలు;  ఒక లావాదేవి నిర్దేశం ప్రకారం ఏదైనా నగదు బయనా మొత్తం; ఒక లావాదేవీ నిర్దేశం ప్రకారం కార్డ్ ఖాతాను డెబిట్ చేయమని కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్‌ను అభ్యర్ధించిన డబ్బు ఏదైనా

(బి) ఇన్‌వాలెంటరీ ఛార్జీలలో కూడి ఉండేవి – కార్డ్ ఖాతా లేదా ఒక కార్డ్ కు సంబంధించి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా ఛార్జి చేయబడిన ఫీజు ఏదైనా, దీనిలో చేరడానికి, వార్షిక, రీప్లేస్‌మెంట్, పునరుద్ధరణ (రెన్యూవల్), హ్యాండిలింగ్ , ఆలస్యంగా చెల్లింపు చేయడం మరియు ఇతర ఫీజు కూడి ఉంటాయి. చేరడానికి వార్షిక ఫీజులు ఐసిఐసిఐ బ్యాంకు వారి అమలులో ఉన్న రేట్లలో కార్డ్ ఖాతాకు డెబిట్ చేయబడతాయి. ఈ ఫీజులు తిరిగి ఇవ్వబడవు. సభ్యుత్వ పునరుద్ధరణ కొరకు వార్షిక ఫీజును కార్డ్ సభ్యుడు కార్డు మొదటి సంవత్సరీకం తేదీన లేదా ముందుగా చెల్లించవలసి ఉంటుంది. సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ణయించినట్లుగా నిర్దిష్టమైన రకాల లావాదేవీలపై సర్వీసు ఛార్జీలు విధించబడవచ్చును. ఇన్‌వాలెంటరి ఛార్జీల లెక్కింపు, సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ తెలియపరచినట్లుగా ఉంటాయి. ς

(బి) ఐసిఐసిఐ బ్యాంక్ యొక్క ఏదైనా ఛార్జి మొత్తం యొక్క రికార్డు, పైన నిర్దిష్టంగా తెలియజేయబడినట్లుగా, స్పష్టంగా ఉన్న తప్పు లేకపోతే, చిట్టచివరిది మరియు కార్డ్ సభ్యుడు కట్టుబడి ఉండవలసినది మరియు ఒక వాలెంటరి ఛార్జిని అనుసరించి ఐసిఐసిఐ బ్యాంక్ అమలు చేసిన చెల్లింపు ఏవిధంగానైనా నిశ్చయాత్మకమైనది. చట్టపరమైన పన్నులు, జిఎస్‌టి, ఇతర అన్ని సుంకాలు, శిస్తులు ( ఏవైనా ఉంటే కార్డుకు సంబంధించిన  స్టాంప్ డ్యూటి, మరియు వర్తించే రిజిస్ట్రేషన్ ఛార్జీలు), పన్నులు ( ఎలాంటి వైనా) సమయసమయానికి ప్రభు త్వం లేదా ఇతర అధికారవర్గం ద్వారా కార్డుకు సంబంధించి లేదా కార్డుతో కలిపి విధించబడేవి.

(సి) ఆలస్యం చేయబడిన లేదా సవరించబడిన ( డిలేడ్ లేదా అమెండెడ్) ఛార్జీలు

(ఎ) హోటల్ , కార్ రెంటల్ కంపెని లేదా క్రూస్ లైన్ లావాదేవి లేదా మరే ఇతర లావాదేవీల కొరకు

ఆలస్యం చేయబడిన లేదాసవరించచబడిన ఛార్జీలకు బాధ్యత వహించడానికి కార్డ్ సభ్యుడు సమ్మతిస్తే, ఆలస్యం చేయబడిన లేదాసవరించచబడిన ఛార్జీలను ఒక మర్చెంట్ ప్రాసెస్ చేయవచ్చును.

(బి) ఆలస్యం చేయబడిన లేదాసవరించచబడిన ఛార్జీలు, కార్డ్ కాతాకు సంబంధిత లావాదేవి యొక్క లావాదేవి తేదీ యొక్క 90 క్యాలెండర్ రోజుల లోపల ప్రాసెస్ చేయబడతాయి.

(సి) ఈ లావాదేవీలలో గది, ఆహారం లేదా పానీయాల ఛార్జీలు, పన్నులు, ఇంధనం, బీమా, అద్దె ఫీజు, అద్దెకు తీసుకున్న వాహనాలు పాడవడం, పార్కింగ్ టికెట్లు మరియు ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలు మరియు ఒక క్రూజ్ లైన్ వాహనంపైన కొనుగోలు చేసిన వస్తువులు మరియు సేవలు కూడి ఉండవచ్చును

(ఇ ) అంతర్జాతీయంగా చెల్లే కార్డులు కాకుండా ఇతర కార్డులపైన విదేశీ కరెన్సీలోని ఛార్జీల విషయంలో, నేపాల్ మరియు భూటాన్ కాకుండా వేరే ప్రదేశాలలో విదేశీ కరెన్సీలో భరించిన ఛార్జీలు వేటినైనా ఏవిధంగానైనా గురించి గుర్తించవలసిన అవసరం ఐసిఐసిఐ బ్యాంక్‌కు లేదు. పైన చెప్పిన దానితో సబంధం లేకుండా, అలాంటి ఛార్జీలకు ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా చేయబడిన చెల్లింపు ఏదైనా కార్డ్ సభ్యుని పూర్తి బాధ్యత మరియు ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా అలాంటి ఛార్జీలను లేదా చెల్లింపులను భరించడానికి సంబంధించి ఎలాంటి ఉత్తరదాయిత్వం నుండి కార్డ్ సభ్యుని నిర్దోషిగా చేయడంగా పరిగణించబడదు. అలాంటి చెల్లింపుల వల్ల తలెత్తే పర్యవసానాలు అన్నిటికీ కార్డ్ సభ్యుని ద్వారా ఐసిఐసిఐ బ్యాంక్ పూర్తిగా ఇండెమ్నిఫై చేయబడుతుంది మరియు హాని కలిగించకుండా చూడవలసి ఉంటుంది.

(ఎఫ్) రైల్వేలతో లావాదేవీలు

క్రెడిట్ కార్డుతో ఒక టికెట్ బుక్ చేయబడినప్పుడు, ఏదైనా అదనపు ఛార్జీకి లోబడి, వర్తించినట్లయితే, కార్డ్ సభ్యుడు టికెట్ కొనుగోలు చేసినందుకు డబ్బులు చెల్లించవలసి ఉంటుంది. తదుపరి రద్దు చేయబడిన టికెట్ ఏదైనా విషయంలో, ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా వాపసు చేయబడిన డబ్బు (రద్దు చేసినందుకు ఉన్న ఛార్జీలను మినహాయించుకుని) అందుకోబడినప్పుడే కార్డ్ ఖాతాకు డబ్బు క్రెడిట్ చేయబడుతుంది. అయితే కార్డ్ సభ్యుని ద్వారా ఐసిఐసిఐ బ్యాంక్‌కు ఛార్జ్ స్లిప్ సమర్పించినప్పుడు, రద్దుచేసిన 150 రోజుల లోపల, కొనుగోలు చేసిన తేది, రద్దు చేసిన తేదిలను ధృవీకరిస్తూ ఒక లేఖను మరియు టికెట్లు కొనుగోలు చేసినందుకు డెబిట్ కనిపించే స్టేట్‌మెంట్ కాపీతో సహా సమర్పిస్తే,కార్డ్ సభ్యుని కార్డ్ ఖాతాకు డబ్బు క్రెడిట్ చేయబడుతుంది. వర్తించినట్లుగా లావాదేవీ ఫీజు విధించబడుతుంది.

(జి) ఫ్యూవల్ స్టేషన్ల వద్ద లావాదేవీలు:

ఇంధనం కొరకు కార్డ్ సభ్యుడు కార్డును ఉపయోగించినప్పుడు, టారిఫ్ అనుబంధంలో తెలియపరచినట్లుగా లావాదేవి ఫీజు అతనికి ఛార్జి చేయబడుతుంది.

ఆఫ్ యుఎస్ టెర్మినల్స్ వద్ద మరియు హెచ్‌పిసిల్ కాని అవుట్‌లెట్ల వద్ద ఇంధనాన్ని కొనుగోలు చేస్తే, సర్చార్జి రివర్సల్ లో జిఎస్‌టి కూడి ఉండదు.

(హెచ్) క్రెడిట్ కార్డ్ ఉపయోగించి ఛార్జిని భరించగానే ఎంత వీలైతే అంత తొందరలో కార్డ్ సభ్యుడు ఉత్తరదాయిత్వం వహించవలసి ఉంటుంది. చెల్లింపు గడువుకు వచ్చిన తేదీన ఏదైనా బకాయీ (బిల్లు చేయబడ్డా లేదా లేకపోయినా) చెల్లించకుండా మిగిలిపోతే, అలాంటి బకాయీ డబ్బు టారిఫ్ అనుబంధంలో నిర్దిష్టంగా తెలియజేయబడ్డ అలాంటి ఛార్జీలను కలిగి ఉంటుంది. రోజువారీ సగటు బ్యాలెన్స్ పద్ధతిలో ఛార్జి లెక్కించబడుతుంది మరియు ఈ తరువాతి తేదీలలో ఒకదాని నుండి విధించబడుతుంది: వస్తువులు లేదా సేవలుకు సంబంధించి ఛార్జి ఉన్నట్లయితే, ఐసిఐసిఐ బ్యాంక్ రికార్డులలో చేర్చబడిన తేదీ నుండి. నగదు తీసుకున్నట్లయితే, దానికి సంబంధించిన ఛార్జి అలా డబ్బులు తీసుకున్న తేదీ నుండి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా చెల్లింపు అందుకున్న తేదీ వరకు.

(I) స్టేట్‌మెంట్‌లో తెలియజేసినట్లుగా చెల్లింపు గడువుకు వచ్చిన తేదీన లేదా అంతకుముందే ఛార్జీలు అన్నిటిని వెటనే కార్డ్ సభ్యుడు చెల్లించవలసిన ఉత్తరదాయిత్వంతో సంబంధం లేకుండా, స్టేట్‌మెంట్‌లో సూచించబడిన గడువు ఉన్న కనీస డబ్బు మొత్తం (మినిమమ్ అమౌంట్ డ్యూ) (ఎమ్ఎడి) మాత్రమే చెల్లింపు గడువుకు వచ్చిన తేదీన లేదా అంతకుముందే చెల్లించే అభిమతాన్ని కార్డ్ సభ్యుడు వ్యవహరించవచ్చును. గడువు ఉన్న డబ్బు మొత్తంలో ఎమ్ఎడి 5 % లేదా ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా తన విచక్షణ ప్రకారం నిర్ణయించబడిన డబ్బు ఏదైనా ఉంటుంది. వాయిదాల ద్వారా ఏదైనా డబ్బును తిరిగి చెల్లిస్తే, స్టేట్‌మెంట్ వ్యవధిలో గడువుకు వచ్చిన వాయిదా డబ్బు, గడువు ఉన్న కనీస డబ్బుకు కూడబడుతుంది. బకాయీ ఉన్న మొత్తం డబ్బు క్రెడిట్ లేదా క్యాష్ లిమిట్ కన్నా ఎక్కువగా ఉంటే, క్రెడిట్ లేదా క్యాష్ లిమిట్‌ను ఎంత డబ్బు ఎక్కువగా ఉందో అది కూడా ఎమ్ఎడికి కూడబడుతుంది.

గడువు ఉన్న కనీస డబ్బు లో మునుపటి స్టేట్‌మెంట్లలో చెల్లించని డబ్బు . ఏదైఆనా ఉంటే, అది కూడా కూడబడుతుంది. కేవలం ఎమ్ఎడి మాత్రమే చెల్లించిన సందర్భాలలో, లావాదేవీల తేదీ నుండి గడువుకు వచ్చిన మొత్తం డబ్బు యొక్క మిగిలిన మొత్తంపైన కూడా వడ్డీ ఛార్జి చేయబడుతుంది.

కార్డ్ సభ్యుడు కేవలం ఎమ్ఎడి మాత్రమే చెల్లించే అభిమతాన్ని ఉపయోగించుకుంటే, అది ఈ క్రింది ప్రత్యేక నియమనిబంధనలకు అదనంగా లోబడి ఉంటుంది –

(ఎ) స్టేట్‌మెంట్‌ను అందుకోగానే, ఈ తరువాతి మార్గాలలో దేనిద్వారానైనా కార్డ్ సభ్యుడు డబ్బులు చెల్లించవచ్చును, ఇన్ఫినిటి చెల్లింపు, చెక్ చెల్లింపు, డ్రాఫ్ట్ చెల్లింపు, నగదు చెల్లింపు, ఆటో డెబిట్ చెల్లింపు, ఆర్‌టిజిఎస్ చెల్లింపు, క్లిక్ టు పే పేమెంట్ లేదా ఎన్ఇఎఫ్‌టి చెల్లింపును, స్టేట్‌మెంట్‌లో సూచించబడిన గడువుకు వచ్చిన మొత్తం డబ్బును లేదా గడువు ఉన్న కనీస డబ్బును (ఎమ్ఎడి)ని ఐసిఐసిఐ బ్యాంక్‌కు చెల్లించవలసిన గడువు తేదీ లోపల చెల్లించవచ్చును.

(హెచ్)కార్డ్ ఉపయోగించి భరించిన ఛార్జీలన్నీ క్రింద తెలియజేసినట్లుగా సర్వీస్ ఛార్జీని కలిగి ఉంటాయి (పైన పేర్కొనబడిన క్లాజ్ (హెచ్) )

(సి) చెల్లింపు కనుక ఎమ్ఎడి కొరకు చేస్తే లేదా గడువు ఉన్న మొత్తం డబ్బు కన్నా తక్కువ డబ్బుకు ఉంటే, కొనుగోలు చేసిన తేదీ నుండి బకాయీ ఉన్న మొత్తం పై మరియు తదుపరి చేసిన కొత్త కొనుగోళ్ళపై , తదుపరి చెల్లింపు తేదీ వరకూ, వడ్డీ మరియుసర్వీసు ఛార్జీలు వర్తింపజేయబడతాయి. పైన నిర్ధారించబడిన ఛార్జీలకు అదనంగా, చెల్లింపు గడువు తేదీ నాటికి గడువుఉన్న కనీస డబ్బు (ఎమ్ఎడి) చెల్లించకపోతే, లేట్ పేమెట్ ఛార్జీలు వర్తింపజేయబడతాయి. ఎమ్ఎడి ఏదైనా లేదా దానిలో భాగం చెల్లించినట్లయితే, చెల్లించిన తేదీ తరువాత, కార్డ్ సభ్యుని నుండి డబ్బులు ఐసిఐసిఐ బ్యాంక్ అందుకుంటే, వడ్డీ కట్టడం ఆగిపోతుంది,

*ఐసిఐసిఐ బ్యాంక్ తన ఏకైక విచక్షణ ప్రకారం, ఏ సమయంలోనైనా, ముందస్తు నోటీసు లేకుండా, ఈ తరువాత రాబోయే క్లాజులలో వర్ణించినట్లుగా, ఎవరైనా కార్డ్ సభ్యునికి సంబంధించి, కేవలం ఎమ్ఎడిని మాత్రమే చెల్లించే అభిమతాన్ని విరమింపజేయవచ్చును. ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా వేరే విధంగా అంగీంకరించబడితే తప్ప, ఒక నిశ్చితమైన స్టేట్‌మెంట్‌లో నిర్దిష్టంగా సూచించబడిన మొత్తాలకు విరుద్ధంగా కార్డ్ సభ్యుని నుండి అందుకున్న చెల్లింపులు వేటినైనా ఈ తరువాతి వరుస క్రమంలో అక్టోబర్ 20, 2008 నుండి అలాంటి గడువుకు వచ్చిన డబ్బులకు విరుద్ధంగా సర్దుబాటు చేయబడతాయి

1. పన్నులు, ఫీజులు, వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు, వ్యవయాలు అన్నీ
2. క్రెడిట్ కార్డులపైన వ్యక్తిగత ఋణాలకు విరుద్ధంగా చెల్లింపు మరియు బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ సదుపాయం పైన చెల్లించవలసిన వాయిదాలు
3. రిటెయిల్ కొనుగోళ్ళ కొరకు వాయిదాల చెల్లింపు (రిటెయిల్ కొనుగోళ్ళకు విరుద్ధంగా చేసిన చెల్లింపు వాయిదాలలోనికి పరివర్తన చేయబడిన చోట)

4. నగదు విత్‌డ్రావల్స్ కు చెల్లింపు మరియు ఫోన్ సదుపాయంపై డ్రాఫ్ట్

5. కార్డ్ సభ్యుడు లభ్యం చేసుకున్న బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ సదుపాయం యొక్క ఇతర రకాలకు చెల్లింపు

6. రిటెయిల్ కొనుగోళ్ళకు చెల్లింపు

ఇక్కడ పైన ఉన్నదానికి దేనికి సంబంధం లేకుండా : (i) ఐసిఐసిఐ బ్యాంక్. తన విచక్షణ ప్రకారం , ఏవైనా ఉంటే, గడువు ఉన్న మొత్తాలకు విరుద్ధంగా అలాంటి చెల్లింపులను, ఐసిఐసిఐ బ్యాంక్ నుండి కార్డ్ సభ్యుని ద్వారా వాడుకున్న ఇతర సదుపాలకు సంబంధించి కార్డ్ సభ్యుడు చెల్లించవలసినది సంబంధిత డాక్యుమెంట్లలో నిర్దిష్టంగా తెలియజేయబడివి లేదా మరోవిధంగా సర్దుబాటు వరుస క్రమం ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా తన విచక్షణ ప్రకారం మార్చబడవచ్చును. అధిక మొత్తాలు, ఏవైనా ఉంటే, అలాంటి సర్దుబాటు తరువాత మిగిలినవి, ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా ఉత్పాదితం చేయబడే వెనువెంటనే వచ్చే తదుపరి స్టేట్‌మెంట్ / లు నిర్దిష్టంగా తెలియరచబడిన మొత్తాలకు విరుద్ధంగా సర్దుబాటు చేయబడతాయి. కార్డ్ ఖాతాకు ఐసిఐసిఐ బ్యాంక్ ఒక క్రెడిట్-లిమిట్‌ను కేటాయిస్తుంది, దీనిని ఎప్పుడూ అధిగమించకూడదు.

అయితే , బకాయీ ఉన్న మొత్తం డబ్బు క్రెడిట్ లిమిట్‌ని అధిగమిస్తే, అదనపు మొత్తంపై అదనపు ఛార్జి విధించబడుతుంది.

కార్డ్ సభ్యుడు తన సభ్యత్వం 12 నెలలు ముగిసిన తరువాత, క్రెడిట్ లిమిట్ మరియు / లేదా క్యాష్ లిమిట్‌ను(ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా అందజేయబడితే) సమీక్షించమని/ పెంచమని/ తగ్గించమని దరఖాస్తు చేసుకోవడానికి అర్హులవుతారు.

అలాంటి సమీక్ష తరువాత, క్రెడిట్ లిమిట్ మరియు / లేదా క్యాష్ లిమిట్ మార్పులు, ఏవైనా ఉంటే, ఐసిఐసిఐ బ్యాంక్ ఏకైక విచక్షణ ప్రకారం ఉంటాయి. కార్డుపైన కేటాయించబడిన క్రెడిట్ లిమిట్ మరియు / లేదా క్యాష్ లిమిట్ యొక్క సమీక్షకు ( పెంచడం లేదా తగ్గించడం) ఏ సమయంలోనైనా, తమ ఏకైక విచక్షణ ప్రకారం ఐసిఐసిఐ బ్యాంక్‌కు అర్హత ఉన్నది మరియు కేవలం క్రెడిట్ లిమిట్ మరియు / లేదా క్యాష్ లిమిట్ ఎక్కువ చేయడాన్ని, ఏవైనా ఉంటే, కార్డ్ సభ్యుని సమ్మతితో ఐసిఐసిఐ బ్యాంక్ అమలు చేస్తుంది.

గమనిక – గడువు ఉన్న డబ్బు మొత్తానికి చెల్లింపును చెల్లించవలసిన గడువు తేదీన లేదా ముందే ఐసిఐసిఐ బ్యాంక్ అందుకుంటే, సర్వీసు ఛార్జి ఏది విధించబడదు. అయితే, నగదు లావాదేవీలు మరియు డ్రాఫ్టలన్నీ లావాదేవీ తేదీ నుండి దానికి చెల్లింపు ఐసిఐసిఐ బ్యాంక్ అందుకునే తేదీ వరకూ అమలులో ఉన్న రేటు వద్ద సర్వీసు ఛార్జి విధించబడుతుంది.

(జె) క్రెడిట్ కార్డ్ చెల్లింపులను తన కార్డ్ ఖాతాకు క్రెడిట్ చేసి మరియు అంతే మొత్తాన్ని ఐసిఐసిఐ

బ్యాంక్‌తో సభ్యుడు ఏర్పరచుకున్న అలాంటి ఇతర ఖాతాను డెబిట్ చేసి చేయమని కార్డ్ సభ్యుడు ఇచ్చిన నిర్దేశాలు వేటినైనా అమలు చేసే హక్కు ఐసిఐసిఐ బ్యాంక్‌కు ఉన్నది, కాని దీనికి బద్ధులు కాదు. కార్డ్ ఖాతా పైన ఉన్న బకాయీ బ్యాలెన్స్ మొత్తం, బకాయీ ఉన్న కార్డ్ లావాదేవీలు వేటితోనైనా కలిపి, అమలు చేయబడ్డాయి, కాని ఇప్పటికి కార్డ్ ఖాతాకు ఛార్జి చేయబడనవి, వెనువెంటనే గడువుకు వస్తాయి మరియు ఐసిఐసిఐ బ్యాంక్‌కు కార్డ్ సభ్యుడు, అతని వారసులు, నామినీలు . చట్టబద్ధమైన దాయాదులు అతను మరణిస్తే (క్రెడిట్ షీల్డ్ ప్రయోజనాన్ని సర్దుబాటు చేసుకుని) లేదా దివాళాతీయడం లేదా వ్యాపారాన్ని మూసేయబడితే, వాటిని చెల్లించాల్సి ఉంటుంది. వివరాల కొరకు దయచేసి icicibank.com సందర్శించండి

(కె) కార్డ్‌సభ్యుడు స్పష్టంగా ఈ తరువాతి వాటిని అంగీకరిస్తున్నారు – గడువుకు వచ్చినప్పుడు డబ్బులు వేటినైనా లేదా అది గడువుకు వచ్చే తేదీకి ముందే గడువుగా ప్రకటించబడిన డబ్బులు చెల్లించడంలో విఫలమయితే లేదా కార్డ్ సభ్యుడు ఆస్వాదిస్తున్న ఏదైనా ఆర్థికపరమైన/ క్రెడిట్/ ఇతర సదుపాయాన్ని ఐసిఐసిఐ బ్యాంక్ తో ఒప్పందం క్రింద ఏదైనా డీఫాల్ట్ చేస్తే, అప్పుడు ఐసిఐసిఐ బ్యాంక్ తన ఏకైక విచక్షణ ప్రకారం, పక్షపాతం లేకుండా, ఈ నియమనిబంధనలలో మరియు/ లేదా వర్తించే చట్టాలలో అందుబాటులో ఉన్న తన హక్కులు మరియు పరిష్కారాలు అన్నిటిని లేదా వేటినైనా తో వ్యవహరిస్తుంది.

(ఎల్)ఇక్కడ సూచించబడిన ఐసిఐసిఐ బ్యాంక్ ఇతర హక్కులకు పక్షపాతం లేకుండా, చెల్లింపు చేయడంలో ఆలస్యం జరిగితే, క్రెడిట్ కార్డ్‌ను గౌరవించవద్దని మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్లకు నిర్దేశించి, క్రెడిట్ కార్డ్ ప్రయోజనాలను విరమించే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ అరక్షణ చేసుకుంది. ఐసిఐసిఐ బ్యాంక్ తమ ఏకైక విచక్షణ ప్రకారం, లేదా వారు నియమించిన ప్రతినిధులు /ఏజంట్లు , ఏ సమయంలోనైనా కార్డుపైన ఇంతకు మునుపు ఖర్చుపెట్టిన ఛార్జీలను చెల్లించే విషయంలో తనని అనుసరించవచ్చని కార్డ్ సభ్యుడు అంగీకరిస్తున్నారు.

కార్డ్ రెన్యూవల్ /రీప్లేస్‌మెంట్, డూప్లికేట్ స్టేట్‌మెంట్ /ఛార్జి స్లిప్, క్యాష్ అడ్వాన్స్‌కు లావాదేవీ ఫీజు, బయటి ఊరి చెక్కు కలెక్షన్ ఛార్జీలు, తిరిగి వచ్చిన చెల్లింపులకు జరిమానా ఫీజు, మరియు అలాంటి ఖర్చులు, న్యాయపరమైన చర్యను మొదలుపెట్టినట్లయితే, న్యాయపరమైన ఖర్చులు మరియు డిక్రీటల్ మొత్తం, వడ్డీతో సహా–వీటితోసహా సంబంధిత మరియు సహసంబంధంగా కలిగే విషయాలకు ఐసిఐసిఐ బ్యాంక్ భరించిన ఛార్జీలు అన్నిటిని, బాకీ డబ్బులను వసూలు చేయడానికి అయిన ఖర్చులు అన్నిటినీ (న్యాయపరమైన ఖర్చులతో సహా) చెల్లించడానికి కార్డ్ సభ్యుడు అంగీకరిస్తున్నారు. ఛార్జీల వివరాల కొరకు టారిఫ్ అనుబంధాన్ని తిలకించండి.

(ఎమ్) బకాయిా డబ్బులను కార్డుదారుడు / కార్డ్ సభ్యుడు వర్తించే గడువు తేదీలలో చెల్లించకపోతే, ఇక్కడి క్లాజులలో ఉదహరించబడిన ఐసిఐసిఐ బ్యాంక్ కలిగి ఉన్న పలు హక్కులు మరియు పరిష్కారాలకు అదనంగా, కార్డుదారుడు / కార్డ్ సభ్యుడి యజమానిని కార్డుదారుడు / కార్డ్ సభ్యుడుకి యజమాని చెల్లించవలసిన జీతం / భత్యాల నుండి తగ్గింపు / లు చేయమని మరియు కార్డుదారుడు / కార్డ్ సభ్యుడు బకాయి ఉన్న డబ్బులను , ఐసిఐసిఐ బ్యాంకు కార్డుదారుడు / కార్డ్ సభ్యుడు నుండి చెల్లించవలసినవి పూర్తిగా చెల్లించేదాకా ఐసిఐసిఐ బ్యాంక్‌కు చెల్లించమని, తిరుగులేని విధంగా సంప్రదించే హక్కును ఐసిఐసిఐ బ్యాంకు కలిగి ఉన్నది. కార్డుదారుడు / కార్డ్ సభ్యుడు యజమానికి ఐసిఐసిఐ బ్యాంక్ తెలియజేసే (మరియు నిర్దేశించే) తగ్గింపులు అలాంటి డబ్బులు మరియు అలాంటి పరిధి వరకూ ఉంటాయి. కార్డుదారుడు / కార్డ్ సభ్యుడు అలాంటి తగ్గింపులకు ఎలాంటి ఆక్షేపణలు ఉండవు లేదా చేయరు / కల్పించరు. కార్డుదారుడు / కార్డ్ సభ్యుడు మరియు లేదా కార్డుదారుడు / కార్డ్ సభ్యుడు యజమానిని అజమాయిషీ చేసే చట్టం ఏది లేదా ఒప్పందం ఏది, అలాంటి తగ్గింపు చేయమని మరియు కార్డుదారుడు / కార్డ్ సభ్యుడు యజమాని ద్వారా ఐసిఐసిఐ బ్యాంక్ కు చెల్లించమని అడిగే ఐసిఐసిఐ బ్యాంక్ హక్కును ఏవిధంగానూ నివారించలేదు లేదా ప్రతిఘటించలేదు.

VIII. నగదు విత్‌డ్రావల్

ఐసిఐసిఐ బ్యాంక్ బ్రాంచీలు/ ఎంపిక చేయబడిన ఐసిఐసిఐ బ్యాంక్ ప్రదేశాల వద్ద ఉన్న ఆటోమేటెడ్ టెల్లర్ మిషీన్లు (ఎటిఎమ్‌లు) వద్ద లేదా స్థిరమైన సమయాలలో ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ణయించినట్లుగా మరియు సమయానుకూలంగా కార్డ్ సభ్యుడికి ఐసిఐసిఐ బ్యాంక్ నిర్దిష్టంగా తెలియజేసినట్లుగా కరెస్పాండెంట్ బ్యాంక్‌లు/ ఇతర ప్రదేశాలలో వద్ద, అత్యవసరంగా నగదును తీసుకోవడానికి కార్డును కార్డ్ సభ్యుడు ఉపయోగించుకోవచ్చును. ఏ సమయంలోనైనా ఈ సదుపాయం క్రింద తీసుకోగల మొత్తం డబ్బు ప్రతి కార్డ్ సభ్యుని కొరకు ఐసిఐసిఐ బ్యాంక్ నిర్దిష్టంగా తెలియజేసిన లభ్యమయ్యే నగదు పరిమితిని అధిగమించకూడదు.

ఎటిఎమ్ ఉత్పాదితం చేసిన లావాదేవి రికార్డును తనతో కార్డ్ సభ్యుడు అట్టిపెట్టుకోవలసిన అవసరం ఉన్నది. అన్ని ఛార్జీల పైన లావాదేవీ ఫీజు విధించబడుతుంది మరియు ఆపై పంపబడే స్టేట్‌మెంటులో కార్డ్ సభ్యునికి బిల్ చేయబడుతుంది. దీనికి అదనంగా, నగదు విత్‌డ్రావల్స్ అన్నిటిపైన సర్వీస్ ఛార్జి విధించబడుతుంది, డబ్బు తీసుకున్న తేదీ నుండి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా చెల్లింపు అందుకనే తేదీ వరకూ సగటు రోజువారీ బకాయి ఉన్న బ్యాలెన్స్ పద్ధతిలో సర్వీస్ ఛార్జి లెక్కించబడుతుంది. ఈ సర్వీల్ ఛార్జి కార్డ్ ఖాతాకు డెబిట్ చేయబడుతుంది. పైన పేర్కొనబడిన లావాదేవీ ఫీజు మరియు సర్వీసు ఛార్జీలు తిరిగి ఇవ్వబడేవి కావు. ఎంపిక చేయబడిన కార్డ్ పైన క్యాష్ లిమిట్, ఐసిఐసిఐ బ్యాంక్ నిర్దిష్టంగా

తెలియజేసినట్లుగా, కార్డు జారీచేసిన తేదీ నుండి మొదటి నూట ఎనభై రోజులకు ఏది ఉండదు. మొదటి 180 రోజుల వ్యవధి ముగిసిన తరువాత, క్యాష్ లిమిట్, కార్డ్ సభ్యునికి, ఐసిఐసిఐ బ్యాంక్ తన ఏకైక విచక్షణ ప్రకారం మరియు సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా తెలియపరచినట్లుగా లభ్యం చేయబడుతుంది.

IX. డ్రాఫ్ట్ ఆన్ ఫోన్

కార్డ్ ఖాతా పైన డ్రాఫ్టులు జారీ చేయమని అభ్యర్థనను ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటర్ ద్వారా టెలిఫోనులో చేయవచ్చును. లభ్యమయ్యే క్యాష్ లిమిట్ ను అధిగమించకుండా ఉన్న మొత్తానికే డ్రాఫ్టులు అన్నీ జారీచేయబడతాయి మరియు అన్ని డ్రాఫ్టుల పైన లావాదేవీ ఫీజు విధించబడుతుంది మరియు స్టేట్‌మెంట్‌లో కార్డ్ సభ్యునికి బిల్ చేయబడుతుంది. లావాదేవీ ఫీజుకు అదనంగా, డ్రాఫ్టులన్నిటికి సర్వీస్ ఛార్జి కూడా విధించబడుతుంది మరియు ఈ ఛార్జీలు డ్రాఫ్ట్ జారీచేసిన తేదీ నుండి ఐసిఐసిఐ బ్యాంక్ కు కార్డ్ సభ్యుడు తిరిగి డబ్బులు చెల్లించే తేదీవరకూ విధించబడతాయి. ఐసిఐసిఐ బ్యాంక్ వద్ద అమలులో ఉన్న రేటు వద్ద కార్డ్ ఖాతాకు సర్వీస్ ఛార్జి డెబిట్ చేయబడుతుంది.

పైన పేర్కొనబడిన లావాదేవీ ఫీజు మరియు సర్వీస్ ఛార్జీలు తిరిగి వాపసు చేయబడవు. ముందస్తు నోటీసు లేకుండా మరియు కార్డ్ సభ్యునికి ఉత్తరదాయిత్వం లేకండా ఏ సమయంలోనైనా ఈ సదుపాయాన్ని ఆపివేసే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ అరక్షణ చేసుకున్నది. ఒకసారి జారీచేయబడిన డ్రాఫ్ట్ ఐసిఐసిఐ బ్యాంకు రికార్డులలో చివరిసారిగా నమోదు చేయబడిన కార్డ్ సభ్యుని తపాలా చిరునామాకు పోస్ట్‌లో/ కొరియర్ ద్వారా పంపబడుతుంది. ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా అభ్యర్థనను అందుకున్న తేదీ నుండి ఈ పని 4 దినాలలోపల డ్రాఫ్ట్‌ని పంపిణీ చేసేందుకు ప్రతి ప్రయత్నం చేయబడుతుంది, కాని ఈ విషయంలో హామీ ఏది ఇవ్వబడలేదు.

డ్రాఫ్టులు పంపిణీ చేయబడకపోవడం లేదా పంపిణీలో ఆలస్యం అవడం లేదా డ్రాఫ్టులు అందుకోపోవడానికి ఐసిఐసిఐ బ్యాంక్ బాధ్యత వహించదు. ఒక డ్రాఫ్ట్ పోయినా లేదా రద్దుచేయవలసి వచ్చినా, వెనువెంటనే ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటరుకు తెలియజేయవలసి ఉంటుంది. ఐసిఐసిఐ బ్యాంక్ కేవలం డ్రాఫ్ట్ అసలు మొత్తాన్ని కార్డ్ ఖాతాకు క్రెడిట్ ద్వారా, కార్డ్ సభ్యుని నుండి పూర్తిగా పూరించబడిన ఇన్డెమ్నిటిని అందుకున్న తరువాత (ఐసిఐసిఐ బ్యాంక్‌కు అంగీకరించబడగల పత్రంలో)వాపసు చేయబడుతుంది. రద్దుచేయవలసిన డ్రాఫ్టుల విషయంలో, డ్రాఫ్టులను తిరిగి ఇవ్వాలి మరియు రద్దు చేసినందుకు ఛార్జి విధించబడుతుంది. ఒక డ్రాఫ్ట్ దొంగిలించబడినా/ పోగొట్టుకున్నా, పాతదాని బదులు కొత్తది ఇవ్వడానికి లేదా పరిహారం ఇవ్వడానికి ఐసిఐసిఐ బ్యాంక్ బాధ్యత వహించదు.

X.బీమా ప్రయోజనం

బీమా కంపెనీతో ఒడంబడిక ప్రకారం ఒక టై-అప్ ద్వారా సమయసమయానికి పలు బీమా ప్రయోజనాలను కార్డ్ సభ్యునికి ఐసిఐసిఐ బ్యాంక్ అందజూపవచ్చును. క్లెయిములు అన్నిటి విషయంలో, క్లెయిము పరిష్కారానికి బీమా కంపెనీనే ఉత్తరదాయిత్వం వహిస్తుంది , పరిహారం, పరిహారాన్ని సేకరించడానికి, క్లెయిములను ప్రాసెస్ చేయడానికి లేదా మరే ఇతర కారణానికి కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్‌ను బాధ్యులను చేయరు.

క్రింది పేరాలో తెలియపరచబడిన నిబంధనలకు లోబడి, ఆమోదించబడిన చెల్లించవలసిన డబ్బులను కార్డ్ సభ్యుని నామినీకి, ఎవరి పేరు మరియు సంతకం సాక్షి చూసినవి, కార్డ్ సభ్యుడు బీమా కంపెనీకి నేరుగా లేదా ఐసిఐసిఐ బ్యాంక్ జ్వారా పంపబడిన బీమా నామినేషన్ పత్రంలో కనిపించే వ్యక్తికి, విడుదల చేయడంతో బీమా కంపెనీ తమ ఉత్తరదాయిత్వాలు అన్నిటి నుండి విముక్తులవుతారు.

నామినేషన్‌లో ఏదైనా మార్పు ఉంటే దానిని ఐసిఐసిఐ బ్యాంక్‌కు కార్డ్ సభ్యుని ద్వారా లిఖితపూర్వకంగా తెలియజేయబడాలి. అలా అందజేయబడే బీమా ప్రయోజనాలు కార్డ్ సభ్యునికి అతను ఐసిఐసిఐ బ్యాంక్ కార్డ్ సభ్యునిగా కొనసాగినంతకాలం మాత్రమేనని మరియు అతని కార్డ్ ఖాతా చక్కగా ఉన్నదని మరియు క్రమబద్ధంగా ఉన్నదని మరియు డీఫాల్ట్ జరిగిన సంఘటన ఏది లేదు అని తదుపరి కార్డ్ సభ్యుడు ఒప్పుకుంటున్నారు.

కార్డ్ సభ్యుని ద్వారా కార్డ్ పైన ఉన్న బకాయీ ఉన్న లయబిలిటీలన్నిటిని సంతృప్తికరంగా డిస్‌ఛార్జ్ చేయబడేంతవరకూ ఐసిఐసిఐ బ్యాంక్ నిర్దేశంతో బీమా క్లెయిమ్ డబ్బులన్నిటిని బీమా కంపెనీ ఎస్కోలో ఉంచవచ్చని, కార్డ్ సభ్యుడు తదుపరి అంగీకరిస్తున్నారు. ఏదైనా కారణం చేత, కార్డ్ సదుపాయం ఒకవేళ రద్దుచేయబడినట్లయితే, అలాంటి బీమా ప్రయోజనాలన్నీ ఆటోమేటిక్‌గా మరియు ఇప్సో ఫాక్టోగా సభ్యత్వం ఆగిపోయిన అలాంటి తేదీ నుండి లభ్యం అవడం ఆగిపోతుంది. ఐసిఐసిఐ బ్యాంక్ ఏ సమయంలోనైనా (దానికి ఎలాంటి ముందస్తుపు నోటీసు లేకుండా తన ఏకైక విచక్షణ ప్రకారం) ఈ బీమా ప్రయోజనాలను పరివర్తన చేయవచ్చును, సస్పెండ్ చేయవచ్చును, విరమించుకోవచ్చును లేదా రద్దు చేయవచ్చును, మరియు ఈ ప్రయోజనాలను కొనసాగించాలని నిబద్ధతతో కూడిన బాధ్యత ఐసిఐసిఐ బ్యాంక్‌కు ఏది ఉండదు.

XI.పోగొట్టుకున్న, దొంగిలించబడ్డ లేదా దురపుయోగం చేయబడిన క్రెడిట్ కార్డులు

కార్డు కనుక పోయినా లేదా దొంగిలించబడ్డా, దాని గురించి వెనువెంటనే ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్‌కు తెలియజేయాలి. అయితే, దొంగిలించబడడం వల్ల కార్డు పోతే, స్థానిక పోలీసు స్టేషనులో కార్డ్ సభ్యుడు తప్పకుండా రిపోర్టును ఫైలు చేయాలి మరియు ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా అభ్యర్థించబడిన మీదట, దాని ఒక కాపీని సమర్పించగలిగి ఉండాలి. తగినంతగా తనిఖీ చేసిన తరువాత, ఐసిఐసిఐ బ్యాంక్ కార్డ్ ఖాతాను

సస్పెండ్ చేస్తుంది మరియు దానికి సంబంధించిన సదుపాయాలన్నిటిని రద్దు చేస్తుంది మరియు కార్డ్ సభ్యునికి కలిగిన అసౌకర్యానికి దేనికి బాధ్యత వహించదు.

ఒక సారి కార్డు పోయినదని, దొంగిలించబడినదని లేదా దెబ్బతిన్నదని రిపోర్టుచేస్తే, తదుపరి కనుగొనబడినా కార్డును మరలా ఉపయోగించకూడదనే వాస్తవాన్ని కార్డ్ సభ్యుడు తెలుసుకోవాలి. ఒక సారి కార్డు పోయినదని, దొంగిలించబడినదని లేదా దెబ్బతిన్నదని రిపోర్టుచేస్తే, తదుపరి కనుగొనబడినా లేదా దెబ్బతిని స్థిలో ఉన్నా కార్డును మరలా ఉపయోగించనని కార్డ్ సభ్యుడు ప్రకటిస్తున్నారు. అలాంటి సందర్భాలలో, కార్డ్ సభ్యుడు తక్షణమే కార్డును 4 ముక్కలుగా కత్తిరించి , దానిని రద్దు చేయడానికి ఐసిఐసిఐ బ్యాంక్‌కు తిరిగి ఇవ్వాలి. కార్డు భద్రతకు కార్డ్ సభ్యుడు బాధ్యత వహించాలి మరియు కార్డు దురుపయోగం కాకుండా నిర్ధారించుకోవడానికి అన్ని రకాల చర్యలను తీసుకోవాలి. కార్డును పోగొట్టుకోవడం/ దొంగిలించబడడం/ ధ్వంసం చేయబడితే పైన పేర్కొనబడిన చర్యలను తీసుకోవడంలో కార్డ్ సభ్యుడు విఫలమయ్యారని ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ణయిస్తే, మరియు తీసుకున్న చర్యలు ప్రశ్నార్థకం అయితే, పోయిన, దొంగిలించబడిన లేదా దెబ్బతిన్న కార్డు పైన ఆర్థిక లయబిలిటీ కార్డ్ సభ్యునిపైన ఉంటుంది మరియు కార్డ్ ఖాతాను రద్దు చేయడానికి కూడా దారితీయవచ్చును.

కార్డు పోగొట్టుకోవడం /దొంగిలించబడడం/ దెబ్బతిన్నదని రిపోర్టు చేసిన తరువాత మరియు ఐసిఐసిఐ బ్యాంక్ కార్డ్ ఖాతాను సస్పెండ్ చేసిన తరువాత కార్డుపైన చేయబడిన అనధీకృత లావాదేవీలకు వేటికైనా కార్డ్ సభ్యునికి ఎలాంటి లయబిలిటి జతచేయబడదు. కార్డు పోగొట్టుకోవడం /దొంగిలించబడడం/ దెబ్బతిన్నదని రిపోర్టు చేసిన తరువాత కార్డుపై చేయబడిన లావాదేవీలు దేనికైనా ల.బిలిటి బ్యాంక్ పైన పడుతుంది. అయితే, రిపోర్టు చేసిన సమయం మరియు లేదా కార్డుపై చేసిన లావాదేవీల విషయంలో వివాదం ఏదైనా తలెతితతే, కార్డు పోగొట్టుకోవడం /దొంగిలించబడడం/ దెబ్బతిన్నదని రిపోర్టు చేసిన తరువాత , వివాదం ఉన్న లావాదేవి సమయం మరియు లేదా అధీకృతాన్ని నిశ్చయించుకునే హక్కు ఐసిఐసిఐ బ్యాంక్ అరక్షణ చేసుకున్నది.

కార్డ్ సభ్యుని హితాన్ని సంరక్షించడానికి వీలుగా రాజీపడే అపాయం ఉన్నదని అనుమానించిన మీదట మరియు కార్డ్ ఖాతాపై ఏవిధంగానైనా దురుపయోగం కలుగకుండా చూడడానికి క్రెడిట్ కార్డును బ్లాక్ చేసే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ అరక్షణ చేసుకున్నది. బ్లాక్ చేయబడిన కార్డును లావాదేవీ దేనికైనా కార్డ్ సభ్యుడు ఉపయోగించలేరు మరియు రీప్లేస్‌మెంట్ కార్డును 7 (ఏడు) పని దినాల లోపల అందుకుంటారు. సంభావ్యమున్న మోసానికి సంబంధించిన అపాయం గురించి ఐసిఐసిఐ బ్యాంక్ తెలియజేసిన తరువాత కూడా కార్డ్ సభ్యుడు కార్డును అన్‌బ్లాక్ చేయమని ఇప్పటికీ అభ్యర్థిస్తే, ఆపైన కార్డును మోసపూరితంగా వాడితే లేదా మరోవిధంగా చేస్తే, రిపోర్టు చేయబడిన మోసపూరిత లావాదేవీలు వేటికైనా ఏ విధంగానూ ఐసిఐసిఐ బ్యాంక్ ఉత్తరదాయిత్వం వహించదు లేదా బాధ్యత

వహించదు.

XII. లయబిలిటీ మినహాయింపు

ఐసిఐసిఐ బ్యాంక్‌కు అందుబాటులో ఉండే పరిష్కారాలు మరియు ఈ నిబంధనలతో పక్షపాతం లేకుండా, ఈ క్రింది వాటి కారణంగా ఏదైనా నేరుగా లేదా పరోక్షంగా తలెత్తిన నష్టం లేదా హానికి సంబంధించి కార్డ్ సభ్యునికి ఐసిఐసిఐ బ్యాంక్ ఎలాంటి లయబలిటీని కలిగి ఉండదు.

ఎ) సరఫరా చేసిన వస్తువులు లేదా సర్వీసులు లో ఏదైనా లోపం

బి) ఎవరైనా వ్యక్తి మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ కార్డును గౌరవించడం లేదా అంగీకరంచడానికి నిరాకరించడం

సి) కంప్యూటర్ టెర్మినల్ ఏదైనా సక్రమంగా పనిచేయకపోవడం

డి) కార్డ్ సభ్యుడు కాకుండా వేరే వ్యక్తి ఎవరిచేతనైనా లావాదేవి నిర్దేశాన్ని ఇవ్వడం

ఇ) కార్డ్ సభ్యుడు కార్డును, ఐసిఐసిఐ బ్యాంక్ లేదా వారి ప్రతినిధులకు కాకుండా వేరేవారికి అందజేయడం

ఎఫ్) కార్డు పైన సూచించబడిన ముగింపు తేది కన్నా ముందే కార్డ్‌ను సరెండర్ చేయమని డిమేండు చేయడం మరియు తీసుకునే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ అమలుపరచడం

జి) కార్డ్ మరియు కార్డ్ ఖాతా దేనినైనా రద్దు చేసే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ అమలుపరచడం

హెచ్) కార్డ్ సభ్యుని క్రెడిట్ గుణగణాలు మరియు పరువుకు ఏదైనా హాని కలగడం, కార్డును కలిగి ఉన్న కారణంగా జరిగిందని నిందవేస్తే మరియు / లేదా దానిని తిరిగి ఇవ్వడానికి అభ్యర్థన ఏదైనా చేస్తే లేదా ఏదైనా మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ / మెయిల్ ఆర్డర్ ఎస్టాబ్లిష్‌మెంట్ కార్డును గౌరవించడానికి లేదా అంగీకరించడానికి నిరాకరించడం

(ఐ) ఐసిఐసిఐ బ్యాంక్ వెల్లడించిన వివరాలు వేటిలోనైనా తప్పుడు- వక్తవ్యం(స్టేట్‌మెంట్), అసత్యకథనం, తప్పు లేదా వదిలివేయడం

ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా ఐసిఐసిఐ బ్యాంక్ తరపున ఎవరైనా వ్యక్తి దారా కార్డ్ సభ్యుని నుండి డిమేండ్ లేదా బకాయీ ఉన్న డబ్బులు పరిష్కారానికి క్లెయిము చేయబడితే, కార్డ్ సభ్యుడు అలాంటి డిమేండును లేదా క్లెయిమును అంగీకరించడం, అపఖ్యాతి చర్య లేదా పక్షపాత చర్యగా పరిగణించబడదు లేదా కార్డ్ సభ్యుని లక్షణాలను ఏ విధంగానూ ప్రతిబింబించదు.

క్రెడిట్ కార్డ్ సదుపాయం కొరకు దరఖాస్తు చేసుకున్న సమయంలో కార్డుదారుడు అందజేసిన మొబైల్

ఫోన్ లేదా ఇ-మెయిలు పైన అలర్ట్స్‌ను అందుకునే సదుపాయాన్ని అందజేయడం , ఐసిఐసిఐ బ్యాంక్ నియమించిన సర్వీసు ప్రొవైడర్లు లేదా మరో విధంగా అందజేయబడే మౌలిక సదుపాయాలు , కనెక్టివిటి మరియు సర్వీసులుపై ఆధారపడి ఉంటుందని కార్డుదారుడు అంగీకరిస్తున్నారు. ఐసిఐసిఐ బ్యాంక్ పంపే అలర్ట్స్ యొక్క సమయాలు, ఖచ్చితత్వం మరియు చదివేలా ఉండడం, ఐసిఐసిఐ బ్యాంక్ నియమించిన ఇతర సర్వీసు ప్రొవైడర్లు లేదా మరో విధంగా ప్రభావితం చేసే అంశాలపైన ఆధారపడి ఉంటుంది. అలర్ట్స్‌ను కార్డుదారునికి డెలివరి చేయకపోవడం లేదా ఆలస్యంగా డెలివరీ చేయడం, అలర్ట్స్ ప్రసారం చేయడంలో , తప్పులు, పోవడం లేదా వక్రత ఉంటే వాటికి ఐసిఐసిఐ బ్యాంక్ బాధ్యత వహించదు.

XIII. బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ ఫెసిలిటి

"ఫెసిలిటి" అంటే అర్థం, ఐసిఐసిఐ బ్యాంక్ ఏకైక విచక్షణ ప్రకారం, కార్డ్ సభ్యుని ఇతర బ్యాంకుల క్రెడిట్ కార్డుల బకాయీ ఉన్న అలాంటి డబ్బులను ఐసిఐసిఐ బ్యాంక్ అందజేసిన/ అందజేయడానికి అంగీకరించిన కార్డ్ సభ్యుని కార్డుకు , అందుబాటులో ఉన్న క్రెడిట్ లిమిట్‌ను అధిగమించకుండా ట్రాన్స్‌ఫర్ (బదిలీ ) చేయడం. "ఈజి బిటి" అంటే అర్థం, ఫెసిలిటీని తిరిగి చెల్లించే విధానాన్ని ఈక్వేటెడ్ మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్ల లోనికి కార్డ్ సభ్యుడు మార్చుకునే సదుపాయం

"ఇఎమ్ఐ" లేదా "ఈక్వేటెడ్ మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్" అంటే అర్థం ఫెసిలిటీకి సంబంధించి ఐసిఐసిఐ బ్యాంక్‌కు కార్డ్ సభ్యుని ద్వారా చెల్లించవలసిన డబ్బులు, ఇందులో ఫెసిలిటి యొక్క అసలు మరియు దానిపై వడ్డీ కూడి ఉంటాయి.

"ఇంటరెస్ట్ ఫ్రీ బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్" అంటే అర్థం, ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా నిర్దిష్టంగా తెలియపరచబడిన స్థిరమైన వ్యవధికి 0% వడ్డీ రేటులో కార్డ్ సభ్యుడు ఫెసిలిటీని లభ్యం చేసుకోవడం

"ఎల్‌టిబిటి" (లైఫ్ -టైమ్ బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్) అంటే అర్థం, ఫెసిలిటీని లభ్యం చేసుకుంటున్న సమయంలో ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా నిర్దిష్టంగా తెలియపరచబడిన రేటు వద్ద నిర్దిష్టంగా లేని సమయానికి కార్డ్ సభ్యుడు ఫెసిలిటని లభ్యం చేసుకోవడం

ఫెసిలిటీస్ ఉపయోగించుకోవడం:

ఫెసిలిటీ క్రింద , ఐసిఐసిఐ బ్యాంక్ ఏకైక విచక్షణ ప్రకారం, ఇతర బ్యాంకులు/ ఎంటైటీల ద్వారా జారీచేయబడిన క్రెడిట్ కార్డులపైన ఉన్న బకాయీ బ్యాలెన్సులను మొత్తంగా లేదా పాక్షికంగా ట్రాన్స్‌ఫర్ చేసుకోవడానికి కార్డ్ సభ్యుడిని అనుమతిస్తుంది. ఐసిఐసిఐ బ్యాంక్‌తో చివరిసారిగా రిజిష్టరు చేయబడిన కార్డ్ సభ్యుని తపాలా చిరునామాకు, క్రెడిట్ కార్డ్‌ను జారీ చేసిన ఇతర బ్యాంక్/ ఎంటైటీకి అనుకూలంగా

ఉన్న డిమేండ్ డ్రాఫ్ట్ ద్వారా అలాంటి ఇతర బ్యాంక్/ ఎంటైటీకి ఆమోదించబడిన ఫెసిలిటీ డబ్బు కార్డ్ సభ్యుని కార్డ్ ఖాతాకు క్రెడిట్ చేయబడుతుంది.

ఐసిఐసిఐ బ్యాంక్ ప్రదానం చేసిన/ ప్రదానం చేయడానికి అంగీకరించిన ఫెసిలిటీ తరువాత అతని ఇతర క్రెడిట్ కార్డుకు సంబంధించి కార్డ్ సభ్యుడు ఖర్చు పెట్టిన మరే ఇతర బకాయీ చెల్లింపులు లేదా సర్వీసు ఛార్జీలకు ఐసిఐసిఐ బ్యాంక్ బాధ్యవహించదు. క్రెడిట్ కార్డ్‌ను జారీచేసిన ఇతర బ్యాంక్/ ఎంటైటి బదిలీ చేయబడిన ఫెసిలిటీ డబ్బును అందుకునేంత వరకూ జారీచేసిన ఇతర బ్యాంక్ /ఎంటైటి కు చెల్లింపులు చేయడానికి కార్డ్ సభ్యుడు బాధ్యత వహించడం కొనసాగుతుంది.

అదనంగా, ఇతర క్రెడిట్ కార్డ్‌ను జారీచేసిన ఇతర బ్యాంక్ /ఎంటైటి తో ఉన్న అతని కార్డ్ ఖాతా క్రెడిట్ చేయబడినదని భావి స్టేట్‌మెంట్‌లో కన్ఫర్మేషన్‌ని కూడా కార్డ్ సభ్యుడు అందుకుంటారు. ప్రైమరి కార్డ్ సభ్యుడు అలాగే సప్లిమెంటరీ కార్డ్ సభ్యునికి ఫెసిలిటీ లభ్యమవుతుంది, అయితే అందుబాటులో ఉన్న క్యాష్ లిమిట్ మరియు/ లేదా క్రెడిట్ లిమిట్‌కు లోబడి మరియు ఫెసిలిటీని అభ్యర్థిస్తున్న కార్డ్ సభ్యునికి అందజేయబడుతుంది.

కార్డ్ పైన ఉన్న క్యాష్ లిమిట్ మరియు/ లేదా క్రెడిట్ లిమిట్ కార్డ్ సభ్యునికి ప్రదానం చేయబ డిన డబ్బు వరకూ బ్లాక్ చేయబడుతుంది. ఫెసిలిటీ పైన తిరిగి ఇవ్వబడని ప్రాసెసింగ్ ఫీజును కార్డ్ సభ్యునికి ఐసిఐసిఐ బ్యాంక్ నిర్దిష్టంగా తెలియజేసిన శాతం వరకూ టారిఫ్ అనుబంధంలో నిర్దిష్టంగా తెలియజెప్పినట్లుగా కార్డ్ సభ్యుడు చెల్లించవలసి ఉంటుంది. ఐసిఐసిఐ బ్యాంక్ ప్రస్తుతం అమలులో ఉన్న రేట్లలో ప్రాసెసింగ్ ఫీజు మరియు వడ్డీ మొత్తంపై జిఎస్‌టి వర్తిస్తుంది. అలాంటి డబ్బు మొత్తం ఆనెల స్టేట్‌మెంట్‌లో సూచించబడుతుంది. కార్డ్ సభ్యుని ద్వారా ఐసిఐసిఐ బ్యాంక్‌కు ఫెసిలిటీ కొరకు దరఖాస్తు చేసిన మీదట, ఫెసిలిటీని అందుకుంటున్న ఇతర బ్యాంక్ క్రెడిట్ కార్డ్ పైన రూ. పది (10) కి డమ్మీ అధీకృతాన్ని ఐసిఐసిఐ బ్యాంక్ నిర్వహిస్తుంది. అధీకృతం కనుక విజయవంతమయితే, ఐసిఐసిఐ బ్యాంక్ ఏకైక విచక్షణ ప్రకారం ఇతర నియమనిబంధనలకు లోబడి బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ లావాదేవి ప్రాసెస్ చేయబడుతుంది.

రీపేమెంట్ (తిరిగి చెల్లింపు)

ఒకవేళ ఫెసిలిటీ కనుక ఈజి బిటి అయినట్లయితే, ఫెసిలిటి మరియు దానిపై వడ్డీని కార్డ్ సభ్యుడు ఇఎమ్ఐలలో చెల్లించాలి. ఫెసిలిటీని అందజాపిన సమయంలో కార్డ్ సభ్యునికి ఐసిఐసిఐ బ్యాంక్ సూచించిన రేటులో మరియు ఆ తరువాత కార్డ్ సభ్యునికి తెలియజేసినట్లుగా రేటులో వడ్డీ ఉంటుంది. కార్డ్ సభ్యుని నుండి ఈజి బిటి అభ్యర్థన చేసిన సమయం నుండి వడ్డీ లెక్కింపు ప్రారంభమవుతుంది. ఇఎమ్ఐల మొత్తం , ఫెసిలిటీ యొక్క ఇతర వివరాలతో పాటుగా (వడ్డీ రేటుతో సహా) కార్డ్ సభ్యునికి అతని/ ఆమె తపాలా చిరునామాకు తెలియజేయబడుతుంది.

ఒక నెలకు గడువుకు వచ్చిన ఇఎమ్ఐ మొత్తం, తదుపరి ఆ నెల స్టేట్‌మంట్‌లో సూచించబడుతుంది. స్టేట్‌మెంట్ ద్వారా కార్డ్ సభ్యునికి తెలియజేయబడినట్లుగా ఆ నెల గడువుకు వచ్చిన ఇఎమ్ఐ మొత్తానికి నెలవారీ ప్రాతిపదికన కార్డ్ సభ్యుని కార్డ్ ఖాతాకు డెబిట్ చేయడానికి కార్డ్ సభ్యుని ద్వారా ఐసిఐసిఐ బ్యాంక్ అధీకృతం చేయబడినది మరియు దానికి హక్కు ఉన్నది. కార్డ్ సభ్యుని ద్వారా రీపేమెంట్ చేసిన మీదట, కార్డ్ సభ్యుని దారా రీపే చేయబడిన ఇఎమ్ఐ మొత్తం పరిధి వరకూ క్యాష్ లిమిట్/ క్రెడిట్ లిమిట్ పునరుద్ధరించబడతాయి.

స్టేట్‌మెంట్‌లో సూచించబడినట్లుగా చెల్లింపు గడువు తేదీన ఆ నెలకు ఇఎమ్ఐ మొత్తం డబ్బును కార్డ్ సభ్యుడు చెల్లించవలసిన అవసరం ఉన్నది మరియు తదుపరి స్టేట్‌మెంట్‌కు దానిని ఫార్వర్డ్ చేయడానికి/ చేర్చడానికి అనుమతించబడదు. నిర్దిష్టంగా ఉన్న చెల్లింపు గడువు తేదీ లోపల చెల్లింపు చేయబడకపోతే, అది కార్డ్ సభ్యుని ద్వారా డీఫాల్ట్‌గా పరిగణించబడుతుంది మరియు ఆ మొత్తాన్ని ఫెసిలిటీ పైన విధించే వడ్డీతో కలిపి మరియు టారిఫ్ అనుబంధంలో నిర్దిష్టంగా తెలియజేయబడిననట్లుగా లేట్ పేమెంట్ ఛార్జీలతో కలిపి కార్డ్ సభ్యునికి చెల్లించవలసిన బాధ్యత కలుగుతుంది.

ఈజి బీటి కాకుండా మిగిలిన సందర్భాలలో ఫెసిలిటి మొత్తం డబ్బు బకాయీ ఉన్న మొత్తం డబ్బులో మరియు / లేదా గడువుకు వచ్చిన ఇఎమ్ఐలో భాగం అవుతుంది మరియు క్లాజ్ VI మరియు

XXXIV లో తెలియపరచినట్లుగా వరుసగా తిరిగి చెల్లించాలి.

ఒక వేళ కార్డ్ సభ్యుడు ఇంటరెస్ట్ ఫ్రీ బ్యాలెన్స్ ట్రాన్స్ఫర్‌ని ఎంచుకుంటే, నిర్దిష్ట వ్యవధికి కేవలం అసలు యొక్క బ్యాలెన్స్ మొత్తం మాత్రమే ఇంటరెస్ట్-ఫ్రీ అవుతుంది. ఫెసిలిటీని అందుకున్న తరువాత బకాయి ఉన్న మొత్తం డబ్బులో కొంత భాగం మాత్రమే కార్డ్ సభ్యుడు చెల్లించినట్లయితే, కార్డ్ సభ్యుడు చెల్లించిన డబ్బు సర్దుబాటు చేయబడుతుంది మరియు పైన క్లాజ్ VI (I) లో తెలియపరచిన నియనిబంధనల ప్రకారం వడ్డీ మరియు సర్వీస్ ఛార్జీలు విధించబడతాయి.

ఒతవేళ కార్డ్ సభ్యుడు ఎల్‌టిబిటిని ఎంచుకుంటే, ఐసిఐసిఐ బ్యాంక్ నిర్దిష్టంగా తెలియజేయబడిన రేటు, ట్రాన్స్ఫర్ చేయబడిన అసలు యొక్క బ్యాలెన్స్ డబ్బుకు మాత్రమే వర్తిస్తుంది. ఫెసిలిటీని అందుకున్న తరువాత బకాయి ఉన్న మొత్తం డబ్బులో కొంత భాగం మాత్రమే కార్డ్ సభ్యుడు చెల్లించినట్లయితే, కార్డ్ సభ్యుడు చెల్లించిన డబ్బు సర్దుబాటు చేయబడుతుంది మరియు పైన క్లాజ్ VI (I) (సి) లో తెలియపరచిన నియనిబంధనల ప్రకారం వడ్డీ మరియు సర్వీస్ ఛార్జీలు విధించబడతాయి. బకాయి ఉన్న కనీస డబ్బును లెక్కించేటప్పుడు, ట్రాన్స్ఫర్ చేయబడిన అసలు యొక్క బ్యాలెన్స్‌లో 5% పరిగణలోనికి తీసుకోబడుతుంది.

ఫెసిలిటీని ముందుగా ముగించడం

ఫెసిలిటి కనుక ఈజి బిటి అయినట్లయితే, ఫెసిలిటి రీపేమెంట్ అవధి ముందే ఫెసిలిటి కనుక ముందుగా ముగిస్తే /రద్దుచేయబడితే, ముందుగా ముగించడం/ రద్దుచేసిన సమయంలో బకాయి ఉన్న ఫెసిలిటి యొక్క డబ్బు , దానిపై వడ్డీతో సహా మరియు ఫెసిలిటీకి సంబంధించిన మిగిలిన ఇతర డబ్బులు అన్నీ కార్డ్ సభ్యుడు వెనువెంటనే చెల్లించవలసి ఉంటుంది. ముందుగా ముగించడాన్ని అమలు చేయడానికి ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటరును సంప్రదించి ఏ సమయంలోనైనా కార్డ్ సభ్యుడు ఫెసిలిటీని ముందుగానే ముగించవచ్చును. ఫెసిలిటీని ప్రదానం చేస్తున్నప్పుడు కార్డ్ సభ్యునికి పంపిన వర్తమానంలో ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా సూచించబడిన అలాంటి ఫోర్‌క్లోజర్ ఛార్జీలను కార్డ్ సభ్యుడు చెల్లించాలి.

అన్ని హక్కులు మరియు పరిష్కారాలకు పక్షపాతం లేకుండా, ఇఎమ్ఐని వరుసగా రెండు నెలల చెల్లింపు లో డీఫాల్ట్ చేసిన సందర్భం కలిగిన మీదట కార్డ్ సభ్యుడుని ఫెసిలిటిని, దానిపై వడ్డీని మరియు ఇతర డబ్బులన్నిటినీ తక్షణమే తిరిగి చెల్లించమని కార్డ్ సభ్యుని అడిగే హక్కు ఐసిఐసిఐ బ్యాంక్ కలిగి ఉంటుంది మరియు అలా డిమేండును చేసిన మీదట అలాంటి అన్ని డబ్బులను తిరిగి చెల్లించే బాధ్యత కార్డ్ సభ్యునికి ఉంటుంది.

ఫెసిలిటీని రద్దు చేయడం

ఫెసిలిటీని ప్రదానం చేసిన తరువాత 15 రోజుల లోపల కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటరును సంప్రదించి ఫెసిలిటీని రద్దు చేసుకోవచ్చును. డిమేండ్ డ్రాఫ్టను క్రెడిట్ కార్డ్ ఆపరేషన్స్, ఐసిఐసిఐ బ్యాంక్ లి, సి వింగ్, ఆటమ్ ఎస్టేట్స్, చాందివలి ఫారమ్ రోడ్, ఛాందివలి, ఛాందివలి స్టూడియో పక్కన, మాధా ఎదురుగా, అంధేరి (తూర్పు), ముంబాయి-400072కి తిరిగి ఇవ్వడానికి మరియు కార్డ్ సభ్యుడు లేదా ప్రయోజనం అందుకునే వారి ద్వారా డిమేండ్ డ్రాఫ్ట్ నగదీకరణ చేయకుండా ఉండడానికి లోబడి అలాంటి రద్దు ఉండాలి.

XIV. సప్లిమెంటరి కార్డ్

ప్రైమరి కార్డ్ సభ్యుని కుటుంబ సభ్యుడు (లు)కి ఏడ్-ఆన్ కార్డును జారీచేయమని ప్రైమరీ కార్డ్ సభ్యుని నుండి అభ్యర్థన అందుకున్న మీదట , ఐసిఐసిఐ బ్యాంక్ తమ ఏకైక విచక్షణ ప్రకారం, సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా నిర్ణయించబడిన అలాంటి నియమనిబంధనల పైన ప్రైమరి కార్డ్ సభ్యుని యొక్క కుంటుంబ సభ్యులకు ఒక సప్లిమెంటరి కార్డ్‌ను జారీచేస్తుంది. .

సప్లిమెంటరి కార్డును ఉపయోగించడం ఈ నియమనిబంధనలను అంగీకరించినట్లుగా పరిగణించబడుతుంది. సప్లిమెంటరి కార్డు కలిగి ఉన్న వారు మరియు ప్రైమరి కార్డ్ సభ్యుడు, దాని జారీని అధీకృతం చేసిన వ్యక్తి ఈ నియమనిబంధనలకు చెల్లింపుకు కలసి మరియు పలు విధాలుగా కట్టుబడి ఉండాలి / బాధ్యతవహించాలి, అయితే గడువు ఉన్న ఛార్జీలు అన్నిటినీ మరియు సప్లిమెంటరీ కార్డు క్రింద

చెల్లించవలసినవి చెల్లించినట్లుగా నిర్ధారించుకోవడం ప్రైమరి కార్డు సభ్యుని బాధ్యత. సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా నిర్ధారించబడిన అలాంటి ఫీజు/ రేటు వద్ద, ప్రత్యేక సదుపాయం కనుక, సప్లిమెంటరి కార్డ్ సదుపాయం, సప్లిమెంటరి కార్డ్ సభ్యుని యొక్క సభ్యత్వాన్ని కొనసాగించడం, ప్రైమరీ కార్డ్ సభ్యుడు కొనసాగడంపై ఏకరీతిగా ఆధారపడి ఉంటుంది.

XV. బిల్లింగ్

కార్డును ఉపయోగించినందువల్ల భరించి అన్ని ఛార్జీలు మరియు కార్డ్ ఖాతాకు వర్తించే ఛార్జీలు అన్నీ నెలవారీ ప్రాతిపదికన కార్డ్ సభ్యులందరికీ బిల్ చేయబడుతుంది. కార్డ్ సభ్యునికి స్టేట్‌మెంట్ పంపడంలో ఆలస్యం జరగకుండా ఐసిఐసిఐ బ్యాంక్ ప్రయత్నిస్తుంది. అయితే, బకాయీ ఏది లేని వ్యవధిలో మరియు మునుపటి నెలలో కార్డ్ ఖాతా పైన లావాదేవీ ఏది జరుగకపోతే స్టేట్‌మెంట్ ఏదీ ఉత్పాదితం చేయబడదు.

కార్డ్ సభ్యుడు మాత్రమే స్టేట్‌మెంట్‌కు ప్రవేశసౌలభ్యం ఉండేలా నిర్ధారించుకుంటూ అనువైన భద్రతతో స్టేట్‌మెంట్‌ను ఆన్‌లైన్‌లో అందజేయడానికి ఐసిఐసిఐ బ్యాంక్ ప్రయత్నిస్తుంది. ఏదైనా కారణం చేత స్టేట్‌మెంట్‌ను అందుకోకపోతే, ఐసిఐసిఐ బ్యాంక్ తరపున ఎలాంటి ఆలస్యం ఉండదు కాబట్టి, తనవద్ద ఉన్న ఛార్జి స్లిప్పులు కాపీలను ఉపయోగించి లెక్కించిన బకాయీలన్నిటి మొత్తాన్ని, చెల్లింపు గడువు తేదీన లేదా ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమ్ కేర్ సెంటరును విచారించి, కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్ కు చెల్లించాలి.

XVI. ఇన్‌స్టెంట్ మర్చెంట్ బేస్డ్ ఇన్‌స్టాల్‌మెంట్ ప్రోగ్రామ్

"ఇఎమ్ఐ" లేదా "ఈక్వేటెడ్ మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్" అంటే అర్థం, కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్ కు చెల్లించవలసిన డబ్బుల సమానంగా చేయబడిన నెలవారీ వాయిదాలు, దీనిలో అసలు మొత్తం , వడ్డీ మరియు ఏవైనా /లేదా ఇతర ఛార్జీలు కూడి ఉంటాయి.

"ఇన్‌స్టెంట్ ఇఎమ్ఐ" అంటే కార్డును ఉపయోగించి ఐసిఐసిఐ బ్యాంక్ ఇడిసి (ఎలక్ట్రానిక్ డేటా కేప్చర్) టెర్మినల్ వద్ద మరియు లేదా అలాంటి ఆన్‌లైన్ లావాదేవీలకు , అలాంటి కన్వర్షన్ ఆప్షన్ అందుబాటులో ఉన్న చోట, చేయబడిన లావాదేవీలను కార్డ్ సభ్యుని ద్వారా అభ్యర్థన పైన ఇఎమ్ఐ లోనికి కన్వర్షన్ చేయడం. ఐసిఐసిఐ బ్యాంక్ తన ఏకైక విచక్షణ ప్రకారం, ఒక్కొక్క కార్డ్ సభ్యునికి క్రెడిట్ కార్డ్ పైన ఇన్‌స్టెంట్ ఇఎమ్ఐని , అందజేస్తుంది, ఛార్జిని భరించిన దానిపై వెనువెంటనే చెల్లించవలసిన కార్డ్ సభ్యుని బాధ్యతకు పక్షపాతం లేకుండా, ఈ క్వేటెడ్ మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్స్ (ఇఎమ్ఐలు) ద్వారా కొన్ని కొనుగోళ్ళను చెల్లించే ఆప్షన్‌ను అందుకోవడానికి కార్డ్ సభ్యుడు కోరుకోవచ్చును, వీటిని ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటర్ ద్వారా కార్డ్ సభ్యునికి తెలియజెప్పినట్లుగా మరియు కార్డ్ సభ్యునికి పంపబడిన స్టేట్‌మెంట్‌లో సూచించినట్లుగా చెల్లించాలి, ఇవి ఈ క్రింది నియమాలకు లోబడి ఉంటాయి:

I. ఒకసారి ఇన్‌స్టెంట్ ఇఎమ్ఐల ద్వారా చెల్లింపుచేయడానికి కార్డ్ సభ్యుడు ఎంచుకున్న తరువాత, తదుపరి మార్పు ఏదైనా ప్రీ-క్లోజర్ ఛార్జీకి లోబడి ఉంటుంది, ఈ ఛార్జీలు కొనుగోలు స్వభావాన్ని బట్టి సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ధారించినట్లుగా ఉంటాయి. ఇఎమ్ఐ ఫోర్‌క్లోజర్‌ని చేయమని ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్‌ని సంప్రదించి ఏ సమయంలోనైనా కార్డ్ సభ్యుడు ఈ సదుపాయాన్ని ( బకాయీ ఉన్న డబ్బును ముందుగా చెల్లించి) ముగించుకోవచ్చును. బకాయి ఉన్న అసలు యొక్క మొత్తంపైన 3% సమానంగా ఫోర్‌క్లోజర్ ఛార్జీలు ఉంటాయి , దీనికి అదనంగా తదుపరి నెల వడ్డీ కార్డ్ ఖాతాకు విధించబడుతుంది. ఈ సదుపాయానికి ముందుగా పూర్తిగా చెల్లించడానికి కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్‌ని సంప్రదించవలసిన అవసరం ఉన్నది.

II. బిల్ చేయబడిన మరియు బకాయి ఉన్న ఛార్జీలను ఏదైనా భాగాన్ని ఇన్‌స్టెంట్ ఇఎమ్ఐలలో చెల్లించడానికి అనుమతించకపోతే, మరియు గడువు తేదీ లోపల అలాంటి భాగం చెల్లించకపోతే, దానిపై వడ్డీ, సర్వీస్ ఛార్జి మరియు క్లాజ్ VI లో తెలిజేసినట్లుగా లేట్ పేమెంట్ ఛార్జ్ విధించబడతాయి.

I. ప్రస్తుతం ఈ తరువాతి కొనుగోళ్ళు కలిగి ఉన్న క్రెడిట్ కార్డ్‌కు సంబంధించి ఇన్‌స్టెంట్ ఇఎమ్ఐ సదుపాయం అందుబాటులో ఉంటుంది అవి (ఎ) మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ వద్ద కొత్త కొనుగోళ్లు (బి)ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ ద్వారా మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ వద్ద చేసిన పాత కొనుగోళ్ళు యొక్క కన్వర్షన్

II. ఐసిఐసిఐ బ్యాంక్ ఏకైక విచక్షణ ప్రకారం కార్డ్ సభ్యునికి ఇన్‌స్టెంట్ ఇఎమ్ఐ సదుపాయం అందుబాటులో ఉంటుంది మరియు ఆలాంటి సదుపాయం ఇలాగా అందుబాటులో ఉంటుంది :

(ఎ) ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ణయించినట్లుగా అలాంటి వ్యవధికి మరియు అలాంటి మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ల వద్ద

(బి) ఇన్‌స్టెంట్ ఇఎమ్ఐల వడ్డీ కాంపొనెంట్ ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ణయించినట్లుగా కార్డ్ సభ్యుడు మరియు మర్చెంట్ నిర్దిష్టంగా ఉంటాయి

(సి) డౌన్ పేమెంట్ డబ్బు, లావాదేవీ ఫీజు డబ్బు, ఇన్‌స్టెంట్ ఇఎమ్ఐల చెల్లింపు వ్యవధి మరియు ఇతర చెల్లింపు వివరాలు ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ణయించినట్లుగా కార్డ్ సభ్యుడు మరియు మర్చెంట్ నిర్దిష్టంగా ఉంటాయి. బిజినెస్ కార్డ్, కార్పొరేట్ కార్డ్ , ఇఎమ్ఐ కార్డ్ మరియు అమెరికన్ ఎక్స్‌ప్రెస్ కార్డ్ పైన ఈ ఇన్సెంట్ ఇఎమ్ఐ సదుపాయం లభ్యంకాదు.

XVII. ఆటో డెబిట్ సదుపాయం

కార్డు పైన బాకీలను చెల్లించడానికి కార్డ్ సభ్యుడు ఆటో డెబిట్ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చును. ఆటో డెబిట్ సదుపాయాన్ని ఉపయోగించగానే, కార్డ్ సభ్యుని బ్యాంక్ ఖాతా (దీని వివరాలు ఐసిఐసిఐ బ్యాంక్‌కు అందజేయాలి) కార్డ్ సభ్యునికి పంపబడిన స్టేట్‌మెంట్‌లో సూచించినట్లుగా చెల్లింపు గడువు తేదీన, పైన పేర్కొన్న డబ్బు డెబిట్ చేయబడుతుంది, అయితే, చెల్లింపు గడువు తేదీ బిజినెస్ డే అయి ఉండాలి, అలా కాకపోతే తరువాతి బిజినెస్ డే న బ్యాంక్ ఖాతా డెబిట్ చేయబడుతుంది.

చెల్లింపు గడువు తేదీన పేర్కొనబడిన బ్యాంక్ ఖాతాలో తగినంత నిధులు లేకపోతే, కార్డ్ బాకీకి అదనంగా వర్తించే ఛార్జీలు అన్నీ చెల్లించవలసిన బాధ్యత కార్డ్ సభ్యునికి ఉంటుంది.

ఆటో డెబిట్ సదుపాయాన్ని ఉపయోగించుకోవడానికి కార్డ్ సభ్యుని ద్వారా ఐసిఐసిఐ బ్యాంక్‌కి సమర్పించిన వివరాలు అన్నీ సరైనవని మరియు సంపూర్ణమైనవని కార్డ్ సభ్యుడు అంగీకరిస్తున్నారు మరియు ధృవీకరిస్తున్నారు. అసంపూర్ణమైన సమాచారం లేదా మరే ఇతర కారణం వల్ల ఆటోడెబిట్ లావాదేవి ఆలస్యమయినా లేదా అమలుపరచకపోయినా ఐసిఐసిఐ బ్యాంక్ బాధ్యత వహించదు. ఐసిఐసిఐ బ్యాంక్‌కు అనుకూలంగా జారీచేసిన ఆటో డెబిట్ నిర్దేశాలను గురించి మరియు ఐసిఐసిఐ బ్యాంక్ ముందస్తు సమ్మతి లేకుండా పేర్కొనబడిన బ్యాంక్ ఖాతా ను ముగించవద్దని కార్డ్ సభ్యుని బ్యాంక్‌కి తెలియజేయడానికి కార్డ్ సభ్యుడు తదుపరి అంగీకరిస్తున్నారు మరియు హామీ ఇస్తున్నారు. ఐసిఐసిఐ బ్యాంక్ లిఖితపూర్వక సమ్మతితో తప్పితే, అలాంటి నిర్దేశాలను విరమించకూడదు/ రద్దుచేయకూడదు.

XVIII. తిరిగివచ్చిన చెల్లింపులు (రిటర్న్డ్ పేమెంట్స్)

తన కార్డ్ బాకీలను చెల్లించడానికి కార్డ్ సభ్యుడు ద్వారా ఇవ్వబడిన చెక్ లేదా మరే ఇతర చెల్లింపు దస్తావేజు లేదా నిర్దేశం గౌరవించబడకపోతే , దానిని ప్రాసెస్ చేయలేకపోయినందువల్ల కార్డ్ సభ్యునికి తప్పక తిరిగి ఇవ్వవలసి వస్తే, కార్డ్ సభ్యునికి విరుద్ధంగా న్యాయ పరమైన కార్యక్రమాన్ని ( ప్రొసీడింగ్స్) మొదలుపెట్టడానికి ఐసిఐసిఐ బ్యాంక్ హక్కును అరక్షణ చేసుకుంది మరియు ఫీజును విధిస్తుంది మరియు/ లేదా తన ఏకైక విచక్షణ ప్రకారం కార్డును తాత్కాలికంగా /శాశ్వతంగా రద్దు చేస్తుంది. ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ణయించినట్లుగా చెక్ రిటర్న్ ఛార్జీలను మరియు లేట్ పేమెంట్ ఛార్జీలను లేదా మరే ఇతర ఛార్జీలను చెల్లించడానికి కూడా కార్డ్ సభ్యుడు బాధ్యత వహించాలి.

XIX. వివాదాలు

చెల్లింపుకు ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా అందుకోబడిన ఛార్జి స్లిప్ ఏదైనా లేదా ఇతర చెల్లింపు అభ్యర్ధన, అలాంటి ఛార్జి స్లిప్ ఏదైనా లేదా ఇతర చెల్లింపు అభ్యర్ధన, కార్డ్ సభ్యుని ద్వారా సక్రమంగా

ఖర్చుపెట్టబడినదని కడపటి రుజువు, క్రెడిట్ కార్డ్ పోతే, దొంగిలించబడితే లేదా మోసపూరితంగా ఉపయోగించబడితే తప్ప మరియు దాని గురించి పైన పేర్కొనబడిన క్లాజ్ లో పొందుపరచబడిన విధంగా రిపోర్టు చేయబడి తప్ప, దీని రుజువు చేయవలసిన బాధ్యత కార్డ్ సభ్యునిపైన ఉంటుంది. ఈ క్లాజులో రిఫర్ చేయబడిన ఇతర చెల్లింపు అభ్యర్ధనలో , ఒక ఛార్జిగా రికార్డు చేయబడని కార్డును ఉపయోగించి మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ వద్ద కార్డ్‌దారుని ద్వారా ఖర్చుచేయబడ్డ అనుమతించబడే ఖర్చులకు సంబంధించిన చెల్లింపులు అన్నీ కూడి ఉంటాయి,

అలాంటి ఛార్జి స్లిప్ పైన కార్డ్ నంబరుతో పాటు కార్డ్ సభ్యుని సంతకం కార్డ్ సభ్యుని ద్వారా లయబిలిటి ఖర్చుపెట్టబడిందని కడపటి రుజువు. ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటర్/ ఐసిఐసిఐ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటరుకు ఇన్ఫినిటి ఏక్సెస్/ ఇన్ఫినిటి ద్వారా ఎపిన్/ పాస్‌వర్డ్ /యూజర్ ఐడి ఉపయోగించడం ద్వారా ఉపయోగించుకున్న సదుపాయాలు కార్డ్ సభ్యుడు లావాదేవీని చేసారనేదానికి కడపటి రుజువు. కొనుగోలు చేసిన వస్తువులు లేదా సర్వీసులు కార్డ్ సభ్యుడు నిజంగా అందుకున్నారని ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ధారించుకోవలసిన అవసరం లేదు. స్టేట్‌మెంట్‌లో సూచించబడిన ఛార్జితో అంగీకరించకుండా ఉండడానికి కార్డ్ సభ్యుడు ఎంచుకుంటే, స్టేట్‌మెంట్‌ను అందుకున్న 60 (అరవై ) రోజుల లోపల దాని గురించి ఐసిఐసిఐ బ్యాంక్‌కు తెలియజేయాల్సి ఉంటుంది, ఇలా చేయకుండా విఫలమయితే, స్టేట్‌మెంట్‌లో సూచించబడిన ఛార్జీలు అన్నీ సక్రమంగా ఉన్నాయని పరిగణించబడుతుంది.

XX.సెక్యూరిటి

సెక్యూర్డ్ క్రెడిట్ కార్డ్ విషయంలో, కార్డ్ కాతా పైన ఉన్న బకాయీ జబ్బు సంపూర్ణంగా, ఏదైనా బాకీ ఉన్న కార్డ్ లావాదేవీల డబ్బుతో, దానితో పాటుగా వడ్డీ మరియు ఇతర ఖర్చులు , ఛార్జీలు అన్ని క్రింద తెరియజేసినట్లుగా, అమలు చేయబడ్డవి కాని కార్డ్ ఖాతాకు కార్డ్ సభ్యుని ద్వారా ఉపయోగించబడిన వ్యవధిలో కార్డ్ ఖాతాకు ఛార్జి చేయబడనివి, ఐసిఐసిఐ బ్యాంక్ ఆమోదించినట్లుగా, కార్డ్ సభ్యుని పేరులో సింగిల్‌గా లేదా మరే ఇతర వ్యక్తితో జాయింటుగా ఉన్నవి లేదా మూడవ పక్షం పేరులో ఉన్న సెక్యూరిటీలు అలాంటి సెక్యూరిటీలు/ ఫిక్స్డ్ డిపాజిట్లు/ అలాంటి ఇతర ఆస్తులు యొక్క కుదవ/ తాకట్టు విధానంలో, ఐసిఐసిఐ బ్యాంక్ ప్రిస్క్రైబ్ చేసిన రూపం మరియు విధానంలో, భద్రత కల్పించబడతాయి.

సెక్యూరిటీని కల్పించడానికి ఐసిఐసిఐ బ్యాంక్ కు సంతృప్తికరమైన రూపం మరియు విధానంలో అలాంటి అన్ని డాక్యుమెంట్లని కార్డ్ సభ్యుడు సమర్పిస్తారు. సెక్యూరిటీని కల్పించడంలో ముడివడి ఉన్న ఖర్చులు మరియు ఇతర అన్ని ఫార్మాలిటీలు, స్టాంప్ డ్యూటి మొదలయిన వాటితో సహా కాని వాటికే పరిమితం కానివి కార్డ్ సభ్యుడు భరించవలసి ఉంటుంది.

XXI. కలెక్షన్స్

కార్డ్ సభ్యుడు ఏకైక రిస్క్ మరియు ఖర్చు వద్ద, కార్డ్ సభ్యుని బకాయిలను వసూలు చేసుకోవడానికి మరియు లేదా కార్డ్ సభ్యుడు అందజేసిన సెక్యూరిటీ దేనినైనా అమలు పరచడానికి ఐసిఐసిఐ బ్యాంకుకు అర్హత ఉన్నది మరియు అలాంటి వ్యక్తి(లు)కి కార్డ్ సభ్యుని గురించి సమాచారం, వాస్తవాలు మరియు సంఖ్యలను మరియు ఐసిఐసిఐ బ్యాంక్ సరైనదని భవించిన సెక్యూరిటీని సమర్పించవచ్చును. ఐసిఐసిఐ బ్యాంక్ సరైనదని భావించిన దానికి సంబంధించిన అన్ని చర్యలు, కార్యాలు, విషయాలు మరియు వస్తువులు అన్నిటినీ నిర్వహించడానికి మరియు అమలుపరచడానికి అలాంటి వ్యక్తి (లు)కి నిర్వహించడానికి హక్కు మరియు అధికారాన్ని కూడా ఐసిఐసిఐ బ్యాంక్ నియమించవచ్చును.

XXII. వస్తువులు మరియు సర్వీసుల నాణ్యత

కొన్న సరుకు, సరుకుపై వారెంటి లేదా అందజేయబడిన సేవలు లేదా కార్డ్ సభ్యుడు మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్లనుండి తీసుకున్న వాటికి, డెలివరీ చేయడంలో ఆలస్యం, డెవపరీ చేయకపోవడం , సరుకులను అందుకోకపోవడం లేదా లోపాలున్న సరుకులను కార్డ్ సభ్యుడు అందుకోవడంతో సహా, వీటన్నిటికి ఐసిఐసిఐ బ్యాంక్ ఏవిధంగానూ బాధ్యత వహించదు.

సరుకులను మరియు లేదా సర్వీసులును పొందడం కొరకు కార్డ్ సభ్యునికి క్రెడిట్ కార్డ్ పూర్తిగా ఒక సదుపాయం మాత్రమే అని స్పష్టంగా అర్థం చేసుకోవాలి, ఐసిఐసిఐ బ్యాంక్ వారెంటీ ఏదీ ఇవ్వదు లేదా కొన్న సరుకుల నాణ్యత, డెలివరి లేదా మరో ఇతర విధంగా దేనికి ప్రాతినిధ్యం వహించదు. కొన్న సరుకుల గురించి వివాదం ఏదైనా ఉంటే కార్డ్ సభ్యుడు మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌తో పరిష్కరించుకోవాలి. క్లెయిమ్ లేదా వివాదం ఉండడం, ఐసిఐసిఐ బ్యాంక్‌కు ఛార్జీలు అన్నిటిని చెల్లించే ఉత్తరదాయిత్వం నుండి కార్డ్ సభ్యుని విముక్తి చేయదు మరియు అలాంటి ఛార్జీలను అప్రమత్తతో చెల్లిస్తానని కార్డ్ సభ్యుడు అంగీకరించారు.

XXIII. క్రెడిట్ లావాదేవి

కొనుగోలు చేస్తే డెబిట్ చేయడం మరియు సరుకులను/ సర్వీసులను రద్దు చేస్తే తదుపరి క్రెడిట్ చేయడం, రెండు విభిన్నమైన లావాదేవీలు. స్టేట్‌మెంట్‌లో చూపినట్లుగా అదనపు ఛార్జీలు విధించబడకుండా చూసుకోవడానికి కొనుగోలు చేసిన లావాదేవీకి కార్డ్ సభ్యుడు తప్పకుండా డబ్బు చెలిలంచాలి. రద్దు చేసుకుంటే, ఐసిఐసిఐ బ్యాంక్ ఎప్పుడు అందుకున్నా ఆ పై కార్డ్ ఖాతాకు డబ్బు క్రెడిట్ చేయబడుతుంది (రద్దు చేసినందుకు ఛార్జీలను తగ్గించుకుని). అయితే, కార్డ్ సభ్యుడు ఛార్జ్ స్లిప్‌ను సమర్పించిన మీదట, కార్డ్ ఖాతాలో క్రెడిట్ పోస్ట్ చేయబడుతుంది. క్రెడిట్ కనుక సముచితమైన సమయంలో కార్డ్ ఖాతాకు క్రెడిట్ కాకపోతే, కార్డ్ సభ్యుడి ఐసిఐసిఐ బ్యాంక్‌కు తప్పకుండా తెలియజేయాలి.

XXIV. విదేశాలలో చేసిన ఛార్జీలు

తనకు జారీచేయబడిన క్రెడిట్ కార్డ్, విదేశాలలో ఉపయోగించనట్లయితే, సమయసమయానికి ఆర్‌బిఐ ద్వారా జారీచేయబడిన మరియు సవరించిన వర్తించే ఎక్స్ఛేంజ్ కంట్రోల్ నిబంధనలకు అణుగుణంగా ఖచ్చితంగా ఉపయోగిస్తానని కార్డ్ సభ్యుడు ప్రకటిస్తుంది. ఆర్‌బిఐ యొక్క ఎక్స్ఛేంజ్ కంట్రోల్ నిబంధనలకు అణుగుణంగా తన అర్హతలను కార్డ్ సభ్యుడు అధిగమిస్తే, దీనిని వెనువెంటనే ఐసిఐసిఐ బ్యాంకుకు లిఖితపూర్వకంగా నోటీసుకు తీసుకుని రావాలి. ఆర్‌బిఐ ద్వారా నిర్ధారించినట్లుగా ఖర్చుపెట్టిన అలాంటి ఛార్జీల కొరకు పాస్‌పోర్ట్ ఎండార్స్ చేయవలసి వస్తే, పాస్‌పోర్ట్‌ను ఎండార్స్ చేయించుకోవలసిన బాధ్యత పూర్తిగా కార్డ్ సభ్యునిపై ఉంటుంది.

ఆర్‌బిఐ ద్వారా జారీచేయబడిన ఎక్స్ఛేంజ్ కంట్రోల్ నిబంధనలను అనువర్తించడంలో కార్డ్ సభ్యుడు విఫలమయినట్లయితే, సమయసమయానికి సవరించబడే ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ చట్టం, 1999 క్రింద చేబట్టే చర్య దేనినైనా అతను అనుభవించవలసి ఉంటుంది మరియు ఐసిఐసిఐ సంకేతం కారణంగా లేదా ఆర్‌బిఐ సంకేతం కారణంగా కార్డ్ సదుపాయం నుండి నిషేధించబడవచ్చును. సమయసమయానికి జారీచేయబడిన ఆర్‌బిఐ మార్గదర్శకాల ద్వారా ప్రిస్క్రైబ్ చేయబడిన విదేశీ మారక అర్హతలను అధిగమించిన కారణంగా ఒక ఛార్జీని నిరాకరించడం వల్ల నేరుగా లేదా పరోక్షంగా తలెత్తే నష్టం లేదా హాని దేనికైనా సంబంధించి, కార్డ్ సభ్యుని గురించి ఐసిఐసిఐ బ్యాంక్ ఎరుకలోనికి వస్తే, ఐసిఐసిఐ బ్యాంక్ ఎలాంటి ఉత్తరదాయిత్వం క్రింద ఉండదు.

భారతీయ రూపాయలలో కాకుండా మరే ఇతర కరెన్సీలో లావాదేవీ చేయబడినట్లయితే, ఆ లావాదేవీ భారతీయ రూపాయలలోనికి మార్చబడుతుంది. ఆ మార్పు ఐసిఐసిఐ బ్యాంక్‌తో లావాదేవి పరిష్కరించబడిన తేదీ నాడు చేయబడుతుంది, అది లావాదేవీ చేసిన తేదీ కాకపోవచ్చును. లావాదేవీ కనుక యుఎస్ డాలర్లలో కాకపోతే, మార్పు యుఎస్ డాలర్ల ద్వారా చేయబడుతుంది, దీనికి ఛార్జి చేయబడిన డబ్బు యుఎస్ డాలర్లలోనికి మార్చి ఆపై యుఎస్ డాలర్ల డబ్బును భారతీయ రూపాయలలోనికి మార్చబడుతుంది.

వర్తించే చట్టం ప్రకారం నిర్దిష్టమైన రేటు అవసరమయితే తప్ప, యుఎస్ డాలర్ల నుండి భారతీయ రూపాయల లోనికి మార్పిడి రేటు వీసా, మాస్టర్ కార్డ్ మరియు అమెక్స్ ద్వారా అందజేయబడిన రేటు వద్ద పరిష్కారం తేదీన ఉంటుంది, దీనికి అలాంటి లావాదేవీపైన కరెన్సీ కన్వర్షన్ ఫ్యాక్టర్ అసెస్‌మెంట్ ద్వారా ఎక్కువ చేయబడుతుంది.

XXV. ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ రివార్డ్స్

కార్డ్ సభ్యుడు / లు కి ఈ తరువాతి క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్ స్కీములు ఐసిఐసిఐ బ్యాంక్

అందజూపుతుంది :

1. "ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ స్కీమ్" అంటే అర్థం ఐసిఐసిఐ బ్యాంక్ యొక్క రివార్డ్ స్కీమ్ "ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్ పాయింట్స్" అంటే అర్థం, ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ స్కీమ్ క్రింద ప్రదానం చేయబడే రివార్డ్ పాయింట్లు
2. "హ్యాండ్ పిక్డ్ రివార్డ్స్ స్కీమ్" అంటే అర్థం, ఐసిఐసిఐ బ్యాంక్ యొక్క ప్రీమియమ్ రివార్డ్ స్కీమ్. "హ్యాండ్ పిక్డ్ రివార్డ్ పాయింట్స్" అంటే, హ్యాండ్ పిక్డ్ రివార్డ్స్ స్కీమ్ క్రింద ప్రదానం చేయబడే రివార్డ్ పాయింట్లు
3. "ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పవర్డ్ బై పేబ్యాక్" అంటే అర్థం పేబ్యాక్‌తో సహసంబంధంతో ఐసిఐసిఐ బ్యాంక్ యొక్క రివార్డ్ స్కీమ్

   "పే బ్యాక్ పాయింట్స్" అంటే ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పవర్డ్ బై పేబ్యాక్ క్రింద ప్రదానం చేయబడే రివార్డ్ పాయింట్లు

   "పేబ్యాక్" అంటే ఈ బ్రాండ్ పేరు క్రింద ఎల్ఎస్ఆర్‌పిఎల్ యొక్క రివార్డ్ ప్రోగ్రాము. ఎల్ఎస్ఆర్‌పిఎల్ అంటే అర్థం, లాయల్టి సొల్యూషన్స్ అండ్ రీసర్చ్ లిమిటెడ్, కంపెనీస్ చట్టం , 1956 క్రింద ఇన్‌కార్పొరేట్ చేయబడిన ఒకకంపెని, దీని రిజిష్టర్డ్ కార్యాలయం ఫ్లోరెన్స్, జ.ఎల్. నెహ్రూ రోడ్, వకోలా, శాంతాక్రుజ్ (తూర్పు) , ముంబాయి-400055 వద్ద ఉన్నది (ఇకపై ఎల్ఎస్ఆర్‌పిఎల్ అని ఉదహరించబడుతుంది. ఈ వెల్లడింపు విషయం లేదాసందర్భానికి వ్యతిరేకంగా ఉంటే తప్ప, వారసులు మరియు నియుక్తులు కూడి ఉంటారు), పే బ్యాక్ బ్రాండ్ పేరు క్రింద

   "పే బ్యాక్ కార్డ్" అంటే అర్థం మరియు కూడి ఉండేవి ఎల్ఎస్ఆర్‌పిఎల్ ద్వారా నియమనిబంధనల ప్రకారం నిర్దిష్టంగా తెలియజేయబడిన పేబ్యాక్ పాయింట్లను రీడీమ్ చేసుకోవడానికి ఎల్ఎస్ఆర్‌పిఎల్ ద్వారా జారీచేయబడిన కార్డ్.

   "పేబ్యాక్ మెంబరు" అంటే అర్థం పేబ్యాక్ కార్డు కలిగి ఉన్న వ్యక్తి మరియు పేబ్యాక్ వెబ్‌సైట్ పైన ప్రిస్క్రైబ్ చేయబడిన పద్ధతిలో పే బ్యాక్‌తో రిజిష్టరు చేయబడిన వారు

   "పేబ్యాక్ మెంబర్‌షిప్ డేటా" అంటే అర్థం ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ తో సహసంబంధం కలిగి ఉన్న కార్డ్ సభ్యుని/ లు డేటా లేదా సమాచారం అంటే (1) పేరు (2) ఇమెయిల్ చిరునామా (3) మొబైల్ నంబరు (3) పుట్టిన తేది (5) చిరునామా (6) క్రెడిట్ కార్డ్ ఖాతా నంబరు

"పేబ్యాక్ వెబ్‌సైట్" అంటే అర్థం url:www.payback.in వద్ద ఉన్న వెబ్‌సైట్

"డెలిక్వెంట్ అకౌంట్" అంటే అర్థం, ఈ నియమనిబంధనల క్రింద పేమెంట్ క్లాజ్ లో నిర్దిష్టంగా తెలియజేసినట్లుగా పేమెంట్ చేయబడని కార్డ్ ఖాతా

"ఎఫెక్టివ్ డేట్" అంటే అర్థం, ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పవర్డ్ బై పేబ్యాక్ స్కీమ్ లు ప్రారంభమయ్యే తేది, ఇది ఐసిఐసిఐ బ్యాంక్ కార్డ్ సభ్యుడు/ లు కు సమయసమయానికి తెలిజేయబడుతుంది. అయితే, ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పవర్డ్ బై పేబ్యాక్ క్రింది ప్రయోజనాలను కార్డ్ సభ్యుడు పేబ్యాక్‌తో రిజిష్టరు చేసుకున్న తేదీ నుండే అందుకోగలరు.

"స్కీమ్ టెర్మినేషన్ డేట్" అంటే అర్థం, ఐసిఐసిఐ బ్యాంక్ తన ఏకైక విచక్షణ ప్రకారం ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ స్కీము / లు రద్దుచేయబడే తేది

"వేలిడ్ ఛార్జ్" అంటే అర్థం, కార్డ్ పైన వస్తువులు లేదా సర్వీసులను కొనుగోలు చేయడానికి కార్డ్ సభ్యుడు ఖర్చుపెట్టిన ఛార్జి మరియు ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ స్కీము లో చేర్చే ఉద్దేశ్యంతో సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా చేర్చబడగల ఇతర ఛార్జి

ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా అందజూపబడే ఏదైనా ప్రోత్సాహకర స్కీము వ్యవధిలో లేదా ఆపైన, కార్డు వాడుక విరమింపజేయబడినట్లయితే, లేదా రద్దు చేయబడినట్లయితే, లేదా రద్దుచేయబడగలిగితే లేదా కార్డు కనుక డెలిన్‌క్వెంట్ ఖాతాగా చేయబడితే, అప్పుడు ఏదైనా ఆఫర్ / ప్రయోజనం, బహుమతి డిస్కౌంట్స్ క్యాష్‌బ్యాక్‌తో సహా కాని వీటికే పరిమితం కానటువంటిది ప్రోత్సహక వ్యవధిలో అందజూపబడితే దాని పర్యవసానంగా వెనువెంటనే మరియు కార్డ్ సభ్యునికి ఆటోమేటిక్ గా రద్దు చేయబడుతుంది.ౢ

"ఏనివర్సరి ఈయర్" అంటే అర్థం, కార్డ్ జారీచేయబడిన తేదీ నుండి పన్నెండు నెలల వ్యవధి మరియు ఆపైన ప్రతి పన్నెడు–నెలల వ్యవధి

1. ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ స్కీమ్‌కు వర్తించే నియమనిబంధనలు

- ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ స్కీమ్ ఎఫెక్టివ్ డేట్ నుండి అమలులోనికి వస్తుంది మరియు ఎంచుకోబడిన ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డులు కలిగి ఉన్న కార్డ్ సభ్యుడు / లుకు మాత్రమే, ఎఫెక్టివ్ తేదీన మరియు ఆ తరువాత, అందుబాటులో ఉంటుంది
- ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ స్కీమ్ క్రింద, కార్డ్ సభ్యుని ద్వారా ఎంచుకోబడిన ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై ఖర్చుపెట్టిన వేలిడ్ ఛార్జీల కొరకు ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పాయింట్లను ఐసిఐసిఐ బ్యాంక్ ప్రదానం చేస్తుంది
- ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పాయింట్లను సంపాదించుకునే సిస్టమ్, రివార్డును సంపాదిచుకునే

ఏనివర్సరి ఈయర్ ను అనుసరిస్తుంది.

ï ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ స్కీము క్రింద కార్డ్ సభ్యుడు సంపాదించిన ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పాయింట్లు, కార్డ్ సభ్యునికి నెలవారీ స్టేట్‌మెంట్‌లో సూచించబడతాయి.

ï కార్డ్ సభ్యుడు అతడు /ఆమె సంపాదించుకున్న ఐసిఐసిఐ బ్యాంక్ సమయసమయానికి చేయబడ్డ రిడమ్ప్షన్ ఆఫర్ల క్రింద కూడబెట్టిన ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్ పాయింట్లను రిడీమ్ చేసుకోవచ్చును

ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్ పాయింట్లను రిడెమ్ప్షన్ చేసుకున్న మీదట, అలా రిడీమ్ చేసుకున్న ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్ పాయింట్లు ఆటోమేటిక్‌గా తగ్గిపోతాయి లేదా కార్డ్ ఖాతాలో కూడబడ్డ ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్ పాయింట్లు నుండి డెబిట్ చేయబడతాయి.

ï స్కీమ్ టెర్మినేషన్ డేట్ ముందే ఏ సమయంలోనైనా ఎంచుకోబడిన క్రెడిట్ కార్డ్ వాడుక విరమించుకుంటే, లేదా రద్దుచేయబడితే లేదా రద్దుచేయబడగలిగితే లేదా కార్డ్ ఖాతా డెలిన్‌క్వెంట్ ఖాతాగా చేయబడితే, కార్డ్ సభ్యుని క్రెడిట్‌లో ఉన్న ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్ పాయింట్లు అన్నీ దాని పర్యవసానంగా వెనువెంటనే మరియు ఆటోమేటిక్‌గా రద్దుచేయబడతాయి.

ï అలా రద్దుచేయబడిన ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్ పాయింట్లు కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్ తో అతని / ఆమె సభ్యత్వాన్ని పునరుద్ధరించుకున్నా కూడా కార్డ్ ఖాతాకు క్రెడిట్ చేయబడవు.

ï స్కీమ్ టెర్మినేషన్ డేట్ ముగిసినప్పుడు, కార్డ్ సభ్యుని క్రెడిట్‌లో ఉన్న ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్ పాయింట్లు, నిర్ధారించిన సమయంలో రిడీమ్ చేయబడని పాయింట్లు, ఆటోమేటిక్‌గా విలువలేనివిగా అయిపోతాయి (లేప్స్ అవుతాయి)

2. హ్యాండ్-పిక్డ్ రివార్డ్స్ స్కీముకు వర్తించే నియమనిబంధనలు

ï హ్యాండ్-పిక్డ్ రివార్డ్స్ స్కీము ఎఫెక్టివ్ డేట్ నుండి అమలులోనికి వస్తుంది మరియు ఎంచుకోబడిన ఐసిఐసిఐ బ్యాంక్‌క్రెడిట్ కార్డ్ / లు కలిగి ఉన్న కార్డ్ సభ్యుడు / లుకు అందుబాటులో ఉంటుంది

ï హ్యాండ్-పిక్డ్ రివార్డ్స్ స్కీము క్రింద, ఎంచుకోబడిన ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డులపైన, కార్డ్ సభ్యుని ద్వారా ఖర్చుపెట్టబడిన వేలిడ్ ఛార్జీల కొరకు, ఐసిఐసిఐ బ్యాంక్, హ్యాండ్-పిక్డ్ రివార్డ్ పాయింట్లను ప్రదానం చేస్తుంది

ï హ్యాండ్-పిక్డ్ రివార్డ్ పాయింట్లను సంపాదించుకునే సిస్టమ్ రివార్డును సంపాదించుకున్న ఏనివర్సరీ ఈయర్‌ని అనుసరిస్తుంది

ï హ్యాండ్-పిక్డ్ రివార్డ్స్ స్కీము క్రింద కార్డ్ సభ్యుని ద్వారా సంపాదించుకోబడ్డ హ్యాండ్-పిక్డ్ రివార్డ్

పాయింట్లు, కార్డ్ సభ్యునికి పంపబడే నెలవారీ స్టేట్‌మెంట్‌లో సూచించబడతాయి.

Ï కార్డ్ సభ్యుడు అతని / ఆమె కూడబెట్టిన హ్యాండ్-పిక్డ్ రివార్డ్ పాయింట్లను, ఐసిఐసిఐ బ్యాంక్ వెబ్‌సైట్ అయిన www.icicibank.com. పైన అందుబాటులో ఉన్న హ్యాండ్-పిక్డ్ రివార్డ్స్ క్యాట్‌లాగ్ లో సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా చేయబడిన రిడమ్ప్షన్ ఆఫర్లపైన రిడీమ్ చేసుకోవచ్చును.

ï హ్యాండ్-పిక్డ్ రివార్డ్ పాయింట్లను రిడీమ్ చేసుకున్న మీదట, అలా రిడీమ్ చేసుకున్న ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్ పాయింట్లు ఆటోమేటిక్‌గా తగ్గిపోతాయి లేదా కార్డ్ ఖాతాలో కూడబడ్డ హ్యాండ్-పిక్డ్ రివార్డ్ పాయింట్లు నుండి డెబిట్ చేయబడతాయి.

Ï స్కీమ్ టెర్మినేషన్ డేట్ ముందే ఏ సమయంలోనైనా ఎంచుకోబడిన క్రెడిట్ కార్డ్ వాడుక విరమించుకుంటే, లేదా రద్దుచేయబడితే లేదా రద్దుచేయబడగలిగితే లేదా కార్డ్ ఖాతా డెలిన్‌క్వెంట్ ఖాతాగా చేయబడితే, కార్డ్ సభ్యుని క్రెడిట్‌లో ఉన్న హ్యాండ్-పిక్డ్ రివార్డ్ పాయింట్లు అన్నీ దాని పర్యవసానంగా వెనువెంటనే మరియు ఆటోమేటిక్‌గా రద్దుచేయబడతాయి.

Ï అలా రద్దుచేయబడిన హ్యాండ్-పిక్డ్ రివార్డ్ పాయింట్లు కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్ తో అతని / ఆమె సభ్యత్వాన్ని పునరుద్ధరించుకున్నా కూడా కార్డ్ ఖాతాకు క్రెడిట్ చేయబడవు.

స్కీమ్ టెర్మినేషన్ డేట్ ముగిసినప్పుడు, కార్డ్ సభ్యుని క్రెడిట్‌లో ఉన్న హ్యాండ్-పిక్డ్ రివార్డ్ పాయింట్లు, నిర్ధారించిన సమయంలో రిడీమ్ చేయబడని పాయింట్లు, ఆటోమేటిక్‌గా విలువలేనివిగా అయిపోతాయి (లేప్స్ అవుతాయి)

1. ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పవర్డ్ బై పేబ్యాక్ స్కీమ్‌కు వర్తించే నియమనిబంధనలు

ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పవర్డ్ బై పేబ్యాక్ ఎఫెక్టివ్ డేట్ నుండి అమలులోనికి వస్తుంది మరియు ఎంచుకోబడిన ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డులు కలిగి ఉన్న కార్డ్ సభ్యుడు / లుకు మాత్రమే, ఎఫెక్టివ్ తేదీన మరియు ఆ తరువాత, అందుబాటులో ఉంటుంది

పేబ్యాక్ ఖాతాలో అప్‌డేట్ చేయడానికి మరియు కార్డ్ సభ్యుడు/ లుకు ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పవర్డ్ బై పేబ్యాక్‌కు సంబంధించి సర్వీసులు మరియు ప్రయోజనాలను అందజేయడానికి, పే బ్యాక్ సభ్యత్వ డేటా ఎల్ఎల్ఆర్పిఎల్‌తో మరియు దాని అనుబంధ సంస్థలతో పంచుకోబడుతుంది.

ï ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పవర్డ్ బై పేబ్యాక్ క్రింద , ఎంచుకోబడిన ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డులపైన, కార్డ్ సభ్యుని ద్వారా ఖర్చుపెట్టబడిన వేలిడ్ ఛార్జీల కొరకు, ఐసిఐసిఐ బ్యాంక్, పేబ్యాంక్ పాయింట్లను ప్రదానం చేస్తుంది

- ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పవర్డ్ బై పేబ్యాక్ క్రింద కార్డ్ సభ్యుడు సంపాదించిన పేబ్యాక్ పాయింట్లు, కార్డ్ సభ్యునికి నెలవారీ స్టేట్‌మెంట్‌లో సూచించబడతాయి. ప్రతి బిల్లింగ్ సైకిల్ ముగింపు వద్ద, అలాంటి మునుపటి బిల్లింగ్ సైకిల్ కొరకు చెల్లే లావాదేవీలపై కార్డ్ సభ్యులు సంపాదించుకున్న పేబ్యాక్ పాయింట్లు కార్డ్ ఖాతా నుండి కార్డ్ సభ్యుని పేబ్యాక్ ఖాతాకు, ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయబడతాయి.
- పేబ్యాక్ సభ్యుడు అయిన మీదట మరియు పేబ్యాక్ రివార్డ్ క్యాటలాగ్‌లో అందుబాటులో ఉన్న వస్తువు(లు) పైన పేబ్యాక్ కార్డ్ ఉపయోగించడంతో వారి పేబ్యాక్ పాయింట్లను కార్డ్ సభ్యుడు/లు రిడీమ్ చేసుకోగలుగుతారు. దాని వివరాలు ఎల్ఎస్ఆర్‌పిఎల్ ద్వారా పేబ్యాక్ సభ్యుడు/లుకి తెలియజేయబడవచ్చును లేదా దాని తదుపరి వివరాలు కొరకు మరియు పేబ్యాక్ సభ్యుడు కావడానికి కార్డ్ సభ్యుడు/లు పేబ్యాక్ వెబ్‌సైట్‌ని సందర్శించవచ్చును. పేబ్యాక్ పాయింట్లను రిడీమ్ చేసుకున్న మీదట, అలా రిడీమ్ చేసుకున్న పేబ్యాక్ పాయింట్లు ఆటోమేటిక్‌గా తగ్గిపోతాయి లేదా పేబ్యాక్ ఖాతాలో కూడబడ్డ పేబ్యాక్ పాయింట్లు నుండి డెబిట్ చేయబడతాయి.
- స్కీమ్ టెర్మినేషన్ డేట్ ముందే ఏ సమయంలోనైనా ఎంచుకోబడిన క్రెడిట్ కార్డ్ వాడుక విరమించుకుంటే, లేదా రద్దుచేయబడితే లేదా రద్దుచేయబడగలిగితే లేదా కార్డ్ ఖాతా డెలిన్‌క్వెంట్ ఖాతాగా చేయబడితే, కార్డ్ సభ్యుని క్రెడిట్ ఉన్న పే బ్యాక్ పాయింట్లు అన్నీ దాని పర్యవసానంగా వెనువెంటనే మరియు ఆటోమేటిక్‌గా రద్దుచేయబడతాయి.
- అలా రద్దుచేయబడిన పేబ్యాక్ పాయింట్లు కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్ తో అతని / ఆమె సభ్యత్వాన్ని పునరుద్ధరించుకున్నా కూడా కార్డ్ ఖాతాకు క్రెడిట్ చేయబడవు.

స్కీమ్ టెర్మినేషన్ డేట్ ముగిసినప్పుడు, కార్డ్ సభ్యుని క్రెడిట్‌లో ఉన్న పేబ్యాక్ పాయింట్లు, నిర్ధారించిన సమయంలో రిడీమ్ చేయబడని పాయింట్లు, ఆటోమేటిక్‌గా విలువలేనివిగా అయిపోతాయి (లేప్స్ అవుతాయి). దీనికి అదనంగా, పేబ్యాక్ వెబ్‌సైట్‌లో సమయసమయానికి పొందుపరచబడే నియమనిబంధనలలో పేబ్యాక్ ద్వారా నిర్వచించబడిన నిర్ధారించబడిన సమయ వ్యవధి లోపల ఉపయోగించుకోకపోతే, పేబ్యాక్ పాయింట్లు మురిగిపోవచ్చును మరియు ఉపయోగించడానికి అందుబాటులో ఉండవు.

- స్కీమ్ టెర్మినేషన్ డేట్ ముగింపు వద్ద లేదా స్కీమ్ టెర్మినేషన్ డేట్ ముందే ఏ సమయంలోనైనా ఎంచుకోబడిన క్రెడిట్ కార్డ్ వాడుక విరమించుకుంటే, లేదా రద్దుచేయబడితే లేదా రద్దుచేయబడగలిగితే లేదా కార్డ్ ఖాతా డెలిన్‌క్వెంట్ ఖాతాగా చేయబడితే, పేబ్యాక్ సభ్యునిగా కార్డ్ సభ్యుడు కొనసాగుతారు మరియు పేబ్యాక్ ఖాతా నుండి పేబ్యాక్ సభ్యత్వ డేటా తొలగించబడదు.

ï ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పవర్డ్ బై పేబ్యాక్ క్రింద,ఇక్కడ తెలియపరచిన నియమనిబంధనలకు అదనంగా, పేబ్యాక్ పాయింట్ రిడమ్షన్ కొరకు ఎల్ఎస్ఆర్పిఎల్ యొక్క షరతుల ద్వారా కూడా కార్డ్ సభ్యడు అజమాయిషీ చేయబడతారు. తదుపరి వివరాల కొరకు www.payback.in ను సందర్శించండి. ఇక్కడ ప్రిస్క్రైబ్ చేయబడిన నియమాలకు మరియు పేబ్యాక్ వెబ్సైట్పైన అందుబాటులో ఉన్నవాటి మధ్య తేడా ఏదైనా ఉంటే, పేబ్యాక్ వెబ్సైట్పైన ఉన్నవే చెల్లుతాయి. ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పవర్డ్ బై పేబ్యాక్కు సంబంధించి ఏవైనా వివాదాలుంటే, ఏ విధంగానూ ఐసిఐసిఐ బ్యాంక్కు రిఫరెన్స్ లేదా రీకోర్స్ లేకుండా కార్డ్ సభ్యుడు నేరుగా ఎల్ఎస్ఆర్పిఎల్తో పరిష్కరించుకోవాలి మరియు ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పవర్డ్ బై పేబ్యాక్ క్రింద కార్డ్ సభ్యుడు మరియు ఎల్ఎస్ఆర్పిఎల్ మధ్య తలెత్తగల అలాంటి వివాదాలు వేటికైనా ఐసిఐసిఐ బ్యాంక్ బాధ్యత వహించదు.

ï ఈ తరువాతి నియమనిబంధనలు ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ స్కీమ్కు, హ్యాండ్-పిక్డ్ రివార్డ్స్ స్కీముకు, అలాగే ఐసిఐసిఐ బ్యాంక్ రివార్డ్స్ పవర్డ్ బై పేబ్యాక్కు కు వర్తిస్తాయి (ఇకపై కలిపి "స్కీమ్స్"గా మరియు విడిగా "రెస్పెక్టివ్ స్కీమ్"గా ఉదహరించబడతాయి) సంబంధిత స్కీము అమలు పరిచే తేదీన డెలిన్క్వెంట్ ఖాతాలుతో ఉన్న కార్డ్ సభ్యులకు లేదా స్కీమ్ అవధిలో డెలిన్క్వెంట్ అయ్యే తదుపరి కార్డ్ ఖాతాలు వేటికైనా స్కీములు వర్తించవు.

ఐసిఐసిఐ బ్యాంక్ తన ఏకైక విచక్షణ ప్రకారం కార్డ్ సభ్యుడు /లుకు అదనపు రివార్డ్ పాయింట్స్ ప్రదానం చేయవచ్చును. స్కీముల క్రింద ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా రివార్డ్ పాయింట్లు కంప్యుటేషన్ చేసినట్లుగా కడపటివి , చిట్టచివరివి మరియు కార్డ్ సభ్యుడు వాటికి బద్ధులై ఉంటారు మరియు వివాదం దేనికైనా బాధ్యులు కారు. ప్రభుత్వానికి లేదా మరే ఇతర అధికారవర్గానికి లేదా చట్టం ప్రకారం స్థాపించబడిన సంస్థ (కేంద్ర, రాష్ట్ర లేదా స్థానిక) చెల్లించవలసిన ఏదైనా పన్ను లేదా ఇతర లయబిలిటీలు, సంబంధిత స్కీము క్రింద కార్డ్ సభ్యుని ద్వారా రివార్డ్ పాయింట్లను రిడమ్షన్ చేసి తలెత్తిన లేదా కూడబడేవి, పైన పేర్కొనబడినట్లుగా, కార్డ్ సభ్యుని ఏకైక ఖాతాకు చేయబడతాయి. వస్తువులు/ సర్వీసులు యొక్క డబ్బు విలువ పైన ఏదైనా ఎట్ సోర్స్ వద్ద తగ్గించబడే పన్ను కార్డ్ సభ్యునికి చెల్లించబడుతుంది.

ï స్కీమ్ టెర్మినేషన్ తేదీ తరువాత స్కీములను కొనసాగించడం లేదా ఇలాంటిదే లేదా కొత్త స్కీముతో స్కీములకు ప్రత్యామ్నాయం ఏర్పరచడంగా ఐసిఐసిఐ బ్యాంక్ లేదా పేబ్యాక్ పైన కట్టుబడి ఉండవలసిన ఉత్తరదాయిత్వంగా ఇందులో ఉన్నదేనిని అన్వయించుకోకూడదు

ï రివార్డ్ పాయింట్లను రిడమ్షన్ స్వచ్ఛదం మరియు సంబంధిత ఛార్జీలన్నీ క్రెడిట్ కార్డ్ వాడుకలో

మామూలుగా కార్డ్ సభ్యుని ద్వారా స్వచ్ఛందంగా ఖర్చుపెట్టినవిగా పరిగణించ్చి

ï క్రెడిట్ కార్డ్ వాడుకలో మామూలుగా కార్డ్ సభ్యుడు భరించే చర్యలు, క్లెయిములు, డిమేండులు, లయబిలిటీలు, నష్టాలు, హానిలు, ఖర్చులు, ఛార్జీలు లేదా ఖర్చులు వేటికి ఐసిఐసిఐ బ్యాంక్‌ను కార్డ్ సభ్యుడు బాధ్యులను చేయకూడదు.

ï కార్డ్ ఖాతాను ముగించమని/ రద్దు చేయమని ఐసిఐసిఐ బ్యాంక్ ఒత్తిడి చేస్తే లేదా సంబంధిత స్కీమును ముగిస్తే / రద్దుచేస్తే , సంబంధిత స్కీములు క్రింద కార్డ్ సభ్యుడు సంపాదించుకున్న రివార్డ్ పాయింట్లను, నిర్వీర్యం చేసే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ అరక్షణ చేసుకున్నది

ï ఏ సమయంలోనైనా కార్డ్ సభ్యునికి ముందస్తపు నోటీలు లేకుండా స్కీములు లేదా సమయసయమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ ప్రవేశపెట్టగల మరే ఇతర రివార్డ్ పాయింట్ స్కీమును మొత్తాన్ని జోడించడానికి, సవరించడానికి, పరివర్తన చేయడానికి, మార్చడానికి లేదా మొత్తంగా లేదా పాక్షికంగా వేరేగా చేయడానికి లేదా మొత్తంగా విరమించడానికి హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ స్పష్టంగా అరక్షణ చేసుకున్నది. విభిన్న రకాల ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు రకాల మధ్య రివార్డ్ పాయింట్లు కూడబడడం వేరేగా ఉండవచ్చని మరియు మరో విధంగా ఐసిఐసిఐబ్యాంక్ తెలియపరిస్తే తప్ప సంబంధిత క్రెడిట్ కార్డ్ సందేశాలలో తెలియజేసినట్లుగా ఉంటాయని, కార్డ్ సభ్యుడు గమనించాలి.

ï ఇక్కడి నియమనిబంధనల ప్రకారం రివార్డ్ పాయింట్ రిడమ్ప్షన్ కొరకు అభ్యర్థన కేవలం ప్రైమరీ కార్డ్ సభ్యుని నుండి వచ్చినదే పరిగణించబడుతుంది. రిటెయిల్ లావాదేవీ/ లు కొరకు కార్డ్ సభ్యుడు/లు రివార్డ్ పాయింట్లను సంపాదించుకుంటారు. అయితే, తదుపరి రివర్స్ చేయబడ్డ రిటెయిల్ లావాదేవీలపైన రివార్డ్ పాయింట్లు సంపాదించుకునేందకు కార్డ్ సభ్యుడు/లకు అర్హత లేదు.

ï ఐసిఐసిఐ బ్యాంక్ తమ ఏకైక విచక్షణ ప్రకారం, మరే ఇతిర రిటెయిల్ లావాదేవీ/ లు కొరకు, తన ఏకైక విచక్షణ ప్రకారం, నిర్దిష్టమైన వ్యవధికి లేదా ప్రోత్సాహిక స్కీమ్ /లు లేదా నిర్దిష్టమైన ప్రామోస్/ స్కీమ్స్‌కు బోనస్ రివార్డ్ పాయింట్స్ ప్రదానం చేయవచ్చును.

ï అర్హత ఉన్న ప్రైమరి, సప్లిమెంటరి లేదా మల్టిపుల్ కార్డ్స్ విషయంలో వ్యక్తిగత కార్డ్ ఖాతాకు రివార్డ్స్ పాయింట్లు కూడబడతాయి. సప్లిమెంటరి కార్డ్ మరియు/ లేదా మల్టిపుల్ కార్డ్ (లు) దేనిపైన అయినా ఏవైనా రిటెయిల్ లావాదేవీ/లు చేయబడినవి ప్రైమరి కార్డ్ సభ్యుని కార్డ్ ఖాతా పైన ఆటోమేటిక్‌గా కూడబడేవి రివార్డ్ పాయింట్లను సంపాదించుకుంటాయి

ï క్యా, విత్‌డ్రావల్ అడ్వాన్సులతో ముడివడి ఉండే లావాదేవీలపై మరియు మరే ఇతర రకం ఫీజులు

ఛార్జీలు కార్డు పైన వర్తించగలిగేవి , ఈ తరువాతివి లాంటివి కాని వీటికే పరిమితం కానివి, చేరడానికి ఫీజు, వార్షిక ఫీజు, సప్లిమెంటరి కార్డ్ ఫీజు, మల్టిపుల్ కార్డ్ ఫీజు, బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ ఫీజు, ఇఎమ్ఐ లావాదేవీలు, క్యాష్ అడ్వాన్స్ ఫీజు, గౌరవించబడని చెక్కుల కొరకు ఛార్జీలు, ఆర్థికపరమైన ఛార్జీలు, డెలిన్‌క్వెన్సీ ఛార్జీలు, లేట్ పేమెంట్ ఛార్జీలు, సర్వీస్ ఛార్జి మరియు సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ విధించగల మరే ఇతర ఫీజు/ ఛార్జి లాంటి కర్డుపై వర్తించే మరే ఇతర రకం ఫీజు ఛార్జీలు పైన రివార్డ్ పాయింట్లను సంపాదించుకోవడానికి కార్డ్ సభ్యుడు/ లు అర్హులు కాదు. ప్రైమరి కార్డు సభ్యుని ద్వారా ఒకసారి వ్యవహరించబడిన రిడెమ్ప్షన్ తదుపరి కార్డ్ సభ్యుని ఎవరి ద్వారా నైనా రద్దు చేయకూడదు/ విరమించుకోకూడదు /మార్చబడకూడదు.

ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా లేదా మర్చెంట్ పార్ట్‌నర్/ పాల్గొంటున్న పార్టనర్‌తో ఐసిఐసిఐ బ్యాంక్ యొక్క టై అప్ లేదా మరే ఇతర పార్టనర్ యొక్క లాయల్టీ ప్రోగ్రాము ద్వారా అందజూపబడుతున్న ఏదైనా నిర్దిష్టమైన స్కీమ్ ప్రోత్సాహక ఆఫర్ క్రింద ఒక సారి ఎక్స్ఛేంజ్ చేయబడిన రివార్డ్ పాయింట్లు తదుపరి కార్డ్ ఖాతాకు వెనక్కి బదిలీ చేయబడలేవు లేదా కార్డ్ సభ్యుడి సంకేతం వల్ల రద్దుచేయబడితే, ఏదైనా మరెంట్ పార్టనర్/ పాల్గొంటున్న పార్టనర్ యొక్క ప్రోగ్రామ్ లేదా మరో విధంగా మార్చబడిన/ బదిలీచేయబడిన రివార్డ్ పాయింట్ల కొరకు లేదా రివార్డ్ పాయింట్ల యొక్క అలాంటి మార్పిడి/ బదిలీ వర్తించిన చోట, ఐసిఐసిఐ బ్యాంక్ బాధ్యతను ఏది తీసుకోదు.

ï రిడెమ్ప్షన్ క్యాటలాగ్‌లో అందజూపబడుతున్న ఉత్పాదనల ఎంపిక , అదనంగా జోడించడం లేదా తొలగించడం, ఐసిఐసిఐ బ్యాంక్ ఏకైక విచక్షణ క్రింద చేయబడుతుంది మరియు ఎలాంటి నోటీసు లేకుండా మార్పుకు లోబడి ఉంటుంది.

ï రిడెమ్ప్షన్ క్యాటలాగ్‌లోని లేదా సంబంధిత వెబ్ పేజీలలోని వస్తువులు/ సర్వీసులు యొక్క చిత్రాలు కేవలం సూచనార్థం మాత్రమే. కార్డ్ సభ్యులకు అందజూపబడిన తయారీదారుని యొక్క సరఫరా దారుని ఉత్పాదనలు వేటినైనా విరమించుకుంటే, రద్దు చేస్తే , మారిస్తే లేదా సవరిస్తే, ఐసిఐసిఐ బ్యాంక్‌ను బాధ్యులను చేయకూడదు.

ï రిడెమ్ప్షన్‌కు అందుబాటులో ఉండే అన్ని ఉత్పాదనలు/ వోచర్లు/ సర్వీసులు, వాటి లభ్యతకు లోబడి మరియు రిడెమ్ప్షన్ సమయంలో తయారీదారుని వారంటీలు/ ఆంక్షలకు లోబడి ఉంటాయి

ï ఉత్పాదనలు/ వోచర్లు/ సర్వీసుల నాణ్యత, ఉపయోగం మరియు పనికిరావడం గురించి ఐసిఐసిఐ బ్యాంక్ హామీ ఇవ్వదు మరియు వాటి గురించి ఎలాంటి ప్రాతినిధ్య వహించదు మరియు అవి కనుక లోపం ఉన్నట్లుగా ఏ విధంగానైనా కనుగొంటే, దానికి బాధ్యత వహించదు. వస్తువులు 10 పని దినాల లోపల పంపిణీ చేయబడడానికి ఐసిఐసిఐ బ్యాంక్ ప్రయత్నించదు. దీనితో సంబంధం లేకుండా,

వస్తువులను అందజేయడంలో బహుశ కలిగిన ఏదైనా ఆలస్యం లేదా నష్టానికి, ఐసిఐసిఐ బ్యాంక్ బాధ్యతవహించదు. కార్డ్ సభ్యుడు సంపాదించుకున్న రివార్డ్ పాయింట్లు ఎలాంటి నగదు లేదా డబ్బు విలువ కలిగి ఉండవు మరియు నగదు కొరకు మార్పిడి చేయబడవు.

ï నిషేధింపబడిన చోట మరియు / లేదా అలాంటి స్కీముల కొరకు మర్చెండైజ్/ ఉత్పాదనలు/ సర్వీసులు ఏదైనా కారణం చేత అందజూపబడలేవో, అలాంటి వాటికి, స్కీములు లభ్యం కావు.

ï రిడమ్ప్షన్ క్యాటలాగ్‌లో తెలియజేయబడిన వస్తువులు /సర్వీసులు బదిలీ చేయబడలేనటువంటివి మరియు నగదీకరణ చేయబడలేనటువంటివి

ï కార్డ్ సభ్యునికి ఎలాంటి కారణాలను ఆపాదించకుండా లేదా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా వాటికి వర్తించే నియమనిబంధనలను అన్నిటినీ లేదా వేటినైనా పరివర్తన చేసే / మార్చే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ అరక్షణ చేసుకున్నది. ఇందులో ఉన్నది ఏది, ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా స్కీములను కొనసాగించడానికి నిబద్ధత లేదా ప్రాతినిధ్యంగా పరిగణించకూడదు.

స్కీముల క్రింద కార్డ్ సభ్యునికి అందజూపబడుతున్న ఉత్పాదనలు/ సర్వీసులు/ రివార్డులు కు సంబంధించిన వర్తమానం/ నోటీసు మాత్రమే అలాంటి ఉత్పాదనలు/ సర్వీసులు/ రివార్డులు, పంపిణీ చేయబడిన 10 రోజుల లోపలనే పరిగణించబడతాయి. ఆపై 10 రోజుల తరువాత చేసిన క్లెయిము ఏదైనా ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా పరిగణించబడదు. ఉత్పాదనలు/ సర్వీసులు/ రివార్డులు గురించి ఏదైనా వివాదం నెలకొని ఉంటే, అది ఐసిఐసిఐ బ్యాంక్‌కు విరుద్ధంగా క్లెయిమ్‌గా కాబోదు.

ï ఉత్పాదనలు/ సర్వీసులు/ రివార్డులు పంపిణీ స్థితి పంపిణీ అయిన తరువాత 30 రోజుల వరకే గమనించడానికి వీలవుతుంది. పంపిణీ స్థితి కొరకు తదుపరి చేసిన వర్తమానం ఏది పరిగణించబడదు.

ï నియమనిబంధనలు ప్రైమరి నియమనిబంధనలకు అదనంగా ఉంటాయి అంతే కాని ప్రత్యామ్నాయం/ తక్కువ చేసి కాదు

ఇందులో కలిగి ఉన్నది దేనితోనూ సంబంధం లేకుండా, ఏవైనా వివాదాలుంటే, అవి స్కీముల వల్ల తలెత్తినవి లేదా స్కీముతో కలిపి లేదా లేకుండా ఫలిత ంగా కలిగినవి అయితే, ముంబాయిలోని అర్హత కల న్యాయస్థానాల పూర్తిగా న్యాయ పరిధిలోనికి లోబడి ఉంటాయి.

**XXVI. డిస్‌క్లోజర్స్ (వెల్లడింపులు)**

కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్‌కు , దాని గ్రూపు కంపెనీలకు సమాచారం, డేటా లేదా డాక్యుమెంట్లు అన్నిటినీ ఎక్స్‌ఛేంజ్ , పంచుకోవడం లేదా అందజేయడానికి హామీ ఇస్తున్నారు మరియు అధీకృతం

చేస్తున్నారు, ఇది అతని /ఆమె ఐసిఐసిఐ గ్రూప్ కంపెనీలు/ బ్యాంకులు/ ఆర్థిక సంస్థలు/ క్రెడిట్ బ్యూరోలు/ ఏజెన్సీలు / క్రమబద్ధీకరణ అధికారవర్గం/ చట్టబద్ధమైన సంస్థలు/ పన్ను అధికారులు/ కేంద్రీయ సమాచార బ్యూరోలు/ అలాంటి ఇతర ఐసిఐసిఐ బ్యాంక్/ దాని గ్రూర్పు కంపెనీలు అవసరమని లేదా సబబైనవని భావవించిన వాటికి దరఖాస్తును చేసుకోవడానికి ఇస్తున్నారు , ఇవి పేర్కొనబడిన సమాచారం అలాంటి వ్యక్తి /లు ద్వారా డేటా లేదా ప్రాసెస్ చేయబడిన సమాచారాన్ని /డేటా/ వాటి ఉత్పాదనలు ఇతర బ్యాకులకు /ఆర్థిక సంస్థలు/ క్రెడిట్ అందజేసేవారు/ అలాంటి వ్యక్తులతో రిజిష్టరు చేయబడినవి మరియు ఈ సమాచారాన్ని ఉపయోగించడానికి ఐసిఐసిఐ బ్యాంక్‌ను , దాని గ్రూపు కంపెనీలను బాధ్యులుగా చేయరు.

ఆర్థిక సహాయత/ సదుపాయాలు /ఆర్థికపరమైనవి/ క్రెడిట్ సదుపాయం యొక్క అసలు మొత్తాన్ని లేదా దానిపై గడువుకు వచ్చిన వడ్డీ ఛార్జీలును చెల్లించడంలో లేదా తిరిగి చెల్లించడంలో కార్డ్ సభ్యుడు కనుక డీఫాల్ట్ చేస్తే, ఐసిఐసిఐ బ్యాంక్ మరియు లేదా దానిపై డీఫాల్ట్ వివరాలు మరియు కార్డ్ సభ్యుని పేరు లేదా దాని డైరెక్టర్లు / పార్టనర్స్/ సప్లిమెంటరీ కార్డ్ హోల్డర్స్/ వర్తించినట్లుగా అలాంటి పద్ధతిలో మరియు ఐసిఐసిఐ బ్యాంక్ లేదా ఆర్‌బిఐ వారి సంపూర్ణ విచక్షతో సబబైనదని భావించిన మాధ్యమం ద్వారా డీఫాల్టర్స్‌గా వెల్లడి చేయడానికి లేదా ప్రచురించడానికి ఆంక్షలు లేని హక్కును కలిగి ఉంటారు.

క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ (రెగ్యులేషన్) చట్టం, 2005 ప్రకారం కార్డ్ సభ్యుని క్రెడిట్ చరిత్ర రీపేమెంట్ రికార్డ్ మరియు లేదా రోజులు గతంలోని డ్యూ స్థితిని గురించిన సమాచారాన్ని స్టేట్మెంట్ల ద్వారా క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరోకు (ఆర్‌బిఐ ద్వారా ప్రత్యేకంగా అధీకృతం చేయబడినది) ఐసిఐసిఐ బ్యాంక్ వెల్లడిస్తుంది. క్రెడిట్ కార్డ్ కొరకు దరఖాస్తును అంగీకరించడం కార్డ్ సభ్యుని క్రెడిట్ విలువ గురించి ప్రతికూల రిపోర్టులు ఏవి లేకపోవడంపై ఆధారపడి ఉంటుంది.

కార్డ్ ఖాతాలో ఏదైవా లోపాలు ఉంటే లేదా కార్డ్ ద్వారా లేదా మరో విధంగా కార్డ్ సభ్యుని క్రెడిట్ సదుపాయాన్ని విరమించుకోవడం గురించి ఇతర బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలకు ఐసిఐసిఐ బ్యాంక్ రిపోర్టు చేయవచ్చును. ప్రతికూల రిపోర్టులను అందుకోవడంపై ఆధారపడి (కార్డ్ సభ్యుడు లేదా అతని/ ఆమె కుటుంబ సభ్యుల క్రెడిట్ విలువకు సంబంధించి) లిఖితపూర్వకంగా 15 రోజుల ముందస్తు నోటీసు ఇచ్చిన తరువాత, క్రెడిట్ కార్డును రద్దుచేయవచ్చును , ఆపైన కార్డ్ ఖాతాలో ఉన్న మొత్తం బకాయిలు అలాగే కార్డ్ ఉపయోగించడం వల్ల భరించిన మరే ఇతర ఛార్జీలను, కార్డ్ ఖాతాకు బిల్లు చేయబడకపోయినా, కార్డ్ సభ్యుని ద్వారా వెనువెంటనే చెల్లించవలసి ఉంటుంది. ఎవరినుండి సమాచారం అందుకున్నదో లేదా ఎవరికి సమాచారం వెల్లడి చేయబడిందో ఆ బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ పేరును కార్డ్ సభ్యునిక వెల్లడి చేయవలసిన బాధ్యత ఐసిఐసిఐ బ్యాంక్‌కు లేదు.

ఫొటోలతో సహా అందజేయబడిన దరఖాస్తు ఫారంలు మరియు డాక్యుమెంట్లను అట్టేపెట్టుకునే హక్కును

ఐసిఐసిఐ బ్యాంక్/ గ్రూప్ కంపెనీలు అరక్షణ చేసుకున్నాయి మరియు వాటిని తిరిగి ఇవ్వడం జరగదు.

**XXVII. డెట్ అసైన్‌మెంట్**

క్రెడిట్ కార్డ్ బకాయిలు మరియు గడువుకు వచ్చిన చెల్లింపులు మొత్తంగా లేదా కొంత భాగం ఏదైనా పద్ధతిలో తన ఛాయిస్ ప్రకారం మూడవ పక్షానికి కార్డ్ సభ్యునికి తెలియపరచకుండా లేదా తెలియపరచి బదిలీచేసే, అసైన్ చేసే మరియు అమ్మే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ కలిగి ఉంటుంది. అలాంటి అమ్మకం, అసైన్‌మంట్ లేదా బదిలీతో సంబంధం లేకుండా, కార్డ్ సభ్యునికి వ్యతిరేకంగా చర్య తీసుకోవడానికి (ప్రొసీడ్) ఐసిఐసిఐ బ్యాంక్ పూర్తిగా అధికారం కలిగి ఉంటుంది. అవాంటి అసైన్‌మెంట్, అమ్మకం లేదా బదిలీకి మరియు బకాయిలు మరియు గడువుకు వచ్చిన చెల్లింపులు దేనివల్లనైనా అయిన ఖర్చులు మరియు వ్యయాలు అన్నిటికీ కార్డ్ సభ్యుడు బాధ్యత వహించవలసి ఉంటుంది.

XXVIII. **ఇతర చిన్నచిన్న విషయాలు (మిస్లేనియస్)**

ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ నిబంధనల ప్రకారం చక్కటి పరపతితో కొనసాగిస్తున్న ఖాతాలు కలిగిన కార్డ్ సభ్యులకు కొన్ని నిశ్చితమైన సదుపాయలు , సభ్యత్వాలు మరియు సర్వీసులను బ్యాంక్ సరైనవని పరిగణించిన నియమనిబంధలనకు అనుగుణంగా అందజూపే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ అరక్షణ చేసుకున్నది. ఫీజును వదులుకోవడానికి (వెయివ్) లేదా తగ్గించడానికి మరియు ముందస్తు నోటీసు లేకుండా మరియు కార్డ్ సభ్యునికి లయబిలిటీ లేకుండా ఏ సమయంలోనైనా అలాంటి ప్రయోజనాన్ని విరమించుకునే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ అరక్షణ చేసుకున్నది.

ఈ నియమనిబంధనలు ఉల్లంఘించిన కారణంగా సభ్యత్వాన్ని రద్దుచేస్తే, దాని ఫలితంగా అలాంటి సదుపాయాలు మరియు సర్వీసులను రద్దుచేయడానికి దారితీస్తుంది. అలాంటి సదుపాయాలు, సభ్యత్వాలు లేదా సర్వీసులు చేబట్టే పనిలో లోపం లేదా ఉల్లంఘన, అది ఐసిఐసిఐ బ్యాంకు ద్వారా లేదా మర్చెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ ద్వారా లేదా ఇతర మూడవ పక్షం ఎవరైనా ద్వారా జరిగితే, లేదా వాటి నిష్క్రియత్వానికి, కార్డ్ సభ్యునికి ఐసిఐసిఐ బ్యాంక్ ఏవిధంగానూ బాధ్యులు కారు.

కార్డ్ సభ్యుడు తన దరఖాస్తు పత్రంలో మరియు సర్వేల సమయంలో పొందుపరచిన సమాచారాన్ని , బాహ్య మూలాధారాల నుండి సమాచారం, వినియోదారుల రిపోర్టులతో సహా, ఐసిఐసిఐ బ్యాంక్ / అనుబంధ సంస్థలు చేబట్టిన మార్కెట్ చర్యల కొరకు ఉపయోగించడానికి ఐసిఐసిఐ బ్యాంక్ హక్కును అరక్షణ చేసుకున్నది. కార్డ్ సభ్యుల కొరకు మార్కెటింగ్ ఆఫర్లను పెంపొందించడానికి ఐసిఐసిఐ బ్యాంకు పనిచేసే కంపెనీల ద్వారా ఉపయోగించబడగల మెయిలింగ్ లిస్ట్‌లను పెంపొందించడానికి ఈ సమాచారాన్ని ఐసిఐసిఐ బ్యాంక్ ఉపయోగించవచ్చును. పాలసీలను, విశేషతలను మరియు సమయసమయానికి కార్డుపైన అందజూపబడిన ప్రయోజనాలను సవరించే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ అరక్షణ చేసుకున్నది

మరియు సబబైనట్లుగా పరిగణించబడ్డ ఏదైనా పద్ధతిలో అలాంటి సవరణలు / మార్పులను వేటినైనా గురించి కార్డ్ సభ్యునికి తెలియపరచవచ్చును. అలాంటి సవరణలు / మార్పులకు కార్డ్ సభ్యుడు కట్టుబడి ఉండాలి , సవరణలు / మార్పులు చేయబడిన తేదీ ముందే ఐసిఐసిఐ బ్యాంక్‌కు రద్దు చేయడం కొరకు కార్డ్ తిరిగి పంపబడితే తప్ప

కార్డ్ సభ్యుని కార్డ్ ఖాతాలో రికార్డు చేయబడిన లావాదేవీలు అన్నిటిని వివరాలు క్రెడిట్ రిఫరెన్స్ ఏజెన్సీలు, లెండర్స్ మరియు / లేదా ఇతర ఏజెన్సీలతో, కార్డ్ సభ్యుడు మరియు / లేదా అతని కుటుంబ సభ్యుల ద్వారా క్రెడిట్ కొరకు తదుపరి దరఖాస్తులను మదింపు చేయడానికి మరియు మోసాన్ని నివారించడానికి పంచుకోబడవచ్చును. సెట్ ఆఫ్ చేయడానికి సాధారణ హక్కుకు అదనంగా లేదా చట్టం ద్వారా అందివ్వబడిన ఇతర హక్కు లేదా మరే ఇతర ఒప్పందం క్రింద , నోటీసు లేకుండా ఐసిఐసిఐ బ్యాంక్ కార్డ్ ఖాతాలో ఉన్న బ్యాలెన్స్‌ను కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్ తో మరియు గ్రూప్ కంపెనీలతో నిర్వహిస్తున్న మరే ఇతర ఖాతాతో సంయోగం చేయవచ్చును లేదా కన్‌సాలిడేట్ చేయవచ్చును మరియు అలాంటి ఇతర ఖాతా(లు) యొక్క క్రెడిట్‌లో ఉన్న డబ్బుకు లేదా కార్డ్ సభ్యుడు తన కార్డ్ ఖాతా క్రింద ఐసిఐసిఐ బ్యాంక్‌కు కార్డ్ సభ్యుని లయబిలిటీ యొక్క సంతృప్తి కొరకు సెట్ ఆఫ్ చేయవచ్చును లేదా బదిలీ చేయవచ్చును.

కార్డ్ కొరకు దరఖాస్తు ఫారంలో తెలియజెప్పిన తన పేరు, చిరునామా, సంప్రదించే నంబరు మరియు సందేశం పంపడానికి ఇమెయిల్ ఐడి లో ఏదైనా మార్పును వెనువెంటనే కార్డ్ సభ్యుడు తెలియజేయాలి. కార్డ్ సభ్యుని చిరునామాలో మార్పు ఐసిఐసిఐ బ్యాంక్ నోటీసుకు వస్తే తమ కార్డులో కార్డ్ సభ్యుని చిరునామాలో మార్చే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్‌ను అరక్షణ చేసుకున్నది. వర్తమానానికి సరైన చిరునామాను ఐసిఐసిఐ బ్యాంక్‌కు తెలియజేయబడినట్లుగా నిర్ధారించుకోవలసిన బాధ్యత ఏకంగా కార్డ్ సభ్యునిపైన ఉంటుంది మరియు సరైనది కాని చిరునామా కారణంగా కార్డ్ సభ్యునికి ఏదైనా నష్టం లేదా లయబిలిటీ కలిగితే, లయబిలిటీ అంతటికి ఐసిఐసిఐ బ్యాంక్ బాధ్యత వహించదు.

కార్డ్ సభ్యుడు ద్వారా లభ్యం చేసుకోబడ్డ సదుపాయాలు / సర్వీసులకు సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ లేదా అతని అనుబంధ సంస్థలకు ప్రిస్క్రైబ్ చేయబడినట్లుగా అలాంటి నియమనిబంధనలను అన్నిటితో కార్డ్ సభ్యుడు అనువర్తన చేయాలి. ఇంటర్నెట్, వరల్డ్ వైడ్ వెబ్, ఎలక్ట్రానిక్ డేటా ఇంటర్‌ఛేంజ్, కాల్ సెంటర్లు, టెలిసర్వీస్ ఆపరేషన్లు ( వాయిస్, వీడియో, డేటా లేదా వీటన్నిటి సంయోగం) లేదా ఎలక్ట్రానిక్, కంప్యూటర్, ఆటోమేటెడ్ మిషన్ల నెట్‌వర్క్ లేదా ఇతర టెలికమ్యూనికేషన్స్ ఇతర విధానాల ద్వారా ,రిమోటాఆ లావాదేవీలను నిర్వహించడానికి అమలుచేయబడ్డ లేదా సదుపాయాలద్వారా అన్ని లాంటి లావాదేవీలు

ఐసిఐసిఐ బ్యాంక్ లేదా దాని అనుబంధ సంస్థలు , అలాంటి అందజూపబడిన సదుపాయాలు / సర్వీసులు కు సంబంధించి , ఐసిఐసిఐ బ్యాంక్ లేదా దాని అనుబంధ సంస్థలు అలాంటి సదుపాయాలు / సర్వీసులు ద్వారా ప్రిస్క్రైబ్ చేయబడ్డ నియమనిబంధనలుతో అనుసరించి మరియు దానికి అనువర్తనతో చేసినట్లయితే, చట్టబద్ధంగా బద్ధులైన మరియు చెల్లే లావాదేవీలుగా, సమయసమయానికి ప్రిస్క్రైబైబ్ చేయబడినట్లుగా ఉంటాయి.

(సి) క్రాస్ కరెన్సీ సెట్ ఆఫ విషయంలో, ఒక కరెన్సీ నుండి మరొక కరెన్సీకి ఐసిఐసిఐ బ్యాంక్ మరియు లేదా దాని గ్రూప్ కంపెనీలు ఏకైక విచక్షణ ప్రకారం నిర్ణయించిన రేటులో ఒక బాధ్యతను మార్చడానికి

4. పైన పేర్కొనబడిన ఆన్‌లైన్ డిస్ప్యూట్ రిసొల్యూషన్ ప్రక్రియ, ఈ క్రింది వాటికి వర్తించదు –

(ఎ) స్టేట్యూటరి, రెగ్యులేటరి మరియు ప్రభుత్వ అధికారవర్గం నుండి లేదా వారి ద్వారా అందుకోబడిన ఏవైనా గ్రీవెన్స్/లు. స్టేట్యూటరి, రెగ్యులేటరి మరియు ప్రభుత్వ అధికారవర్గం నుండి లేదా వారి ద్వారా అందుకోబడిన ఏవైనా గ్రీవెన్స్(లు) అలాంటి అధికావర్గం ఊహించినట్లుగా పద్ధతి మరియు విధానం లో ఐసిఐసిఐ బ్యాంక్ వ్యవవహరించాలి మరియు ప్రతిస్పందించవలసిన అవసరం ఉంటుంది.

(బి) మూడవ పక్షం పై ఆధారపడి ఉండే గ్రీవెన్స్/లు– మూడవ పక్షం లు నుండి సమాచారం లేదా సందేహాలు అందుకున్న తరువాతనే గ్రీవెన్స్/లు ను ఐసిఐసిఐ బ్యాంక్ సమీక్షించగలదు,, మదింపు చేయగలదు మరియు వ్యవహరించగలదు.

(సి) పైన పేర్కొనబడినట్లుగా ఆటోమేటెడ్ డిస్ప్యూట్ రిసల్యూషన్ క్రింద పెండింగులో ఉన్న నివారణ ఏదైనా గ్రీవెన్స్/లు లేదా బ్యాంక్ యొక్క కస్టమర్ గ్రీవెన్స్ రిడ్రెసల్ పాలసీ ప్రకారం పెండింగులో ఉన్న నివారణ

XXXI. ఛఏంజింగ్ దీజ్ చర్మ్స్ అండ్ కండషన్స్ (**ఈ నియమనిబంధనలను మార్చడం**)

కార్డుపై అందజూపిన నియమనిబంధనలు, విశేషతలు మరియు ప్రయోజనాలు వేటినైనా ఈ తరువాతి పరిమితిలు ఏమి లేకుండా, ప్రస్తుత ఉన్న బ్యాలెన్సులను ప్రభావితం చేసే మార్పులు , వడ్డీ ఛార్జీలు లేదా లెక్కించే రేట్లు మరియు విదానాలను ఏ సమయంలోనైనా సవరించడానికి లేదా సప్లిమంట్ చేయడానికి ఐసిఐసిఐబ్యాంక్ సంపూర్ణమైన విచక్షణను కలిగి ఉంటుంది. ఈ సవరించబడిన నియమనిబంధల క్రింద భరించిన అన్ని ఛార్జీలు మరియు ఇతర అన్ని బాధ్యతలకు, కార్డ్ క్రింద డబ్బులన్నీ పూర్తిగా చెల్లించబడేంత వరకూ కార్డ్ సభ్యుడు ఉత్తరదాయిత్వం

వహించవలసి ఉంటుంది. సవరించబడిన నియమాలను వాటిని ఇన్ఫినిటి లేదా ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ణయించినట్లుగా మరే ఇతర విధంగా ఐసిఐసిఐ బ్యాంక్ తెలియపరచవచ్చును.

ఈ నియమనిబంధనలను సవరణలతో సహా , ఇన్ఫినిటీపై పోస్ట్ చేసినట్లుగా క్రమబద్ధంగా సమీక్షించడానికి కార్డ్ సభ్యుడు బాధ్యతవహించాలి మరియు కార్డును వాడడాన్ని కొనసాగించడంతో సవరించబడిన నియమ నిబంధలను అంగీకరించినట్లుగా పరిగణించడం జరుగుతుంది. పైన పేర్కొనబడినట్లుగా నియమనిబంధనలలో మార్పులు వేటినైనా కార్డ్ సభ్యునికి వాటిని అమలు పరచడానికి ఒక నెల ముందుగా తెలియపరడం జరుగుతుంది.

XXXII. నోటీసులు కార్డ్ సభ్యుని నుండి బాకీ ఉన్న డబ్బులన్నటితో సహా ఈ నియమనిబంధలతో సంబంధం ఉన్న అన్ని నోటీసులు లేదా ఇతర సందేశాలు క్రింద వివరాలు లిఖితపూర్వకంగా ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ఐసిఐసిఐ ఫోన్ బ్యాంకింగ్ సెంటర్, ఐసిఐసిఐ బ్యాంక్ టవర్, 7వ అంతస్తు, సర్వే నం. 115 / 27, ప్లాట్ నం. 12, నానక్‌రామ్‌గూడ, సేరిలింగంపల్లి, హైదరాబాద్-500032, ఇండియాకు మరోవిధంగా ప్రకటించితే తప్ప లేఖ లేదా ఫాసిమైల్ ద్వారా అందజేయడం జరుగుతుంది. అలాంటి నోటీసు లేదా సందేశం ఏదైనా ఈ తరువాత తేదీ నుండి అమలలో ఉన్నట్లుగా పరిగణించడం జరుగుతుంది.

(i) లేఖ ద్వారా పంపబడితే, వ్యక్తిగతంగా డెలివరీ చేస్తే లేదా తపాలా ద్వారా పంపబడితే, లేఖను రీకాల్ చేయగలగడం పంపేవారి నియంత్రణలో లేకపోతే, మరియు (ii) ఫాసిమైల్ ద్వారా పంపబడితే, పంపబడినప్పుడు(సరైన ఫాసిమైల్ నంబరుకు కన్‌ఫర్మేషన్‌ను అందుకున్న మీదట). అయితే, ఐసిఐసి బ్యాంకుకు పంపబడిన నోటీసు లేదా సందేశం ఏదైనా ఐసిఐసిఐబ్యాంక్ ద్వారా ఖచ్చితంగా అందుకోబడి మరియు అంగీకరిస్తే తప్ప ఏది అమలు కాదు. నోటీసు లేదా సందేశం ఇక్కడకు పంపవచ్చును- (i) ఐసిఐసిఐ బ్యాంక్ రికార్డులలో కార్డ్ సభ్యుని చిరునామా లేదా ఫాసిమైల్ నంబరు రికార్డుచేయబడినట్లుగా మరియు దేనికి నోటీసులు / సందేశాలు పంపాలో (దరఖాస్తు ఫారంలో నిర్దిష్టంగా తెలియజేసినట్లుగా), మరియు

(ii) ఐసిఐసిఐబ్యాంక్ జోనల్ రీజినల్ బ్రాంచి ఆఫీస్ చిరునామా లేదా ఫాసిమైల్ నంబరు (దరఖాస్తు ఫారంలో నిర్దిష్టంగా తెలియజేసినట్లుగా) లేదా కార్డ్ సభ్యుడు మరియు ఐసిఐసిఐబ్యాంక్ ద్వారా ఒకరికొకరు డెసిగ్నేట్ చేయబడిన చిరునామా లేదా ఫాసిమైల్ నంబరు. కార్డ్ సభ్యుని ద్వారా ఐసిఐసిఐబ్యాంక్ కు లిఖితపూర్వకంగా సంప్రదించగల చిరునామా లేదా వివరాలులో మార్పు గురించి తెలియజేయడంలో కార్డ్ సభ్యుడు విఫలమయితే, దరఖాస్తు ఫారంలో నిర్దిష్టంగా తెలియజేయబడిన చిరునామా లేదా కార్డ్ సభ్యుని

ద్వారా చివరిగా ఇవ్వబడిన చిరునామా సక్రమమైనదిగా మరియు కార్డ్ సభ్యుని పైన తగినంతగా సర్వీసుగా పరిగణించబడుతుంది , అలాంటి నోటీసు ఐసిఐసిఐబ్యాంక్ కు అన్‌సర్వ్డ్‌గా తిరిగిపంపబడినా లేదా లేకపోయినా. కార్డ్ సభ్యుడు నివసించే ప్రదేశంలో లేదా పనిచేసే చోట అందుబాటులో ఉండే వార్తాపత్రికలో ప్రచురించబడిన నోటీసు అది ప్రచురించబడిన తేదీ నుండి సరిపోయే నోటీసు, అయితే, ఐసిఐసిఐబ్యాంక్‌కు విరుద్ధంగా వార్తాపత్రిక నోటీసు, ఐసిఐసిఐబ్యాంక్ అంగీకరిస్తే తప్ప అమలు లోనికి రాదు.

XXXIII. గ్లోబల్ ఇండియన్ క్రెడిట్ కార్డ్ నియమాలు

ఈ నియమాలు ("నియమాలు") గ్లోబల్ ఇండియన్ క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగిస్తున్న కార్డ్ సభ్యునికి మాత్రమే వర్తిస్తాయి. ఈ నియమనిబంధనలు క్రెడిట్ కార్డ్ వాడుకకు ఉన్న ఇతర నియమనిబంధనలకు అదనంగా ఉంటాయి. ("నియమనిబంధనలు"). ఈ నియమాలు మరియు నియమనిబంధనలలో వివాదం ఉన్నట్లయితే, ఈ నియమాలు వర్తిస్తాయి. గ్లోబల్ ఇండియన్ క్రెడిట్ కార్డ్ పైన క్యాష్ విత్‌డ్రావల్స్ అనుమతించబడవు. గ్లోబల్ ఇండియన్ క్రెడిట్ కార్డ్ పైన క్యాష్ లిమిట్ ఏది అందజేయబడదు. చెల్లింపు గడువు తేదీన కార్డ్ సభ్యుడు ఐసిఐసిఐ బ్యాంక్‌కు బకాయీ మొత్తం చెల్లించవలసి ఉంటుంది. గ్లోబల్ ఇండియన్ క్రెడిట్ కార్డ్ పైన ఎమ్ఎడి చెల్లింపు సదుపాయం ఏది వర్తించదు. గ్లోబల్ ఇండియన్ క్రెడిట్ కార్డ్ పైన చెల్లింపు ఇసిఎస్ పద్ధతిలోనే చేయవలసి ఉంటుంది.

**XXXIV.వర్చువల్ క్రెడిట్ కార్డ్ నియమాలు**

ఈ నియమనిబంధనలు ("నియమాలు") ఐసిఐసిఐ బ్యాంక్ అందజూపే వర్చువల్ క్రెడిట్ కార్డ్ సదుపాయాల నిబంధనలను క్రమబద్ధీకరించడానికి వర్తిస్తాయి. ఈ నియమనిబంధనలు ఐసిఐసిఐ బ్యాంక్ యొక్క క్రెడిట్ కార్డ్ సదుపాయాలను అజమాయిషీ చేసే నియమనిబంధనలుకు, ఐసిఐసిఐ బ్యాంక్ యొక్క ఇంటర్నెట్ బ్యాంకింగ్ సర్వీసెస్‌ను అజమాయిషీ చేసే నియమనిబంధనలకు మరియు ఐసిఐసిఐ బ్యాంక్ సేవింగ్స్ ఖాతాను అజమాయిషీ చేసే నియమనిబంధనలకు అదనం, అంతేకాని వాటిని తగ్గించిచూపించేవి కావు. (డిరోగేషన్). ("ప్రైమరి నియమాలు"). ఈ నియమాలు మరియు ప్రైమరీ నియమాల మధ్య ఏదైనా స్థిరత్వం లేకపోయిన పరిధి వరకూ, ఈ నియమాలు వర్తిస్తాయి.ఇక్కడ ఉపయోగించబడ్డ కాని ఇక్కడ నిర్వచించబడని కేపిటలైజ్ చేయబడిన పదాలు అన్నీ ప్రైమరీ నియమాలలో ఆపాదించబడిన వరుసగా అర్థాలను కలిగి ఉంటాయి.

"అకౌంట్/లు" అంటే అర్థం, ఐసిఐసిఐ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ సర్వీసెస్‌ను అజమాయిషీ చేసే నియమనిబంధనలు మరియు ఐసిఐసిఐ బ్యాంక్ సేవింగ్స్ ఖాతాను అజమాయిషీ చేసే

నియమనిబంధనలలో నిర్వచించబడిన అర్థానికి లోపల మరియు అందులో నిర్వచించబడినట్లుగా అకౌంట్/లు నిర్వచనం గా ఉంటుంది.

“వర్చువల్ క్రెడిట్ కార్డ్“ అంటే అర్థం, ప్రైమరి క్రెడిట్ కార్డ్ సభ్యునికి అతని ఆమె ప్రస్తుతం ఉన్న కార్డ్ ఖాతాకు జారీచేయబడిన అదనపు క్రెడిట్ కార్డ్. ఈ ఏడ్ ఆన్ క్రెడిట్ కార్డ్ ఒక ఎలక్ట్రానిక్ ఇమేజ్‌గా ప్రైమరీ కార్డ్ సభ్యుని యొక్క అకౌంట్ /లు సెక్షన్‌లో లాగ్డ్ ఇన్ పైన కల్పించబడుతుంది మరియు నిల్వచేయబడుతుంది. వర్చువల్ క్రెడిట్ కార్డ్ కొరకు ఫిజికల్ ప్లాస్టిక్ ఏది జారీచేయబడదు.

“వర్చువల్ క్రెడిట్ కార్డ్ సభ్యుడు“ అంటే అర్థం, ప్రైమరి నియమనిబంధనలకు లోబడి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా ఎవరికైతే ఏడ్ ఆన్ వర్చువల్ క్రెడిట్ కార్డ్ జారీచేయబడినదో ఆ ప్రైమరి కార్డ్ సభ్యుడు. వర్చువల్ క్రెడిట్ కార్డ్ సదుపాయాన్ని అందుకోవడానికి దరఖాస్తు చేసి మరియు అంగకరించి , ప్రైమరి కార్డ్ సభ్యుడు ఈ క్రింద తెలుపబడిన నియమనిబంధనలకు అంగీకరించినట్లు మరియు ఒప్పుకున్నట్లుగా పరిగణించబడుతుంది. ఐసిఐసిఐ బ్యాంక్ లాగ్డ్ ఇన్ సెక్షన్ ద్వారా లేదా సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా నిర్దిష్టంగా తెలియపరచిన ఇతర పద్ధతిలో ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా అందజేయబడే

“వర్చువల్ క్రెడిట్ కార్డ్“ కొరకు ప్రైమరి కార్డ్ సభ్యుడు దరఖాస్తు చేయాలి. వర్చువల్ క్రెడిట్ కార్డ్, ప్రైమరీ కార్డ్ సభ్యుని అతని ఛాయిస్ ప్రకారం ఒక క్రెడిట్ లిమిట్ పరిధిలో ఆన్‌లైన్‌లో లావాదేవి జరపడానికి వీలుకలిగిస్తుంది, అయితే, ఏ సమయంలోనూ అతని క్రెడిట్ కార్డ్ లిమిట్ అధిగమించి ఎలాంటి పరిస్థితులలోనూ అనుమతించబడదు.

వర్చువల్ క్రెడిట్ కార్డ్ ఉపయోగించి చేసిన కొనుగోళ్ళ వివరాలు స్టేట్‌మెంటులో సూచించబడతాయి మరియు ప్రైమరీ కార్డ్ సభ్యునికి విడిగా స్టేట్‌మెంట్ పంపబడదు. ప్రైమరి కార్డ్ సభ్యుడు వర్చువల్ క్రెడిట్ కార్డ్ యొక్క ప్రస్తుత మరియు పాతస్టేట్‌మెంట్/ట్లను, వర్చువల్ క్రెడిట్ కార్డ్ క్రింద అందుబాటులో ఉండే లింక్‌పై క్లిక్ చేసి వీక్షించవచ్చును. ప్రైమరీ కార్డ్ మరియు వర్చువల్ క్రెడిట్ కార్డ్ ఉపయోగించి ఖర్చుపెట్టిన ఖర్చులకు ఒకే చెల్లింపును ప్రైమరీ కార్డ్ సభ్యుడు చేయవలసి ఉంటుంది. వర్చువల్ క్రెడిట్ కార్డ్ యొక్క కార్డ్ నంబరు, ముగింపు తేది, సివిని మొదలయినవి లాంటి వర్చువల్ క్రెడిట్ కార్డ్ కీలక వివరాలు అకౌంట్ యొక్క లాగ్డ్ ఇన్ సెక్షన్‌లో అందుబాటులో ఉండే వర్చువల్ క్రెడిట్ కార్డ్ సెక్షన్‌లో కనిపిస్తాయి.

వర్చువల్ క్రెడిట్ కార్డ్ యొక్క క్రెడిట్ లిమిట్ ప్రైమరీ కార్డ్‌దే ఉంటుంది. వర్చువల్ క్రెడిట్ కార్డ్ యొక్క హాట్ లిస్టింగ్/ వర్చువల్ క్రెడిట్ కార్డ్‌ను బ్లాక్ చేయడం, లాగ్డ్ ఇన్ సెక్షన్‌లో అందుబాటులో ఉండే వర్చువల్ క్రెడిట్ కార్డ్ సెక్షన్ క్రింద వర్తించే ఆప్షన్లను క్లిక్ చేయడం ద్వారా చేయవచ్చును. వర్చువల్ క్రెడిట్ కార్డ్ సభ్యుడు అకౌంట్ /లు ను ముగిస్తే, వర్చువల్ క్రెడిట్ కార్డ్ సదుపాయం కొనసాగుతుంది.

వర్చువల్ క్రెడిట్ కార్డ్ వాడక ఆన్‌లైన్ లావాదేవీలకు మాత్రమే పరిమితి చేయబడుతుంది. ఆన్‌లైన్ లావాదేవీలయితే, ప్రైమరీ కార్డ్ సభ్యుని ద్వారా వర్చువల్ క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగించి కొనుగోళ్ళు చేసిన సమయంలో ఛార్జ్ స్లిప్‌లు సంతకం చేయబడవని ప్రైమరి కార్డ్ సభ్యునికి తెలుసును. తదనుగుణంగా, ప్రైమరి కార్డ్ సభ్యుడు అలాంటి కొనుగోలు లేదా ఛార్జి, ఏకారణం చేతనైనా, అధీకృతం లేదా చెల్లుబాటు గురించి ఏదైనా వివాదం తలెత్తితే, ప్రైమరీ కార్డ్ సభ్యుడు బకాయిలన్నిటినీ ఐసిఐసిఐ బ్యాంక్‌కు తప్పక చెల్లించాలి మరియు ఏ సందర్భాలోనూ ఐసిఐసిఐ బ్యాంక్‌కి ఉత్తరదాయిత్వం కలిగించరు / బాధ్యులను చేయరు.

వర్చువల్ క్రెడిట్ కార్డ్ ద్వారా చెల్లింపును మర్చెంట్ ఎవరైనా నిరాకరిస్తే ఐసిఐసిఐ బ్యాంక్ బాధ్యత వహించదు. వర్చువల్ క్రెడిట్ కార్డ్ సదుపాయం కేవలం వర్చువల్ క్రెడిట్ కార్డ్ సభ్యునికి ఆన్‌లైన్ చెల్లింపు చేయడానికి ఉద్దేశింపబడి అందజేయబడిన ఒక సదుపాయం మరియు వర్చువల్ క్రెడిట్ కార్డ్ సభ్యుడు చేసిన లావాదేవీల నాణ్యత, సురక్షత లేదా చట్టనిబద్ధతను నిర్ధారించుకోదు. వర్చువల్ క్రెడిట్ కార్డ్ వాడడం ఈ నియమనిబంధలను అంగీకరించినట్లే. వర్చువల్ క్రెడిట్ కార్డ్ సభ్యుడు చెల్లింపుల విషయంలో ఈ నియమనిబంధనలు క్రింద కట్టుబడి ఉండాలి / బాధ్యత వహించాలి మరియు అతను ఆమె వర్చువల్ క్రెడిట్ కార్డ్ వాడిన తరువాత గడువుకు వచ్చిన డబ్బులు అన్నిటినీ చెల్లించినట్లుగా నిర్ధారించుకోవాలి. వర్చువల్ క్రెడిట్ కార్డ్ సదుపాయం , సమయసమయానికి ఐసిఐసిఐబ్యాంక్ ద్వారా నిర్ధారించబడిన అలాంటి ఫీజు రేటు వద్ద అందజేయబడే ప్రత్యేకమైన సదుపాయం.

XXXV. ఇన్‌స్టెంట్ క్రెడిట్‌కార్డ్ నియమాలు

1. ఈ నియమనిబంధనలు ("నియమాలు") ఐసిఐసిఐ బ్యాంక్ అందజూపే ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ సదుపాయాల నిబంధనలను క్రమబద్ధీకరించడానికి వర్తిస్తాయి మరియు www.icicibank.com. పైన అందుబాటులో ఉండే ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ సదుపాయాలను అజమాయిషీ చేసే నియమనిబంధనలు మరియు . ఐసిఐసిఐ బ్యాంక్ ఫిక్స్డ్ డిపాజిట్ సదుపాయాలను అజమాయిషీ చేసే నియమనిబంధనలు ("ప్రైమరి నియమనిబంధనలు") కు అదనం, అంతేకాని వాటిని తగ్గించి చూపేవి కావు . ఈ నియమాలు మరియు ప్రైమరీ నియమాల మధ్య ఏదైనా స్థిరత్వం లేకపోయిన పరిధి వరకూ, ఈ నియమాలు వర్తిస్తాయి. ఇక్కడ ఉపయోగించబడ్డ కాని ఇక్కడ నిర్వచించబడని కేపిటలైజ్ చేయబడిన పదాలు అన్నీ ప్రైమరీ నియమాలలో ఆపాదించబడిన వరుసగా అర్థాలను కలిగి ఉంటాయి.

2. కార్డ్‌హోల్డర్ అంటే అర్థం, ఐసిఐసిఐ బ్యాంక్‌తో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి మరియు ఐసిఐసిఐ బ్యాంక్ ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ కొరకు దరఖాస్తు చేసుకుని మరియు ప్రైమరి నియమనిబంధనలు మరియు ఇక్కడ నిర్దిష్టంగా తెలియజేయబడిన నియమాలకు లోబడి ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ జారీచేయబడిన

వ్యక్తి. ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ అంటే అర్థం, కార్డ్‌హోల్డర్‌కు ఐసిఐసిఐ బ్యాంక్‌తో కార్డ్‌హోల్డర్ నిర్వహిస్తున్న ఫిక్స్డ్ డిపాజిట్ పైన ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా జారీచేయబడిన ఐసిఐసిఐ బ్యాంక్ ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్.

3. ఐసిఐసిఐ బ్యాంక్ ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్‌ను అందుకోవడానికి అర్హత పొందడానికి వీలుగా, కార్డ్‌హోల్డర్ ఐసిఐసిఐ బ్యాంక్‌తో కనీసం రూ. 10,000/- ఫిక్స్డ్ డిపాజిట్‌ను కలిగి ఉండాలి/ పెట్టాలి

4. ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ పైన క్రెడిట్ లిమిట్ ఫిక్స్డ్ డిపాజిట్ మొత్తం యొక్క ఎనభై ఐదు శాతం (85%), కనీస క్రెడిట్ కార్డ్ లిమిట్ రూ. 8500/- మరియు గరిష్టంగా రూ. 5 లక్షలు. పేర్కొనబడిన క్రెడిట్ లిమిట్ సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ ఏకైక విచక్షణ ప్రకారం మారడానికి లోబడి మరియు ఐసిఐసిఐ బ్యాంక్ సరైనదని భావించిన విధానం మరియు పద్ధతి ద్వారా కార్డ్‌హోల్డర్‌కు తెలియజేయబడుతుంది.

5. కార్డ్‌హోల్డర్ ఫిక్స్డ్ డిపాజిట్లను నిర్దిష్టం తెలియపరచినట్లు పెటాలి మరియు సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ నిర్దిష్టంగా తెలియజేసినట్లుగా వర్తించే డాక్యుమెంట్లను సమర్పించాలి. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను కార్డ్‌హోల్డర్ ఐసిఐసిఐ బ్యాంక్ బ్రాంచి వద్ద మాత్రమే లేదా సమయసమయానికి ఐసిఐసిఐ బ్యాంక్ తన ఏకైక విచక్షణ ప్రకారం నిర్ణయించినట్లుగా మరియు తెలియజేసినట్లుగా అలాంటి మరేత ఇతర ప్రత్యామ్నాయ ఛానల్ వద్ద ఫిక్స్డ్ డిపాజిట్‌ను ఉంచాలి. అలా తెరవబడిన ఫిక్స్డ్ డిపాజిట్లు ఆటో రెన్యూవల్ పద్ధతిలోనే తెరవబడతాయి. కార్డ్ సభ్యుడు / ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా రద్దు చేయబడిన సందర్భంలో, ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్‌కు లింక్ చేయబడిన ఫిక్స్డ్ డిపాజిట్, ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన సమయంలో కార్డ్‌హోల్డర్ ఇచ్చిన నిర్దేశాలకు అనుగుణంగా కొనసాగుతుంది. ొ

6. ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ జారీచేసిన మీదట, కార్డ్‌హోల్డర్ ఉంచిన ఫిక్స్డ్ డిపాజిట్ యొక్క మొత్తం డబ్బుపై ఐసిఐసిఐ బ్యాంక్, కార్డ్‌హోల్డర్ సంపాదించిన వడ్డీ తోసహా, ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ రద్దుచేయబడేంత వరకూ లేదా ఫిక్స్డ్ డిపాజిట్ మెచ్యూరిటీకి వచ్చేంతవరకూ, ఎలా జరిగితే అలా, హక్కును కలిగి ఉంటుంది.

7. ఐసిఐసిఐ బ్యాంక్ తో దరఖాస్తుదారుడు ప్రస్తుతం ఫిక్స్డ్ డిపాజిట్‌ను కలిగి ఉంటే, ఫిక్స్డ్ డిపాజిట్ కార్డ్‌హోల్డర్ ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్‌తో లింక్ చేయబడుతుంది మరియు ఫిక్స్డ్ డిపాజిట్ వెనువెంటనే ఆటో-రెన్యూవల్ విధానానికి మార్చబడుతుంది. ఫిక్స్డ్ డిపాజిట్ యొక్క ఆటో-రెన్యూవల్ సమయంలో అమలులో ఉన్న వడ్డీ రేటు పేర్కొనబడిన ఫిక్స్డ్ డిపాజిట్ మొత్తంపై వర్తిస్తుంది.

8. ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్‌తో లింక్ చేయబడిన ఫిక్స్డ్ డిపాజిట్ నుండి పాక్షిక విత్‌డ్రావల్స్‌ని కార్డ్‌హోల్డర్/లు చేయడానికి వీలులేదు.

9. హెచ్‌యుఎఫ్‌లు, భాగస్వామ్య సంస్థలు, మైనర్లు లేదా దరఖాస్తుదారుడు / లు జాయింట్‌గా తెరిచిన ఫిక్స్డ్ డిపాజిట్‌లు, ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ పొందడానికి అర్హత కలిగి ఉండవు. కేవలం సింగిల్ వ్యక్తుల పేరులో ఉన్న ఫిక్స్డ్ డిపాజిట్‌లు మాత్రమే ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ పొందడానికి అర్హమవుతాయి.

10. ఫిక్స్డ్ డిపాజిట్ సదుపాయాని కొరకు నామినేషన్ సదుపాయాలు ందుబాటులో ఉంటాయి.

11. ఫిక్స్డ్ డిపాజిట్ లేదా ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ రద్దుచేయబడితే/ విరమింపజేయబడితే /ముగిస్తే లేదా ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ పైన బకాయీ మొత్తాన్ని, కార్డ్‌హోల్డర్ గడువుకు వచ్చిన తేదీ నుండి 60 రోజుల లోపల చెల్లించడంలో విఫలమయితే, లేదా ఐసిఐసిఐ బ్యాంక్ నియమాల ప్రకారం విధించిన ఏదైనా ఫీజు, ఛార్జీలు లేదా మరే ఇతర మొత్తం ఫిక్స్డ్ డిపాజిట్ మొత్తం కన్నా 95% ఎక్కువగా ఏ సమయంలోనైనా ఉంటే, కూడిన వడ్డీతో సహా మొత్తం ఫిక్సడ్ డిపాజిట్ డబ్బును ఐసిఐసిఐ బ్యాంక్‌కు ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ క్రింద చెల్లించవలసిన బకాయి మొత్తానికి విరుద్ధంగా అలాంటి డబ్బును సర్దుబాటు (సెట్‌ఆఫ్) చేసే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ అరక్షణ చేసుకున్నది. పైన పేర్కొనబడిన తగ్గింపు తరువాత మిగిలిన ఏదైనా బ్యాలెన్స్ కార్డ్‌హోల్డర్‌కు తిరిగి ఇవ్వబడుతుంది.

12. ఇన్‌స్టాసేవ్ ఫిక్స్డ్ డిపాజిట్లను అజమాయిషీ చేసే నియమనిబంధనలకు అనుగుణంగా , వన్-టైమ్ పాస్‌వర్డ్ (ఒటిపి) ఆధారిత ఇ-కెవైసి (ఎలక్ట్రానిక్-నో యువర్ కస్టమర్) తనిఖీ ద్వారా తెరవబడిన ఇన్‌స్టాసేవ్ ఫిక్స్డ్ డిపాజిట్ కలిగి ఉన్న కార్డ్‌హోల్డర్స్ , ఇన్‌స్టాసేవ్ ఫిక్స్డ్ డిపాజిట్స్ మరియు సేవింగ్స్ ఖాతాలు తెరవబడిన 1 (ఒక) సంవత్సరం లోపల ఫిజికల్‌గా కెవైసి తనిఖీ లేదా కస్టమర్ డ్యూ-డిలిజెన్స్ పూర్తిచేయకపోతే, ఏకారణం చేతనైనా, సంబంధిత సేవింగ్స్ మరియు ఇన్‌స్టాసేవ్ ఫిక్స్డ్ డిపాజిట్ ఖాతా ముగించడానికి దారితీస్తుంది.

పై సందర్భంలో, ఇన్‌స్టాసేవ్ ఫిక్స్డ్ డిపాజిట్ పైన కార్డ్‌హోల్డర్ తీసుకున్న ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ కూడా ముగించవలసివస్తే, అలాంటి ఇన్‌స్టాసేవ్ ఫిక్స్డ్ డిపాజిట్ పైన హక్కు(లయన్) తొలగించబడుతుంది. అయితే, ఇందులో ఉన్నదేనితో లేదా మరే ఇతర డాక్యుమెంట్‌తో సంబంధం లేకుండా, అలా కనుక జరిగితే, కూడబడిన వడ్డీతో సహా పూర్తి ఫిక్సడ్ డిపాజిట్ మాత్రాన్ని లిక్విడేట్ చేసే మరియు ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ కు సంబంధించిన ఐసిఐసిఐ బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయీ మొత్తానికి విరుద్ధంగా సర్దుబాటు చేసే హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ అరక్షణ చేసుకుంది. పైన పేర్కొనబడిన సర్దుబాటు తరువాత మిగిలిన ఏదైనా బ్యాలెన్స్ కార్డ్‌హోల్డర్‌కు తిరిగి ఇవ్వబడుతుంది.

13. ఫిక్స్డ్ డిపాజిట్ పైన హక్కును(లయన్) వ్రాసిన తరువాత ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ సక్రియాత్మకం చేయబడుతుంది.

14. ఏ సమయంలోనైనా కార్డ్‌హోల్డర్‌కి ఒక ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్ మాత్రమే జారీచేయబడుతుంది.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

రిజిష్టర్డ్ కార్యాలయం - ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, చకాలాసర్కిల్ దగ్గర, పాత పాడ్రా రోడ్, వడోదర-390007

కార్పొరేట్ కార్యాలయం - ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూర్పు), ముంబాయి -400051

నిరాకరణ

ఐసిఐసిఐ బ్యాంక్ తన ఏకైక విచక్షణ ప్రకారం, బాహ్య సర్వీస్ ప్రొవైడర్ /లు లేదా ఏజెంట్ / లు సర్వీసులను, పథకాలు సర్వీసులుకు సంబంధించి కావలసినట్లుగా లేదా అవసరమయినట్లుగా అలాంటి షరతులపైన ఉపయోగించుకోవచ్చును."ఐసిఐసిఐ బ్యాంక్" మరియు"ఐ-మ్యాన్" లోగోలు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ట్రెడ్‌మార్క్ మరియు సంపత్తి. మేధా సంపత్తి(ఇన్‌టలెక్చువల్ ప్రాపర్టి)లేదా ఇక్కడ సూచించబడిన ఇతర విషయాలను వేటినైనా దురుపయోగం చేయడం ఖచ్చితంగా నిషేధింపబడినది.